Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




KADAPA | సంపుటి : 02 | సంచిక : 69 | ఆదివారం | జనవరి 04, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No :69 | Sunday | 04 JANUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

### సమష్టిగా కొండగట్టు

## శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయాన్ని

# అభివృద్ధి చేద్దాము

### గిరి ప్రదక్షిణ మార్గం సాకారం కావాలి

- మీరు పనులు మొదలుపెడితే స్వయంగా వచ్చి కరసేవ చేస్తా
- ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన టీటీడీకి ధన్యవాదాలు
- కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ప్రజాభూమి ప్రతినిధి,హైదరాబాద్ :

"ఆంజనేయస్వామి అందరి దేవుడు, విశ్వాంతర్యామి. ఆయన ఓ ప్రాంతానికి మాత్రమే దేవుడు కాదు. మా ఇలవేల్పు ఆంజనేయ స్వామి వారికి సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ మార్గాన్ని కూడా సాకారం చేద్దాం. అందరూ పూనుకొని స్వామి వారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేద్దాం" అని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. రామభక్తులు అనుకుంటే కానిదంటూ ఏదీ ఉండదని, త్వరలోనే కొండగట్టు ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు స్వామి వారి ఆదేశంగా భావిస్తున్నానని చెప్పారు. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉందన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.35.19 కోట్లతో వసతి సముదాయం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపనలు చేశారు. 2024 ఎన్నికల ముందు వారాహి యాత్ర ప్రారంభ సమయంలో కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనానికి పవన్ కళ్యాణ్ వచ్చినపుడు ఆలయంలో వసతి సముదాయం, దీక్షా మండపం అవసరాన్ని ఆలయ అధికారులు, పండితులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు.

- మిగతా 2లో..



వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి

# క్యాపిటల్‌గా ఏపీ

- దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా మూలాలు ఇక్కడే
- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,శ్రీకాకుళం : వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ (శనివారం) శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది.

- మిగతా 2లో..

## నిజం నిలబడే చోటే

# ప్రజాభూమి..

### శ్రీవారి పాదాల చెంత ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తెస్తున్న పత్రిక : ఎస్పీ సుబ్బరాయుడు
- ప్రతిరోజూ ప్రజాభూమి కథనాలను గమనిస్తున్నాను : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని
- బాధ్యతాయుత జర్నలిజానికి ప్రజాభూమి నిదర్శనం : నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి బ్యూరో ఇంచార్జ్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాల చెంతగా భావించే అలిపిరి పాదాల మండపం వద్ద ప్రజాభూమి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. తిరుపతి చిత్తూరు జిల్లాలకు చెందిన ప్రజాభూమి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



**ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరణ...**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు చేతుల మీదుగా ప్రజాభూమి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభూమి దినపత్రిక ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని నిష్పక్షపాతంగా వార్తలు అందిస్తున్నదని ప్రశంసించారు.

2 లో







### గంజాయి కేసుల్లో దొరికితే

# కఠిన శిక్షలు

**హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరిక**



ప్రజాభూమి ప్రతినిధి,శ్రీకాకుళం :

గంజాయి కేసుల్లో దొరికితే శిక్షలు కఠినంగా ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. చిన్న చిన్న సరదాలకు పిల్లల జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. శనివారం శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. 501 గ్రామాలు, సుమారు 1300 కిలోమీటర్ల మేర పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు అభ్యుదయ సైకిల్ యాత్ర జరిగిందని తెలిపారు. ఇటీవల ఇండిగో సంక్షోభాన్ని హ్యాండిల్ చేయలేదని రామ్మోహన్ నాయుడుపై ఆరోపణలు వచ్చాయని ప్రస్తావించారు. కానీ వారం రోజుల్లో ఆయన పరిస్థితిని పరిష్కరించారని చెప్పకొచ్చారు. ఆ వారం రోజులు ఆయన పడిన కష్టం తనకు తెలుసునని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు చేసిన కృషి అంతా ఇంతా కాదని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ నిర్మూలనపై మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. దాని కోసం ఈగల్ అని ఒక ప్రత్యేక డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేశామని వెల్లడించారు హోంమంత్రి అనిత. జీరో నుంచి మొదలు పెట్టి గంజాయి నిర్ములన చేశామని తెలిపారు. ఇబ్బందిగా ఉంటుందని తెలిసినా చాలా విషయాల్లో పిల్లలకు డ్రగ్స్‌పై నో చెప్పడం రాదని అన్నారు. నో చెప్పడం మొదలు పెడితే మార్పు కనిపిస్తుందని చెప్పకొచ్చారు. ఏపీలో అడుగడుగునా గంజాయి తనిఖీలు జరిగాయని తెలిపారు. తాము పని చేస్తే సరిపోదని.. పిల్లల్లో కూడా అవగాహన రావాలని అన్నారు. పిల్లలు వారి భవిష్యత్‌ని సన్మార్గంలో పెట్టుకోవాలని కోరారు. ఎవరి భవిష్యత్ వారి చేతుల్లోనే ఉంటుందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## భోగాపురంలో నేడు

# తొలి విమానం ల్యాండింగ్

- ట్రయల్ రన్ ప్రారంభించనున్న మంత్రి రామ్మోహన్‌నాయుడు
- ఢిల్లీ నుండి నేరుగా భోగాపురానికి విమానంలో రాక

ప్రజాభూమి ప్రతినిధి, భోగాపురం: విజయనగరం జిల్లాలో మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట రూపుదిద్దుకుంటున్న భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సిద్ధమవుతోంది. ట్రైల్ రన్‌గా ఈ నెల 4న తొలి వాణిజ్య విమానం దిగనుంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈ ఎయిర్ ఇండియా విమానం ఉదయం 10.15 గంటలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు ఇతర విమానయాన శాఖ అధికారులతో రానుంది.

2 – పేజీలో..



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- 12మంది మావోయిస్టులు మృతి

ప్రజాభూమి ప్రతినిధి, ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు. కిష్టారం అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు.



వారిలో కుంట ఏరియా కార్యదర్శి మంగడు మృతి చెందినట్లు తెలిసింది. ఘటనాస్థలిలో ఏకే 47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు.




### కూటమి పాలనలో నగదు రహిత వైద్య సేవల్లో

# భారీ పురోగతి

### డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ వ్యయంలో 60 శాతం పెరుగుదల

- 21 శాతం పెరిగిన లబ్దిదారులు
- నిర్దేశిత సమయంలో రోగుల వద్దకు చేరుకుంటున్న 108 వాహనాలు
- అగ్రిమెంట్ ప్రకారం 95 శాతం రోగులను గంటలో ఆసుపత్రులకు చేరుస్తున్న 108 అంబులెన్సులు
- 104 వాహనాల ద్వారా త్వరలో ఇంటి వద్దనే 41 వైద్య పరీక్షలు
- అమలు, నిర్వహణను సమీక్షించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : కూటమి ప్రభుత్వ నిరంతర పర్యవేక్షణతో ప్రజలకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత వైద్య సేవలు అందించడంలో సానుకూలమైన మార్పు స్పష్టంగా కనిపిస్తోందని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ పథకం కింద కూటమి ప్రభుత్వ పాలనలో భారీగా పెరిగిన వ్యయం మరియు లబ్దిదారుల సంఖ్య ఇందుకు నిదర్శనమని మంత్రి తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల అమలును, 108 మరియు 104 సేవలను శనివారంనాడు వర్చువల్ గా సంబంధిత అధికారులతో మంత్రి వివరంగా సమీక్షించారు. 108 సేవలకు సంబంధించిన టెండర్ లో కూటమి ప్రభుత్వం గతానికి భిన్నంగా కఠినమైన నిబంధనలు విధించడంతో ఈ సేవలు ఎంతో మెరుగుపడ్డాయని మంత్రి వివరించారు.

పెరిగిన లబ్దిదారులు, వ్యయం గత వైసిపి ప్రభుత్వం డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రొసీజర్ల సంఖ్యను 3,257కు పెంచి పూర్తి స్థాయిలో అమలు పరచిన 2022-23 మరియు 2023-24 కాలంలో ఫలితాలను, గత 19 నెలల కూటమి పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద సాధించిన ఫలితాలను మంత్రి తులనాత్మకంగా విశ్లేషించారు. 2022-24 కాలంలో ఆరోగ్యశ్రీ కింద మొత్తం 23,08,930 మంది కింద లబ్దిపొందారు. దీని ప్రకారం సగటున నెలకు 96,205 మందికి ఆరోగ్యశ్రీ సేవలందాయి. కూటమి ప్రభుత్వ పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద

వివరాలు 2లో..

ప్రజాభూమి

ఆదివారం, జనవరి 04, 2026



# నిజం నిలబడే చోటే ప్రజాభూమి...

పోలీస్ శాఖ కార్యకలాపాలు, ప్రజాభద్రత అంశాల్లో వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజాభూమి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలతో పాటు అధికార వ్యవస్థకు కూడా ఉపయుక్తమైన కథనాలు పత్రికలో వస్తున్నాయని తెలిపారు.

**ఎమ్మెల్యే ప్రశంసలు...** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా ప్రజాభూమి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభూమి దినపత్రికలో వస్తున్న కథనాలు విశ్వసనీయంగా, ప్రజలకు ఉపయోగపడేలా ఉంటున్నాయని అన్నారు. ముఖ్యంగా బ్రాంచ్ మేనేజర్ అమర్నాథ్ తరచూ పంపే వార్త కటింగ్స్‌ను తాను గమనిస్తున్నానని, పత్రిక ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తెస్తోందని ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

**డీఎస్పీ అభినందనలు...**

నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు కూడా క్యాలెండర్‌ను ఆవిష్కరించి ప్రజాభూమి యాజమాన్యానికి, ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. చట్టం శాంతిభద్రతల అంశాల్లో ప్రజలకు సరైన సమాచారం అందించడంలో ప్రజాభూమి చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. సమాజానికి అవసరమైన అంశాలపై



బాధ్యతాయుతమైన జర్నలిజం కొనసాగించాలని ఆకాంక్షించారు.

**ప్రజల పక్షాన ప్రజాభూమి...**

మొత్తంగా శ్రీవారి పాదాల చెంత నిర్వహించిన ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆధ్యాత్మికతతో పాటు జర్నలిజానికి ఉన్న సామాజిక బాధ్యతను మరోసారి చాటింది. ప్రజల పక్షాన నిలబడి నిజాయితీతో వార్తలు అందిస్తున్న ప్రజాభూమి దినపత్రిక భవిష్యత్తులో మరింత ప్రభావవంతమైన పాత్ర పోషించాలని పలువురు ఆకాంక్షించారు.

**నిర్వాహకులు, ప్రతినిధుల భాగస్వామ్యం...**

ఈ కార్యక్రమంలో తిరుపతి చిత్తూరు జిల్లాల రీజనల్ బ్యూరో వల్లిపి విద్యాసాగర్, బ్రాంచ్ మేనేజర్ తురక అమర్నాథ్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల ఆర్సీ ఇన్‌చార్జీలు రఘు శ్రీ కాళహస్తి ఆర్సి ఇంచార్జ్, భాస్కర్ సత్యవేడు ఆర్సి ఇంచార్జ్, హరి తిరుపతి ఆర్సి ఇంచార్జ్, సురేష్ రెడ్డి చంద్రగిరి ఆర్సి ఇంచార్జ్, మండల ప్రతినిధులు నాగలాపురం మాణిక్యం రెడ్డి, నారాయణవనం గిరిధర్ యాదవ్, కె విబి పురం సోము, తొట్టంబేడు సుధీర్, ఏర్పేడు పాండు, బుచ్చినాయుడుకండ్రిగ చంద్రబాబు నాయుడు, వెదురుకుప్పం రోసి రెడ్డి, పిచ్చాటూరు రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన ప్రజాభూమి ప్రతినిధులు ప్రసన్న (నాయుడుపేట రూరల్), గురవయ్య (పెళ్లకూరు) తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంపాదకీయం

# పులులతోనే అడవులకు మనుగడ !

పర్యావరణానికి పులులకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతు న్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్దిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్దిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.

# భోగాపురంలో నేడు తొలి విమానం ల్యాండింగ్



ఈ ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈ ఏడాది మే నెల నుంచి ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇతర విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శరవేగంగా వాస్తవ రూపం దాల్చుతోంది. జీఎంఆర్ గ్రూప్ ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తోంది. దీనికి పౌర పనుల కాంట్రాక్టును ఎల్అండ్‌టి సంస్థ చేపట్టింది. వీరు 40 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు చేపడతారు. సుమారు 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేను ఇక్కడ నిర్మిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానాలైన ఎయిర్ బస్ ఎ 380, బోయింగ్ 47-8 వంటి భారీ విమానాలు వైడ్-బాడీ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అయ్యేలా నిర్మాణం చేయడం ఈ ఎయిర్‌పోర్టు ప్రత్యేకతగా ఉంటుందని జీఎంఆర్ గ్రూపు ప్రతినిధి ప్రభాకర్‌రావు, ఎయిర్‌పోర్టు సిఇఒ రణబీర్‌సింగ్ తెలిపారు. 3.8 కిలోమీటర్లు రన్‌వే, 300 విమానాలు దిగడానికి సదుపాయాలున్నాయని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సుమారు 2,203.26 కోట్లు ఖర్చవుతుందన్నారు. ఎయిర్‌పోర్టు టేకెన్ ఓవర్ ల్యాండింగ్ రెండు వైపులా వినియోగించుకోవచ్చని, ఇంటర్నేషనల్ బిడ్ ద్వారా అత్యంత అధునాతనంగా విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## సమష్టిగా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి

# ఆలయాన్ని అభివృద్ధి చేద్దాము

మొదటి పేజీ తరువాయి

సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులు, ఆంజనేయస్వామి మాల ధరించి వస్తున్న స్వాములు పడుతున్న ఇబ్బందులను చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ చొరవతో టీటీడీ ధార్మిక మండపాల నిర్మాణాల నిమిత్తం వెచ్చిస్తున్న నిధుల నుంచి రూ.35.19 కోట్లను కొండగట్టు ఆలయంలో సత్రం, దీక్షల విరమణ మండపాలను నిర్మించేలా కేటాయించింది. ఈ నిధులతో మొత్తం 96 గదుల వసతి సముదాయం, 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా అతి పెద్ద మండపం అందుబాటులోకి రానున్నాయి. ఈ పనులకు పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపన చేశారు. అంతకు ముందు వేదపండితులు శాస్త్రోక్తంగా పవన్ కళ్యాణ్ కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి వారి దర్శనం చేయించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “కొండగట్టు స్థానం ఎంత శక్తిమంతమైందంటే తెలంగాణకు పూర్తిస్థాయి రక్షణ, బలంగా మారుతుంది. కొండగట్టు గిరి ప్రదక్షిణకు ప్రయత్నం మొదలుపెట్టండి. నేను స్వయంగా వచ్చి కరసేవ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొంటాను. అంతా సమష్టిగా స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలి.

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 2008 నుంచి నాకు తెలుసు. ఉస్మానియాలో ఎన్ఎస్ యూ నాయకుడిగా ఉన్నపుడు, నాతోపాటు కలిసి పనిచేసే వారు. తెలంగాణ ప్రజలు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తి. నాకు పునర్జన్మనిచ్చిన కొండగట్టు అంజన్నస్వామి వారి దివ్య అనుగ్రహానికి ప్రత్యక్ష సాక్షి సత్యం గారు.

నేను గతంలో కొండగట్టు సందర్శించినపుడు అర్చకులు అప్పట్లో సత్రం కావాలని కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వామి వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉన్నాం. ఈ అభివృద్ధి పనులు స్వామి వారి ఆదేశంగా భావిస్తున్నాను. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి టీటీడీ బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉంది.” అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు ఆనందసాయి, మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సి. ఛైర్మన్ శంకర్ గౌడ్, పోలీస్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో నగదు

# రహిత వైద్య సేవల్లో భారీ పురోగతి




గతేడాది డిసెంబరు వరకు మొత్తం 24,49,117 లబ్ధిదారులకు వైద్య సేవలందాయి. ఈమేరకు సగటున నెలకు 1,16,624 మందికి నగదు రహిత వైద్య సేవలు అందడంతో లబ్ధిదారుల్లో 21 శాతం వృద్ధి నమోదైందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకం కింద నెలకు సగటున రూ.193 కోట్లు ఖర్చు నమోదుకాగా, కూటమి పాలనలో నెలవారీ ఖర్చు రూ.310 కోట్లకు చేరడంతో 60 శాతం పెరుగుదల నమోదైంది. ఈ విధంగా నెలవారీగా రూ.177 కోట్ల అదనపు ఖర్చుతో కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే ఏడాదికి రూ.2,124 కోట్లు ఎక్కువగా వ్యయం చేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఆరోగ్యశ్రీ కింద మొత్తం రూ.11,577 కోట్ల ఖర్చు నమోదు చేయగా, కూటమి ప్రభుత్వం గత 19 నెలల్లోనే డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.6,530 కోట్ల వ్యయాన్ని నమోదు చేసింది. ఈ వ్యయం గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో చేసిన మొత్తం వ్యయంలో 56 శాతం.

ఈ విధంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద పెరుగుతున్న ఖర్చు, లబ్ధిదారుల సంఖ్య ఈ పథకం అమలు పట్ల ప్రజల సానుకూల వైఖరికి అద్దంపడుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అమలును, ఫలితాలను ముఖ్య కార్య నిర్వాహక అధికారి(సిఇఓ) కొత్తమాసు దినేష్‌కుమార్, ఇతర అధికారులు మంత్రికి వివరించారు.

**కూటమి ప్రభుత్వ వైఖరితో**

**108 సేవల్లో సత్ఫలితాలు :** గత ప్రభుత్వ హయాంలో అరబిందో ఎమెర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ 108 సేవలను అందించడంలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం గతేడాది జూన్‌లో ఈ సేవల్ని భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు టెండరు ప్రక్రియ ద్వారా అప్పగించింది. గత అనుభవాల్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం కఠినమైన టెండర్ నిబంధనల్ని రూపొందించింది. పర్యవసానంగా 108 సేవల్లో సానుకూల ఫలితాలొస్తున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. గతేడాది జూన్ నుంచి 108 వాహనాలు అగ్రిమెంట్‌లో పొందుపర్చిన నిమయ నిబంధనల మేరకు రోగులకు చేరుతున్నాయని, ముఖ్యంగా గోల్డెన్ అవర్ (108 వాహనం కోసం ఫోన్ కాల్ వచ్చినప్పట్నించి గంటలోగా రోగిని ఆసుపత్రికి చేర్చడం) విషయంలో సత్ఫలితాలొస్తున్నాయని అధికారులు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఫోన్ కాల్ వచ్చినప్పట్నించి 18 నిమిషాల్లో 108 వాహనం రోగి వద్దకు చేరాల్సి ఉండగా ఇప్పటి వరకు సగటున కేవలం 37 సెకన్ల ఆలస్యంతో ఆ వాహనాలు రోగుల వద్దకు చేరుతున్నాయని అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యవధి 23 నిమిషాలుగా నిర్దేశించబడగా సగటున కేవలం 13 సెకన్లు మాత్రమే ఆలస్యం అవుతోందని, గిరిజన ప్రాంతాల్లో 33 నిమిషాల్లో 108 అంబులెన్సులు రోగుల వద్దకు చేరాల్సి ఉండగా సగటున 2 నిమిషాల 34 సెకండ్లు ముందే చేరుతున్నాయని అధికారులు తెలపగా మంత్రి హర్షం వ్యక్తం చేశారు. దీనికి భిన్నంగా గత ప్రభుత్వ హయాంలో 108 వాహనాలు పట్టణ ప్రాంతాల్లో సగటున 12 నిమిషాల 45 సెకండ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 12 నిమిషాల 39 సెకండ్లు, గిరిజన ప్రాంతాల్లో 9 నిమిషాల 30 సెకండ్లు ఆలస్యంగా చేరాయని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మొత్తం 731 అంబులెన్సులు(108) నిరంతరం రోగులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని నిబంధన ఉన్నా సగటున కేవలం 612 వాహనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. కూటమి ప్రభుత్వం రూపొందించిన నియమం మేరకు ప్రస్తుతం 108 వాహనాల ద్వారా 95.58 శాతం రోగులు సగటున 1 గంట 5 నిమిషాల్లో ఆసుపత్రులకు చేరుకుంటున్నారని అధికారులు తెలిపారు. గతంలో ఈ నిబంధన లేనందున కేవలం 15 శాతం రోగులు సగటున 1 గంట 57 నిమిషాల్లో ఆసుపత్రులకు చేరగలిగేవారని వారు వివరించారు.

**గత ప్రభుత్వానికి కాగ్ అక్షింతలు :** గత ప్రభుత్వ హయాంలో 108 అంబులెన్సుల పనితీరుపై కాగ్ తీవ్రమైన ఆరోపణలు చేసినట్లు అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరించారు. అంబులెన్స్ కోసం ఫోన్ కాల్ వచ్చినప్పట్నించి నిర్దేశించిన సమయంలో అవి రోగులకు చేరలేదని, ఈ అంబులెన్సుల్లో వివిధ పరికరాలు ప్రమాణాల మేరకు పనిచేయలేదని, సిబ్బంది నియామకంలో కొరత ఉందని, ఏసీలు పనిచేయలేదని, క్రిటికల్ కేసుల్ని అడ్వాన్స్‌డ్ లైఫ్ సిస్టంతో కూడిన అంబులెన్స్‌లో కాకుండా కనీస సౌకర్యాలు మాత్రమే ఉన్న వాహనాలను కేటాయించారని గతేడాది జూన్‌లో కాగ్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. దీంతో పాటు ప్రతిరోజూ సగటున 200 ఎమెర్జెన్సీ టెలిఫోన్ కాల్స్ కు అరబిందో సంస్థ స్పందించేది కాదని అధికారులు మంత్రికి వివరించారు.

**పూర్తిస్థాయిలో సేవలందిస్తున్న 108 వాహనాలు**

గతంలో 108 సేవల్ని నిర్వహించిన అరబిందో సంస్థ వాహనాలకు తగు సమయంలో అవసరాల మేరకు మెయింటెనెన్స్ చర్యలు చేపట్టకపోవడంతో 42 వాహనాలు రిపేరుకు కూడా పనికిరాకుండా పోవడం, 615 అంబులెన్సులకు మేజర్ రిపేర్లు, 103 వాహనాలకు మైనర్ రిపేర్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాటు 190 కొత్త అంబులెన్సులను ప్రస్తుత ఏజెన్సీ సమకూర్చాల్సి వచ్చింది. వెరసి ఈ ఏడాది జూన్‌లో మొత్తం 768 వాహనాల్లో 67 శాతం మాత్రమే వర్కింగ్ కండిషన్ లో ఉన్నాయి. తగు చర్యల ద్వారా పనిచేసే అంబులెన్స్ సంఖ్యను క్రమేణా పెంచుతూ ఈ ఏడాది నవంబరు నాటికి వంద శాతం 108 అంబులెన్సుల ద్వారా సేవలందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**108 టెండర్:కఠిన నిబంధనలు**

1) 108 సర్వీసుల టెండర్ కేటాయింపునకు సంబంధించి కూటమి ప్రభుత్వం కఠిన నిబంధనల్ని అమలు చేసింది. గత ప్రభుత్వం 50 కంటే తక్కువ 108 అంబులెన్సులు నడిపిన అనుభవం ఉన్నవారికి అవకాశాన్ని కల్పించగా కూటమి ప్రభుత్వం కనీసంగా 100 అంబులెన్సులు నడిపిన అనుభవం ఉండాలన్న నిబంధనను పెట్టి 800 వాహనాలను నడిపిన అనుభవం కలవారిని ప్రోత్సహించే విధంగా నిబంధనలు రూపొందించింది.
2) గత టెండర్ సమయంలో గత మూడేళ్లలో ఏడాదికి అంబులెన్సులు నడపడంద్వారా రూ.25 కోట్లు ఆదాయం ఉన్నవారికి అర్హత కల్పించగా కూటమి ప్రభుత్వం దీన్ని కనీసంగా రూ.100 కోట్ల మేరకు పెంచి అంతకంటే ఎక్కువ ఆదాయం చూపిన వారికి ప్రోత్సాహకాలు కల్పించింది.
3) గత ప్రభుత్వం ఒక్కో అంబులెన్స్‌కు ఒక ఎమెర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మరియు డ్రైవర్‌ను నియమించాలని నిబంధన పెట్టగా కూటమి ప్రభుత్వం ఒక్కో అంబులెన్స్‌కు ఇద్దరేసి చొప్పున టెక్నీషియన్లు మరియు డ్రైవర్లు ఉండాలనే నియమం పెట్టింది.
4) అరబిందో సంస్థకు టెండర్ కేటాయించినప్పుడు గత ప్రభుత్వం గోల్డెన్ అవర్ నిబంధన పెట్టలేదు. దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం టెలిఫోన్ కాల్ వచ్చిన గంటలోపే రోగిని 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించాలని నిబంధన పెట్టింది

**104 వాహనాల ద్వారా విస్తృత ప్రయోజనాలు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు 104 వాహనాల ద్వారా త్వరలో ప్రతి ఒక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు చేసే ప్రక్రియను చేపడతామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈమేరకు జరుగుతున్న సన్నాహకాల గురించి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ, 108 మరియు 104 వాహన సేవలు ఎంతో కీలకమైనవని, వీటి అమలు, నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన సేవల్ని అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.



# వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు. ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన స్టైల్ అని పేర్కొన్నారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది పిల్లల నినాదం కావాలని సూచించారు. శ్రీకాకుళం అంటే లేబర్ ప్రాంతం కాకూడదని తెలిపారు రామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం అభివృద్ధికి అడ్డా కావాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధికి సహాయం చేస్తోందని వెల్లడించారు. డ్రోన్స్ సాయంతో డ్రగ్స్ పంటలను గుర్తించామని తెలిపారు. డ్రగ్స్‌కి బదులు ఇప్పుడు మంచి పంటలు పండిస్తున్నామని వివరించారు. ఇచ్ఛాపురంలో చాలా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇప్పుడు అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు యాత్ర నిర్వహించామని.. ఈ ముగింపు యాత్రను పోలీసులు చాలా గొప్పగా ఏర్పాటు చేశారని రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు.

## పోర్ట్ బ్లెయిర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను కలిసిన బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



అండమాన్ నికోబార్ దీవుల్లోని పోర్ట్ బ్లెయిర్‌లో కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించబడింది.ఈ సందర్భంగా కేంద్ర హోం సహకార శాఖ మంత్రి అమిత్ షా ని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ , పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , సింహాద్రి పురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా అమలు అవుతున్న వివిధ కేంద్ర పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన పలు రాజకీయ , అభివృద్ధి అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, రాష్ట్ర పురోగతికి తీసుకోవాల్సిన చర్యల గురించి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి,పులివెందుల



ప్రతి ఒక్కరూ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆధార్ కార్డులు ఇంకా చాలా వరకు బయోమెట్రిక్ అప్డేషన్, డాక్యుమెంట్స్ అప్డేషన్ పెండింగ్ ఉన్నందున ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంప్స్ ను ఈనెల 5వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 5, 6 తేదీలలో శివాలయం సమీపంలో ఉన్న శ్రీ వివేకానంద పాఠశాల, 7, 8 9,తేదీలలో భాకరాపురంలోని వెంకటప్ప పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రములు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆధార్ నమోదు కేంద్రాల నందు ఆధార్ సంబంధిత సేవలను విద్యార్థులు వినియో గించు కోవాలని ఆయన కోరారు.

## ఐ న్యూస్ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్

ప్రజా భూమి బ్యూరో



అన్నమయ్య జిల్లా శనివారం లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు స్థానిక ఐ న్యూస్ రిపోర్టర్ సురేష్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎం డి షఫీ నాయక్ చేతులు మీదుగా ఐ న్యూస్ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య మనుగడకు మీడియా ఒక వారధి లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లీ నాయుడు ,వేణుగోపాల్, షేక్ మస్తాన్, అహ్మద్ ,రియాజ్ ,దర్బారు, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ పోటిల్లో ఆర్కేవ్యాలీ జట్టు విజయం

### - క్రీడలు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు

ప్రజాభూమి, వేంపల్లె

హ్యాండ్‌బాల్ పోటిల్లో ఒంగోలు ట్రిపుల్ ఐటీ జట్టుపై ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ జట్టు విజయం సాధించింది. శనివారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇంటర్ క్యాంపస్ హ్యాండ్‌బాల్, సాఫ్ట్ బాల్ పోటిలను డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ప్రారంభిం చారు. ఈ పోటిల్లో ఆర్జియూకేటీ పరిధిలోని అన్ని ట్రిపుల్ ఐటీల జట్లు పాల్గొన్నా యి. అలాగే డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో మెలు చేస్తాయని, వివిధ జట్లు తమ ప్రతిభను చూపాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, వ్యాయామ అధ్యా పకులు పివి రమణారెడ్డి, బాలఓబయ్య, షంషాద్ బేగం తదితరులు పాల్గొన్నారు.



## పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమే..



### విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి.. 2026 పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

నిర్దిష్ట ప్రణాళికతో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగర పరిధిలోని కృష్ణా విశ్వవిద్యాలయంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన మార్చ్ 2026 పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. దీనికోసం ప్రతి పాఠశాలకు ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామని, వారు వారికి కేటాయించిన పాఠశాలను సందర్శించి, పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి అని సూచించారు. ముఖ్యంగా ప్రతి అధికారి, వారి పాఠశాలలో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి జాబితా తయారు చేయాలని, వారు ఏఏ సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో సంబంధిత తరగతి ఉపాధ్యాయుల సహకారంతో తెలుసుకుని, దాని ప్రకారం ఆ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.కేవలం స్లిప్ టెస్ట్ లు మాత్రం పెట్టడమే కాకుండా ఆ విద్యార్థి చదువులో వెనుక పడటంలో ఉన్న ప్రతికూల కారకాలు తెలుసుకోవాలని, ముఖ్యంగా కుటుంబ పరంగా విద్యార్థిని ఏమైనా కలవరపెట్టే అంశాలు ఉన్నా వారి తల్లిదండ్రులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, అవసరమైతే పరీక్షాకాలం సమయంలో అటువంటి విద్యార్థులను బంధువుల గృహాల్లో ఉంచే విధంగా చూడాలన్నారు. తద్వారా ఆహ్లాదకర వాతావరణం కల్పించడం ద్వారా విద్యార్థులు ప్రశాంతంగా చదివి ఉత్తీర్ణత పొందుతారని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్య పౌర్ణమి సందర్బంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వలన కోరిన కోరికలు తీరుతాయని ప్రతీతి. పౌర్ణమి రోజున జగన్మాత, మల్లేశ్వరుడు, వారి సన్నిధిలో ఉండే ముక్కోటి సకల దేవతలు కొలువైన ఇంద్రకీలాద్రిగిరి ప్రదక్షిణ చేయడం మరింత శ్రేష్టమని పండితులు సెలవిచ్చిన ప్రకారం ఈరోజు ఉదయం పౌర్ణమి సందర్భంగా ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద గల శ్రీ కామధేను అమ్మవారి సన్నిధి నుండి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ వైభవముగా ప్రారంభం అయింది.ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమంను ప్రారంభించారు.సంప్రదాయ కోలాట నృత్యములు, భజన సంకీర్తనలు, డప్పుల వంటి వివిధ కళా బృందాల కళా ప్రదర్శనలు, మంగళవాయిద్యముల, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా సాగుచున్నది.ఘాట్ రోడ్ అమ్మవారి గుడి,కుమ్మరి పాలెం సెంటర్, విద్యాధరపురం, పాల ప్యాక్టరీ, చిట్టినగర్, కొత్త పేట, బ్రాహ్మణ వీధి నుండి తిరిగి ఇంద్రకీలాద్రి వరకు గిరి ప్రదక్షిణ కొనసాగుతుంది.భక్తులు విశేషముగా ఈ కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. విద్యాధరపురం, పాల ప్యాక్టరీ, చిట్టి నగర్, కొత్త పేట ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు వేచి ఉండి, శ్రీ దుర్గామల్లేశ్వరుల రథం నడిచే దారిలో పసుపు నీళ్లతో శుభ్రం చేసి,దేవ దేవేరిలకు హారతులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మారిషస్ అధ్యక్షునికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనస్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

### ప్రపంచ తెలుగు మహాసభల కోసం విచ్చేసిన మారిషస్ అధ్యక్షులు హెచ్.ఈ. ధర్మ్ బీర్ గోఖూల్



విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి గుంటూరు వేదికగా జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షులు హెచ్.ఈ. ధర్మ్ బీర్ గోఖూల్ కు గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘన స్వాగతం లభించింది. జనవరి 3 నుండి 6 వరకు రాష్ట్రంలోని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో పర్యటించనున్న మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షులు హెచ్.ఈ. ధర్మ్ బీర్ గోఖూల్ కు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. మారిషస్ అధ్యక్షుడి నాలుగు రోజుల పర్యటనలో భాగంగా స్వాగతం పలికిన మంత్రి దుర్గేష్ పర్యటన ముగిసిన అనంతరం జనవరి 6వ తేదీన మారిషస్ అధ్యక్షుడికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా వీడ్కోలు పలకనున్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు భాషా సంస్కృతులతో విడదీయలేని సంబంధం ఉన్న మారిషస్ దేశాధినేత రాక ఏపీ రాష్ట్రానికి గర్వ కారణమని పేర్కొన్నారు.






## టీడీపీ బద్వేల్ ఇంచార్జి రితీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం విజయవంతం

ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేల్ టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి రితీష్ రెడ్డి జన్మదిన వేడుకల ను టీడీపీ కాశినాయన మండల పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం పోరుమామిళ్ళ పట్టణంలో ఘనంగా జరుపుకున్నా రు. ముందుగా పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర కేక్‌కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.పెద్ద ఎత్తున అన్నదానం చేపట్టారు. పెద్ద ఎత్తున టిడిపి అభిమానులు, రితీష్ రెడ్డి అభిమానుల భారీ ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రాజారెడ్డి, నరసాపురం సొసైటీ చైర్మన్ గురివిరెడ్డి , తెలుగు యువత మండల అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి, టీడీపీ మండల నాయకులు బుసిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఎన్టీఆర్ సుధాకర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాసురెడ్డి, కోడిగుడ్లపాడు సర్పంచ్ బాల గురయ్య, విజయ్ కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ళ :

ప్రజలందరూ సీజన్ వ్యాధుల పట్ల ప్రముత్తంగా ఉండాలని పోరుమామిళ్ల వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ, పోరుమామిళ్ల డాక్టర్స్ వింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. పట్టణంలో ప్రైవేటు డాక్టర్ అసోసియేషన్ సమావేశం జరిగింది ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే అన్ని హాస్పిటల్ లో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించడం జరిగిదిన్నారు. దేశంలో కొన్ని చోట్ల డాక్టర్స్ పై అనవసరంగా దాడులు చెయ్యడం సరికాదు అన్నారు. అలాంటి వారిపై చట్టం కఠిన చర్యలు తీసుకుంటాయని తెలిపారు. అలాగే ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ రమణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, డాక్టర్ మృదుల, డాక్టర్ కార్తీక్, డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ జయరాం, డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ సాయి, పాల్గొన్నారు.





## న్యాయ వ్యవస్థలోని లోపాలే బాధితుల పట్ల శాపాలు

### అధికార...ధన బంధనాల్లో చిక్కుకున్న న్యాయ వ్యవస్థ

### అభ్యుదయ వేదిక కడప జిల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవాచారి

ప్రజాభూమి తొండూరు:

న్యాయం అనేది రాజ్యాంగంలోని ఒక అధ్యాయం మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి ఆశ, బాధితుడి చివరి నమ్మకం, ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం. కానీ నేడు అదే న్యాయం కోర్టు గదుల్లో కాదు, తేదీల మధ్య చిక్కుకుని విలవిల్లాడుతున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది. న్యాయం కోసం ఎదురుచూస్తున్న సామాన్యుడు కోర్టు మెట్లెక్కేటప్పుడు ఆశతో కాదు, భయంతో అడుగులు వేస్తున్నాడు. ఎందుకంటే న్యాయం కోరడం ఇక ఒక సహజ హక్కుగా కాకుండా, కాలం–ధనం–సహనం అవసర మైన దీర్ఘ ప్రయాణంగా మారింది.దేశవ్యాప్తంగా పెరుగుతున్న కేసుల పెండింగ్, అంతులేని వాయిదాలు, ఖరీదైన న్యాయ ఖర్చులు న్యాయ వ్యవస్థను సామాన్యుడికి మరింత దూరం చేస్తున్నాయి. చట్టం అందరికీ సమానం అని గర్వంగా చెప్పుకునే సమాజంలో, ఆ సమానత్వం మాటల్లో మాత్రమే మిగిలి, చర్యల్లో కనుమరుగవుతోందన్న వాస్తవం ఆందోళన కలిగిస్తోంది. ధనవంతుడికి న్యాయం సాధ్యమైన మార్గంగా కనిపిస్తే, పేదవాడికి అదే ఒక అందని కలగా మారుతోంది. ఇదే సమయంలో న్యాయ వ్యవస్థపై రాజకీయ ప్రభావం పెరుగుతోందన్న ఆరోపణలు, పోలీసు వ్యవస్థలోని లోపాలు, విచార ణల్లో పారదర్శకత లోపించడం వంటి అంశాలు ప్రజల నమ్మకాన్ని మరింత కుదిపేస్తున్నాయి. న్యాయం ఆలస్యం అవుతుంటే, అన్యాయం మాత్రం వేగంగా జరుగుతోందన్న భావన బలపడుతోంది. ఇది వ్యక్తిగత బాధ మాత్రమే కాదు; ఇది ఒక వ్యవస్థాత్మక సంక్షోభం.న్యాయంపై ప్రజల విశ్వాసం కోల్పోవడం అంటే ప్రజాస్వామ్యం బలహీనపడటమే. కోర్టులపై నమ్మకం తగ్గితే ప్రజలు రోడ్లను ఆశ్రయించే ప్రమాదం ఉంటుంది. అందుకే నేటి న్యాయ సంక్షోభాన్ని కేవలం కోర్టుల సమస్యగా కాకుండా, సమాజం మొత్తం ఎదు ర్కొం టున్న సవాలుగా చూడాల్సిన అవసరం ఉంది. న్యాయం నిలబడితేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది,ఈ సత్యాన్ని మరచిపోకూడదు.ప్రజాస్వామ్యంలో న్యాయం ఒక నినాదం కాదు, అది ప్రజల నమ్మకం. కానీ నేడు అదే న్యాయం సామా న్యుడికి అందని దూరంలో నిలిచిపోయింది. కోర్టు మెట్లెక్కా లంటే ధనం, కాలం, సహనం అవసరమయ్యే పరిస్థితి ఏర్పడిం ది. న్యాయం కోరడం హక్కుగా కాకుండా, ఓ దీర్ఘ పోరాటంగా మారింది. ఇదే నేటి న్యాయ సంక్షోభం.

**ఆలస్యం పేరుతో అన్యాయం..**కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య రోజు రోజుకీ పెరుగు తోంది. ఒక తీర్పు రావడానికి సంవత్సరాలు పడుతుండటం న్యాయ ప్రక్రియలో భాగం కాదనే చెప్పాలి. ఆలస్యం బాధితుడిని శిక్షిస్తే, నిందితుడికి లాభం చేకూరు స్తోంది. న్యాయం ఆలస్యం కావడం అంటే న్యాయం తిరస్కరించబడినట్టే.

**సమానత్వం మాటల్లో... అసమానత చర్యల్లో ..**చట్టం అందరికీ సమానం అని రాజ్యాంగం స్పష్టం చేసింది. కానీ వాస్తవంలో ఆ సమానత్వం పేదవాడి దాకా చేరడం లేదు. ధనవం తులకు చట్టం ఒక రక్షణ కవచంగా మారితే, పేదలకు అదే ఒక భారం గా మారుతోంది. ఖరీదైన న్యాయవాదులు, అంతులేని వాయి దాలు –ఇవన్నీ సామాన్యుడిని న్యాయానికి దూరం చేస్తు న్నాయి.

**రాజకీయ జోక్యం – న్యాయానికి మచ్చ**

న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా ఉండాల్సినప్పటికీ, రాజకీయ జోక్యం పెరుగుతోందన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. అధికారులకు చట్టం నెమ్మదిగా కదిలితే, ప్రశ్నించే గొంతులకు మాత్రం వేగంగా శిక్ష పడుతుందన్న భావన ప్రజల్లో బలపడుతోంది. ఇది న్యాయంపై విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదకర పరిస్థితి.

**పోలీసు వ్యవస్థ పాత్ర ..** న్యాయానికి తొలి మెట్టు అయిన పోలీసు వ్యవస్థలోని లోపాలు కూడా న్యాయ సంక్షోభానికి కారణమవుతున్నాయి. తప్పుడు కేసులు, ఆలస్య మైన దర్యాప్తులు, ప్రభావశీలుల ఒత్తిడి – ఇవన్నీ న్యాయం అందే మార్గాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయి.

**ప్రజల నమ్మకమే అసలైన బలం..** న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసం కోల్పోతే, ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది. కోర్టులపై నమ్మకం తగ్గితే ప్రజలు వీధులను ఆశ్రయించే పరిస్థితి వస్తుంది. అది వ్యవస్థకు ఇచ్చే హెచ్చరికగా భావించాలి.

**సరిదిద్దాల్సిన అవసరం** ..న్యాయ సంక్షోభానికి పరిష్కారం ఆలస్యం చేయ కుండా వ్యవస్థాత్మక మార్పులు అవసరం. న్యాయ మూర్తుల సంఖ్య పెంచాలి, వేగవంతమైన విచారణలు చేపట్టాలి, పేదలకు ఉచిత న్యాయ సహాయం బలోపేతం చేయాలి. న్యాయం ప్రజలకు చేరువయ్యేలా మార్పులు చేయా ల్సిన సమయం ఇదే.న్యాయం దయ కాదు, అది రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఇచ్చిన హక్కు. ఆ హక్కు ఆలస్యం పేరుతో, ప్రభావాల పేరుతో, మౌనం పేరుతో దూరమవుతుంటే ప్రజా స్వా మ్యమే ప్రశ్నా ర్థకంగా మారుతుంది. కోర్టులపై నమ్మకం కోల్పోయిన సమా జం శాంతిని కోల్పోతుంది; శాంతి కోల్పో యిన సమాజం చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రమాదం ఉం టుంది. ఇది ఎవరికీ మేలు చేయదు.న్యాయ వ్యవస్థ తన లోపా లను స్వయంగా గుర్తించి సరిదిద్దుకోకపోతే, ప్రజల ఆగ్రహమే న్యాయస్థానాల ముందు నిలబడే రోజు దూరంలో లేదు. వేగవంతమైన న్యాయం, పక్షపాతం లేని విచారణ, సామాన్యుడికి చేరువైన చట్టం – ఇవే నేటి అవసరం. న్యాయం నిలబడితేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది; లేకపోతే ప్రజా స్వామ్యం ఒక పేరుకే మిగిలిపోతుంది.ఇప్పుడు ప్రశ్న ఒక్కటే –న్యాయం మేల్కొంటుందా?లేదా ప్రజల సహనం మాత్రమే చరిత్రలో మిగిలిపోతుందా?

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 4, జనవరి 2026

## శ్రీ గోదా-రంగనాథుల కృపకటాక్షంతో 19వ పాశుర మహోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి సమీపంలోని నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డులో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తిరుప్పావై సేవాకాలంలో భాగంగా శనివారం నిర్వహించిన 19వ పాశురోత్సవం భక్తి సూర్తిని నింపింది. గోదా అమ్మవారికి దీపాల అలంకరణతో విశేష సేవలు సమర్పించగా, గోదా-రంగనాథుల పూజా కార్యక్రమం, దీపోత్సవం, బాలభోగ నివేదన, తిరువీధి ప్రదక్షిణ, మాల సమర్పణ, శాత్తుమురై, మంగళాశాసన సేవలు ఆధ్యాత్మికమయంగా కొనసాగాయి. అనంతరం అర్చకులు వరదరాజన్ కళ్యాణ చక్రవరి నేతృత్వంలో వేద మంత్రోచ్ఛారేణల మధ్య తిరుప్పావై సేవాకాల విశిష్టత వివరించి, నీరాజన, మంత్రపుష్ప, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దివ్యోత్సవాలకు ముఖ్య అతిథులుగా కొలకతా నుండి ట్రస్ట్ డైరెక్టర్ చైర్మన్ భక్తి స్వరూప వ్రజేంద్ర స్వామి, వ్రజపతి స్వామి, కాకినాడ జీయర్ స్వామి ఆశ్రమానికి చెందిన సత్య శ్రీనివాస్, రాజన్ తదితరులు హాజరై స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి దీపాలు వెలిగించి గోదా రంగనాథులను సేవించి తరించారు.

## అగ్ని ప్రమాద కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

గత కొన్ని రోజుల క్రితం పోలవరం మండలం కార్మెల్ పురం గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయి నిరాశ్రయులైన అభిమళ్ళ సత్యనారాయణ కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుని ఈ విషయాన్ని తెలుసుకున్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు శనివారం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ,ఆపదలో ఉన్న కుటుంబానికి తమ వంతు సహాయంగా 10 వేలు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ప్రభుత్వంతో పాటు ప్రజా ప్రతినిధులు ,స్వఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని ఆమె తెలియజేశారు.

## విద్యార్థి దశ నుంచే డ్రైవింగ్ రూల్స్ తెల్సుకోవాలి

-సీఐ రజనీకుమార్



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్ఎన్ఎల్ కాలేజ్ స్టూడెంట్స్‌కి ట్రాఫిక్ రూల్స్ డ్రగ్ డి ఎడిషన్ సివిక్స్ సైన్స్ మొదలగు విషయాల మీద సీఐ రజిని కుమార్, ఎస్సై పృధ్వి, శివ స్టూడెంట్స్‌ను ఉద్దేశించి అవగాహన క్పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యునైటెడ్ కాపుసర్వీస్ క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహన్ రావు విచ్చేశారు. చాలా మంచి కార్యక్రమం చేశారని అభినందించారు. ప్రస్తుతం జరుగుతుతున్న యాక్సిడెంట్స్ అన్నీ కూడా స్పీడ్ కంట్రోల్ లేకపోవడం, లైఎన్సులు లేకుండా బైక్స్ నడపడం వంటి అనాలోచిత పనుల వల్లనేనన్నారు. అవన్నీ నిర్మూంచడానికి ఈ కార్యక్రమం చేపట్టామని యునైటెడ్ కాపు వనిత క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ మౌని తెలిపారు. చాలా మంచి కార్యక్రమం చేశామని చెప్పి కాలేజ్ ప్రిన్సిపల్ రాజరాజేశ్వరి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి మదన్, చందూరి రంగయ్యానాయుడు, క్లబ్ సెక్రటరీ కటికి అర్చన, క్లబ్ ట్రెజరర్ తోట గాయత్రి, దేవరపు కాంచనమాల, మల్లిపూడి లక్ష్మి, వద్దినేడి సుజాత, సిద్ధిరెడ్డి శైలజ పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి పాఠశాలలు కేంద్ర బిందువులు



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

విద్యార్థుల కోసం ఉన్న స్కూలు క్రీడా ప్రాంగణంలోకి అనుమతి లేకుండా ప్రవేశించినా ధ్వంసం చేయడానికి ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని నూజివీడు గ్రామీణ సీఐ రామకృష్ణ హెచ్చరిస్తూ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి కేంద్ర బిందువని తెలిపారు. పిల్లల భద్రత కోసం ఫోక్సో చట్టం అమలులో ఉందని, చిన్నారులపై ఏదైనా వేధింపులు జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. అలాగే సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, ఒకులు, బ్యాంకు వివరాలు అడిగే సందేశాలను నమ్మరాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆగిరిప్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూరియా వినియోగంపైన

## ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ఏవో డి ముత్యాలరావు




ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

యూరియా వినియోగం పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ అధికారి డి ముత్యాలరావు అన్నారు. శనివారం నాడు శనివారం నాడు రావికంపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం, సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రక ృతి వ్యవసాయ సేద్య సిబ్బంది తో కలిసి" మన నేలలే మన భవిత "(ఆరోగ్యకర భూములే రాష్ట్ర ప్రగతికి పునాది, సమగ్రంగా ఎరువులు వాడుదాము, భూసారాన్ని కాపాడుదాము) అనే నినాదంతో గ్రామంలో ర్యాల నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు రసాయనిక యూరియా ఎరువు వినియోగం పై అవగాహన కలిగి ఉండాలని, అవసరం మేరకు సూచించిన మోతాదు మేరకు మాత్రమే రసాయనిక ఎరువులు వినియోగించాలని తెలిపారు. యూరియా అధికంగా అధిక మోతాదులో వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను రైతులకు వివరించారు. భూమి సారం తగ్గుతుంది. ఎన్.పీ.కె. పోషకాల అసంతుల్యత పంట దిగుబడులు తగ్గుతాయి. నీటి కాలుష్యం పెరుగుతుంది. మానవ ఆరోగ్యానికి ముప్పు. లాభదాయక సూక్ష్మజీవులు నశిస్తాయి. మిత్ర పురుగులు నశిస్తాయి. రైతుకు ఖర్చులు పెరుగుతాయి. గాలి, నీరు, భూమి కాలుష్యం పెరిగి ప్రక ృతి సమతుల్యత దెబ్బతింటుంది. కాబట్టి రైతులు నానో ఎరువులు జీవన ఎరువులు వినియోగించాలని తెలిపారు. భూమి ఆరోగ్యం బాగుంటేనే వ్యవసాయం బాగుంటుంది. వ్యవసాయం బాగుంటేనే రైతు బాగుంటారు. రైతు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అని తెలియజేస్తూ రైతులు రసాయనిక యూరియా ఎరువులు మోతాదుకు మేరకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయకులు, గ్రామ రైతు సోదరులు, ప్రకృతి సేద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీలలో సైకర్యాల కల్పనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

-ఐటీడీఏ పీవో రాములు నాయక్




ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయిగూడెం

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలలో అన్ని సౌకర్యాల కల్పనకు అధికారులు సమన్వయంతో పని చేసి నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఐటీడీఏ పీవో కె. రాములు నాయక్ అన్నారు. కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శనివారం పీవో కె. రాములు నాయక్ ఆర్ అండ్ ఆర్ కాలనీల ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రాధాన్యత గ్రామాల వారీగా ఆరఎ అండ్ ఆర్ కాలనీలలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన, గృహ ఇశ్రీనర్మాణం, రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుత్ తదితర పనుల ప్రగతిపై సమగ్రంగా సమీక్షించి, పనులు పురోగతిని పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. పనులలో నాణ్యతతో పాటు నిర్ణీత కాలపరిమితిలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలలో నివసిస్తున్న లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఏపీఈడబ్ల్యుఐడీసీ, పంచాయతీరాజ్ శాఖల కార్యనిర్వాహక సంస్థలు, ఆర్ అండ్ ఆర్ కాలనీల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో అంబులెన్సులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అంబులెన్సుల నిర్వహణపై ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్వయంగా ఆసుపత్రిని సందర్శించి అంబులెన్సులను పర్యవేక్షించారు. అంబులెన్సులు సరిగా పనిచేయడం లేదని ప్రచురితమైన వార్తలు పూర్తిగా వాస్తవ రహితమైనవని ఆయన స్పష్టం చేశారు.కావాలనే పాడైపోయిన, వినియోగంలో లేని అంబులెన్సులను చూపించి వార్తలు రాసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని మీడియా కథనాలపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో అన్ని హంగులతో,ఆధునిక వైద్య సదుపాయాలతో పూర్తిస్థాయిలో పనిచేస్తున్న అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వేగంగా సేవలందించేందుకు అంబులెన్సులు సిద్ధంగా ఉన్నాయని,ఎలాంటి నిర్లక్ష్యం జరగడం లేదని అన్నారు.రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ప్రభుత్వమే అంబులెన్స్ సేవలను నిరంతరంగా అందిస్తున్నదని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు.అంబులెన్స్ సేవలు ప్రజల ప్రాణ రక్షణకు ఎంత కీలకమో ఇటీవల జరిగిన ఘటన మరోసారి రుజువు చేసిందన్నారు.శనివారం ఉదయం రణస్థలం ప్రాంతంలో 8:02 నిమిషాలకు గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో ఎక్కించుకుని, 8:14 నిమిషాలకు సమీప ఆసుపత్రికి తరలించారని అన్నారు. ఇలాంటి వాస్తవాలను పక్కనపెట్టి సాక్షి పత్రిక తప్పుడు కథనాలను ప్రచురిస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తోందని ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం మానుకుని, నిజాలను ప్రజలకు తెలియజేయాలని మీడియాను కోరారు.ప్రజల ఆరోగ్యం, భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేస్తుందని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.


ఈనెల 19 నుండి 29 వరకు

## శ్రీ శోభనాచలవ్యాఘ్ర లక్ష్మీనరసింహ తిరుణాల మహోత్సవాలు

- 26వ తేదీ ఉదయం రథోత్సవం కళ్యాణ్ ఉత్సవాలు యధావిధిగా
- అన్న ప్రసాద విరాళాలు దేవస్థానం రసీదు ద్వారానే నిర్వహించాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారి తిరునాళ్ల మహోత్సవాలు ఈ నెల 19వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్. సాయి తెలిపారు. ఈ సందర్భంగా 26వ తేదీ ఉదయం రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు, కళ్యాణ మహోత్సవాలు యథావిధిగా కొనసాగుతాయని శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వివరించారు. తిరునాళ్ల సందర్భంగా జరుగే అన్నప్రసాద కార్యక్రమాల కోసం భక్తులు అందించే విరాళాలు తప్పనిసరిగా దేవస్థానం రసీదు పుస్తకాల ద్వారానే స్వీకరించబడతాయని, ప్రతి రూపాయి దేవస్థానం ఖాతాలో జమ చేసి అన్నదాన కార్యక్రమాలకు అయ్యే ఖర్చులు దేవస్థానం చెక్కుల ద్వారానే చెల్లించనున్నట్లు తెలిపారు.



అలాగే అన్నప్రసాదం జరిగే ప్రాంగణంలో విరాళాల కోసం దేవస్థానానికి చెందిన క్యూఆర్ కోడ్‌లను మాత్రమే వినియోగించాల్సిందిగా, ప్రైవేట్ వ్యక్తులు తమ వ్యక్తిగత క్యూఆర్ కోడ్‌లను ఉపయోగించవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం శోభనాచల స్వామి టెంపుల్ అన్నదానం ఖాతాలో రూ. 6,24,829 నిధులు ఉన్నాయని, ఇవి పూర్తిగా అన్నదాన కార్యక్రమాలకే వినియోగించబడతాయని తెలిపారు. దేవస్థాన ప్రాంగణంలో జరిగే అన్నప్రసాద కార్యక్రమం ఎవరైనా వ్యక్తిగత సొంతం కాదని, ఇది పూర్తిగా దేవస్థానమునకు సంబంధించిందేదని స్పష్టం చేస్తూ, ఆలయ అభివృద్ధికి గ్రామస్థులందరూ సమిష్టిగా సహకరించాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి సిహెచ్. సాయి కోరారు.

## ఎస్సీ కాలనీ వాసులకు నూతన మోటారు బోరు ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి



చెరువుగట్టు వద్ద నున్న ఎస్సీ కాలనీ వాసులకు మోటారు ఏర్పాటు చేసి మంచినీరు అందజేశారు. ఏలూరు జిల్లా కామవరపు కోట మండలం తడికలపూడి గ్రామం తడికలపూడి గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీ నాగుల చెరువు గట్టు వద్ద ఉన్న పంచాయతీ మంచినీటి మోటార్ గత రెండు రోజుల క్రితం రిపేరు అయ్యే రెండు రోజుల క్రితం కాపోవడంతో పంచాయతీ సిబ్బంది ఆ విషయం తెలుసుకుని ఎస్సీ కాలనీలోని ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్నారని గ్రామ సర్పంచ్ కొత్తప్ల రజిని శ్రీనివాస్ ఆ మోటార్ దగ్గరుండి బాగు చేయించారు. బిగించిన క్షొ సేపటికే ఆ మోటార్ ద్వారా ఎస్సీ కాలనీలోని ప్రజలకు మురికినీరు రావడం జరిగిం. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తడికలపూడి గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగరాజు, పంచాయతీ సిబ్బంది ఆ మోటార్ ఉన్న ప్రదేశానికి చేరుకుని మోటారఎ మెకానిక్‌ను పిలిపించి వెంటనే ఆ మోటర్‌ను మరల విప్పి మంచినీరు వచ్చే అంత వరకు కూడా దగ్గర ఉండి రిపేరు చేయించడం జరిగింది.

## దెందులూరులో అంబరాన్నంటిన సంబరాలు

చింతమనేనికి శుభాకాంక్షల వెల్లువ

ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదినోత్సవం సందర్భంగా దుగ్గిరాల క్యాంపు కార్యాలయానికి వేలాదిగా తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు, అధకారులు, సిబ్బం, అభిమానులు శుభాకాంక్షలు తెలపడానికి బారులు తీరిన వైనం. దాదాపు ఐదు గంటల పైగా నిర్విరామంగా కొనసాగిన శెఅఉభాకాంక్షల వెల్లువ. విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆత్మీయ విందు ఏర్పాటు చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, దెందులూరు నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ, రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఏలూరు జనసేన ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ దెందులూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు అర్బనఎ ఎవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఏలూరు టౌన్ టీడీపీ ప్రెసిడెంట్ చౌదరి వెంకటరత్నం నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజనఎ, అమరావతి ప్రసాద్, ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, ఏలూరు బిసప్ సెక్రటరీ ఫాదర్ థామస్, స్విఎన్, ఫాదర్ రాజు, వికార్ జనరల్ ఫాదర్ బాల, జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్య చంద్రరావు, నూజివీడు డీఎస్పీ కెవీవీఎన్‌వీ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



హబీబ్ భాష జిల్లా విద్యుత్ శాఖ సూరింటెండెంట్ ఇంజనీర్ సాల్మన్ రాజు, డీఈ అంబేద్కర్ దెందులూరు నియోజకవర్గ మండల పార్టీ ల అధ్యక్షులు, పలు సొసైటీల చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు సహా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ సందర్భంగా దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, అభిమానులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదేవిధంగా ఎంతో అభిమానంతో తరలివచ్చిన దివ్యాంగుల వద్దకు సభా వేక నుంచి దెందులూరు ఎమ్మెల్యే స్వయంగా వారి వద్దకే తరలివెళ్లి కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి వారికి అభినందనలు తెలిపారు.

# రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీతో భూ యజమానుల హక్కులను కాపాడుతున్న కూటమి ప్రభుత్వం.
- చింతలూరులో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఆలమూరు – ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు రైతన్నల ఆస్తులకు పరిరక్షణగా నిలుస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం చింతలూరులో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ గ్రామ సభలు, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతుల యాజమాన్య హక్కులను కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిందని అన్నారు. ఆ దుర్మార్గపు చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసిందన్నారు. పాస్ బుక్ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా వ్యవహరించిందని అన్నారు. జగన్ తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకల పాసు పుస్తకాలు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు.

కూటమి ప్రభుత్వం హయంలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామన్నారు. ప్రతి పట్టాదా రు పాసు పుస్తకం మీద క్యూఆర్ కోడ్ ఉందని ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే మీ భూమి లొకేషన్ ఎక్కడ ఉందో తెలుస్తుందని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించి డిజిటలైజేషన్ చేసి భూ యజమానుల హక్కులు పరిరక్షించడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో తలెత్తిన రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



## ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి మరియు జిల్లా పంచాయతీ అధికారి ప్రజాభూమి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మరియు రాజోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మల్కిపురం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ప్రజాభూమి క్యాలెండర్ ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ గుండెబోగులు పెద్దకాపు, తాటిపాక పిఎసిఎస్ చైర్మన్ గుండా బత్తుల తాతాజీ మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకులు యెరుబండి నాగేశ్వరరావు(చిన్ని) ఆధ్వర్యంలో ప్రజాభూమి క్యాలెండర్ను ఆవిష్కరించారు

## విక్రమ భట్టీశ్వరస్వామి వారి అన్నాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

### ఆలమూరు నవ జనార్ధన ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి –కొత్తపేట.

ధనుర్మాసం, ఆరుద్ర దర్శనం, పౌర్ణమి, శివ ముక్కోటి మహాపర్వదినం సందర్భంగా దక్షిణ భారతదేశంలో ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఆలమూరు భట్టీవిక్రమార్కేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న భట్టీశ్వరస్వామి వారి అన్నాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యే బండారుకు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బండారు అన్నాభిషేకం కార్యక్రమం దర్శించుకున్నారు. పార్వతీ సమేత భట్టీశ్వర స్వామి వారికి, పార్వతీ సమేత విక్రమార్కేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలమూరు నవ జనార్ధన స్వామి వారి ఆలయాన్ని శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు ఎమ్మెల్యే బండారుకు సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బండారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశరు. ఆలమూరులోని అత్యంత పురాతనమైన ఆలయాలను దర్శించుకోవడం ఆనందంగా ఉందని, కొత్తపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్థిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు బండారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాకినాడ బస్టాండ్‌లో భద్రత మాస ఉత్సవం

### –ప్రాంతీయ రవాణాశాఖ అధికారి బివి మురళీకృష్ణ





ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు రోడ్డు రవాణా అండ్ రహదారుల మంత్రిత్వ శాఖ వారు జనవరి 1, 2026 నుండి 31 జనవరి 2026 వరకు ఈ సంవత్సరం రహదారి మాసోత్సవములు శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన అనే లక్ష్యంతో నిర్వహించాలని నిర్ణయించడం జరిగిం. ఇందులో భాగంగా శనివారం కాకినాడ ప్రాంతీయ రవాణా అధికారి ఆధ్వర్యంలో కాకినాడ ఆర్టీసీ బస్ స్టాండ్‌లో రోడ్డు భద్రతా కార్యక్రమం నిర్వహించడం జరిగిం. ఈ కార్యక్రమంలో భద్రత, ప్రమాదాల గురించి అవగాహన పెంచడం, నివారణా చర్యలపై మహిళలకు అవగాహన కల్పించడం, వారి హక్కులను నిర్ధారించుకోవడానికి వారిని శక్తివంతం చేయడం, ప్రమాదాలు జరగకుండా నివారించడం వంటి విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి బివి మురళీకృష్ణ మరియు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం యు వి మనోహర్, డిపో డ్రైవర్లు, సిబ్బందది అదే విధంగా కాకినాడ మోటార్ క్యాబ్ యజమానులు, డ్రైవర్లు పాల్గొనడం జరిగింది

# ఇన్నోవేషన్ హబ్ బలోపేతం... కొత్త విభాగాధిపతుల నియామకం

### జాయింట్ కలెక్టర్, ఆర్టీఐహెచ్ డైరెక్టర్ వై. మేఘా స్వరూప్

ప్రజాభూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ప్రాంతంలో ఆవిష్కరణలు, వ్యాపార ఆలోచనలు, సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడంంతో పాటు స్టార్టప్‌లు, ఇన్నోవేటర్లు, పరిశోధనాధారిత కార్యక్రమాలకు సమగ్ర మద్దతు అంంచాలనే లక్ష్యంతో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్, రాజమహేంద్రవరం ఏర్పాటయిందని ఆర్‌టిఐహెచ్ డైరెక్టర్ వై. మేఘాస్వరూప్ తెలిపారు. ఈ క్రమంలో ఇన్నోవేషన్ హబ్ కార్యకలాపాలు, సాంకేతిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేయడానికి కీలక నాయకత్వ నియామకాలను చేపట్టినట్లు తెలిపారు. శుక్రవారం నూతనంగా నియమించబడిన ఈ దిగువ పేర్కొన్న వారి పేర్లు... ఇందులో భాగంగా కామన చంద్ర ప్రకాష్ ఇన్క్యుబేషన్ విభాగం అధిపతిగా (హెడ్ – ఇంకుబేషన్)ను హెడ్ – ఫైనాన్స్ బాధ్యతలను అదనపు చార్జిగా కేటాయించారు. ఇన్క్యుబేషన్ స్టార్టప్ మార్గనిర్దేశం, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధిలో ఉన్న విశేష అనుభవంతో, ఇన్క్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్ మద్దతు చర్యలు, వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన నాయకత్వం వహించనున్నారు. అదే విధంగా గురుగుబెల్లి సౌజన్యని ల్యాబొరేటరీ టెస్టింగ్ విభాగం అధిపతిగా (హెడ్ లేబరేటరీ టెస్టింగ్) నియమిస్తూ, హెడ్ ÷ పార్టనర్‌షిప్ బాధ్యతలను అదనపు చార్జిగా అప్పగించడం జరిగిందని తెలిపారు. ల్యాబొరేటరీ కార్యకలాపాలు, పరీక్షా సౌకర్యాలు నాణ్యత నియంత్రణ ప్రక్రియలు, సాంకేతిక మద్దతు సేవలను పర్యవేక్షిస్తూ, ఇన్నోవేషన్ హబ్‌లో ఉన్నత ప్రమాణాల పరిశోధన, పరీక్షా మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా ఆమె కృషి చేయనున్నారని మేఘా స్వరూప్ పేర్కొన్నారు. ఈ నియామకాలు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ – స్పోక్, రాజమహేంద్రవరంను ఒక శక్తివంతమైన ఆవిష్కరణ, పరిశోధన, స్టార్టప్ అభివృద్ధి కేంద్రంగా తీర్చిద్దడంలో కీలక మైలురాయిగా నిలుస్తాయని వై మేఘాస్వరూప్ తెలియజేశారు. ఇన్క్యుబేషన్ హబ్ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లడంలో ఇరు నియామకాలు విలువైన సేవలు అంస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేసింది.





# సావిత్రిబాయి పూలే జయంతిని భారత మహిళా విద్యాదినంగా ప్రకటించాలి

### –యాట్ల నాగేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

భారతదేశంలోని సామాజిక కట్టుబాట్లను సనాతన సంప్రదాయాలను ధిక్కరించి మొదటి బాలికల పాఠశాలను స్థాపించిన క్రాంతిజ్యోతి, భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని నియోజకవర్గం ఎంబీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్‌లో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు కొండేపూడి వినయ్‌కుమార్, భీమశంకరం, బిల్లకుర్తి స్వామి, గారోజు, సూరిబాబు, షేక్ సిద్ధా, కొల్లపు కామేశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ స్త్రీకి చదువు హక్కులేని చీకటికాలం, ఆ కాలంలో మహిళలకు చదువు అనే పాపంగా భావించబడేది. ఆడవాళ్ళు చదివితే బుద్ధి నశిస్తుంది అనే అంధ విశ్వాసాలు ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో స్త్రీకి చదవఖలు అనేది మానవ హక్కు అని భావించిన సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే సహకారంతో 1848 జనవరి 1న మహారాష్ట్రలోని పూణే నగరంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారని తెలిపారు. జనవరి 3న భారత మహిళా విద్యా దినంగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి. రామకృష్ణ, ఎం. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం కుంచే రమణారావు క్యాంప్ కార్యాలయంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కుడిపూడి భరత్ భూషణ్ , వైసీపీ సీనియర్ నాయకులు సాయిరాజు , తోట శ్రీను , కుడిపూడి శాంతిభూషణ్,పినిపే జయరాజు, నక్క సంపత్,సరెళ్ళ రామకృష్ణ దేవరపల్లి నరేష్, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయ్ పూలే జన్మదిన వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లిపాక నందు కళాశాల ప్రిన్సిపాల్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి వేడుకలను ఉద్దేశించి అయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అధివ ృద్ధి చెందాలని ఆశయంతోనే 1848 సంవత్సరంలో పూణే నగరంలో పాఠశాలను స్థాపించారని,వితంతు వివాహలను ప్రోత్సాహించారని, బాల్య వివాహలను అడ్డుకోవాలని సూచించారు. విద్యార్థులు మొట్టమొదటి ఉపాధ్యాయురాలైన సావిత్రి భాయ్ పూలేని ఆదర్శంగా తీసుకొని,చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా కళాశాల కేమిస్ట్రీ అధ్యాపకురాలైన ఊకె దుర్గాదేవి,బొటనీ అధ్యాపకురాలు యడ్ల రూప లను కళాశాల ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బంది శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిక్స్ అధ్యాపకులు తుర్రం జనార్ధన రావు,ఇంగ్లిష్ అధ్యాపకులు లాడే శ్రీనివాసరావు,కామర్స్ అధ్యాపకులు కళ్యాణ్,హిస్టరీ అధ్యాపకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బాల మందిర్‌లో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

కొత్తపేట – డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం. కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో సావిత్రి భాయి పూలే 195వ జయంతి సందరరేగా ఆమె చిత్రపటానికి కరస్పాండెంట్ రామోజు అనురాధ పూలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త, కవయిత్రి, మహిళా హక్కుల కోసం పోరాడినా వీరవనిత, ఆమె తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 సంవత్సరంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించారు. కుల, లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరడారు. వితంతు పునర్వివాలను ప్రోత్సహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

## రామచంద్రపురం డిపోలో కండక్టర్లకు పవర్ బ్యాంక్‌లు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

ఏపీఎస్ఆర్టీసీ రామచంద్రపురం డిపో పరిధిలో ఆర్టీసీ కండక్టర్లకు పవర్ బ్యాంక్‌లు అందజేశారు. ఈ మేరకు శనివారం స్త్రీశక్తి పథకంలో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం, అధిక రద్దీని తట్టుకోవడానికి డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్‌రావు ఆర్టీసీ కండక్టర్లకు 2000 ఎంఎంహెచ్ పవర్‌బ్యాంక్‌లు అందజేశారు. ఈ సదుపాయం అన్ని పల్లె వెలుగు బస్సులకు ఏపీఎస్ఆర్టీసీ ట్రాక్ ద్వారా బస్సు ఎక్కడ ఉన్న అనేది తెలుసుకోవడంతో పాటు యూపీఐ పేమెంట్ కూడా త్వరితగతిని చేసుకోవడానికి వీలుంటుంది. దీన్ని ఉపయోగించి కండక్టర్లు తగినంత చార్జింగ్ చేసుకోవాలని, అలాగే వీటిని డ్యూటీలో జాగ్రత్తపరుచుకోవాలని ఆయన సూచించారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### సామాజిక సమానత్వానికి అక్షర రూపం సావిత్రిబాయి పూలే : హరీష్ బాబు



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం లో సావిత్రిబాయి జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సావిత్రిబాయి పూలే కేవలం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు భారత సమాజాన్ని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన విద్యా విప్లవకారిణి అని పేర్కొన్నారు. మహిళలకు, దళితులకు విద్య నిషేధంగా ఉన్న కాలంలో 1848లో పుణేలో బాలికల కోసం తొలి పాఠశాల ప్రారంభించి సమాజాన్ని మార్చిన మహనీయురాలు ఆమె అని పేర్కొన్నారు. ప్రతి రోజూ పాఠశాలకి వెళ్లే దారిలో అవమానాలు, దాడులు ఎదుర్కొన్నా వెనక్కి తగ్గకుండా విద్య అనే ఆయుధంతో సామాజిక అణచివేతపై పోరాడిన గొప్ప ధైర్యం ఆమెదని తెలిపారు. ఒక్క బాలిక చదువుకుంటే ఒక తరం మారుతుందన్న భావనతో మహిళల విద్యకు పునాది వేసిన తొలి వ్యక్తి సావిత్రిబాయి ఫూలే విధవల పునర్వివాహానికి మద్దతుగా నిలబడి, బాల్యవివాహాలపై పోరాటం చేసి మహిళల హక్కుల కోసం జీవితాంతం పనిచేశారు అని హరీష్ బాబు అన్నారు. దళితుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడం, అంటరానితనం నిర్మూలన కోసం ఉద్యమించడం, దళితులకు బావులు, నీరు వాడుకునే హక్కు కోసం పోరాటం చేయడం ద్వారా సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. ప్లేగ్ వంటి ప్రాణాంతక వ్యాధి సమయంలోనూ ప్రాణాలను లెక్కచేయకుండా రోగులకు సేవ చేసి చివరికి స్వయంగా ఆ వ్యాధికి బలై ప్రాణాలు కోల్పోయిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే మనందరికీ ఒక ఆదర్శం. విద్యే అసలైన విముక్తి అని ఆచరణలో చూపిన ఆమె బాటలో నడవడం మన బాధ్యత అని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పోలీసులకి కూడా రక్షణ కరువు

### లిటిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తక్షణమే పోలీసులుకి బహిరంగ క్షమాపణ చొప్పాలి : వెన్నపూస

**- భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎదుట పోలీసుల మీద దౌర్జన్యం**

**- ప్రజా ప్రతినిధులకి రక్షణగా వచ్చిన పోలీసులు మీద కుట్రలు**

**- జడ్పీ సమావేశం బయట విలువలు మరచి ప్రవర్తించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి వర్గీయులు**



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం జడ్పీ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో జడ్పీలో ప్రజా ప్రతినిధులు ఉన్నారని వారికి రక్షణగా వచ్చినటువంటి పోలీసుల మీద దౌర్జన్యంగా వ్యవహరించిన టిడిపి నాయకుల మీద కేసులు నమోదు చేయాలని రాష్ట్రంలో పోలీసులకే గౌరవం, రక్షణ లేని వ్యవస్థ నడుస్తున్నదని వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పట్ట పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎదుట ఆయన వర్గీయులు దురాషేలాడితే ఆయన వారికి వత్తాసు పలుకుతూ పోలీసులని ఆగండి అంటూ మాట్లాడటం ఏమిటని పోలీసుల మీద రౌడీయిజంగా మాట్లాడడం దేనికి సంకేతమని పట్టభద్రుల పట్ల చట్టసభల్లో ఉంటూ క్రమశిక్షణగా ఉండాల్సినటువంటి ఎమ్మెల్సీ ఇలాంటి వారికి అండగా ఉండడం రౌడీల, బ్లాక్ మెయిల్ ఎమ్మెల్సీగా బయట భూమిరెడ్డి పేరు పొందుతున్నారని వైఎస్ఆర్సిపి పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రరెడ్డి తెలియజేసారు. కూటమి ప్రభుత్వం తీరుని మార్చుకోని పోలీసుల మీద దౌర్జన్యంగా దురాషేలాడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలనీ అలాగే పోలీసులకి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బహిరంగ క్షమాపణ చొప్పాలని వెన్నపూస రవీందర్ రెడ్డి హెచ్చరించారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- : ఈనెల 5వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 5వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ జనవరి 5వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజాభూమి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన: ఎంపీ అంబిక



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ ప్రజా భూమి దినపత్రిక నూతన క్యాలెండర్ ఎంపీ అంబిక కార్యాలయం నందు ఆవిష్కరించారు. 2026 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ అంబిక మాట్లాడుతూ 2025వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు.



నూతన సంవత్సరంలోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. శనివారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తన కార్యాలయంలో ప్రజా భూమి క్యాలెండర్ ఆవిష్కరణ ప్రజాభూమి కుటుంబ సభ్యులందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా భూమి దినపత్రిక అనంతపురం ప్రతినిధి డి. రాజా హెన్సూర్, మున్సిపల్ కార్పొరేషన్ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ బివిస్ కృష్ణమూర్తి, మైసూర్ శాండిల్ రిటైర్డ్ జోనల్ మేనేజర్ సత్య రామ్, మంజునాథ, వెంకటేశ్వర రెడ్డి, బంధుకు రాజా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు తమకున్న శక్తి సామర్థ్యాలతో సంపదను సృష్టించాలి: ఎంపీ అంబిక



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం నగరంలోని గీతా మందిరం ఫంక్షన్ హాల్ నందు సక్షమ్ ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగ సమ్మేళనం జరిగింది. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విచ్చేశారు. ఆత్మీయ అతిథిగా మల్లికార్జున ఐతా ఐడియా సీఈఓ న్యూఢిల్లీ విచ్చేశారు. కార్యక్రమానికి జిల్లా అంతటి నుండి దాదాపుగా 500 మంది దివ్యాంగులు హాజరయ్యారు. సుంకు వేణుగోపాల్ సక్షమ్ జిల్లా అధ్యక్షులు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దివ్యాంగులు అంటే దివ్యమైన అవయవాలు కలిగిన వారు దివ్య శక్తులు కలిగిన వారు అంటూ దివ్యాంగుల కోసం నేను ఏమి చేయడానికైనా సిద్ధం ఎటువంటి సమస్యలున్నా నాకు



ఎప్పుడైనా సరే ఫోన్ చేయండి అంటూ ఫోన్ నెంబర్ అందరికీ సభాముఖంగా ఇచ్చారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి దివ్యాంగుల కోసం పామిడిలో దివ్యాంగ భవన నిర్మాణం కోసం అనంతపురం దివ్యాంగ భవనాన్ని ఆధునికరించడం కోసం అందించడం జరిగిందని చెప్పారు. మల్లికార్జున ఐతా మాట్లాడుతూ దివ్యాంగులు ఒకరి సహాయం కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదన్నారు. దివ్యాంగులు తమకున్న శక్తి సామర్థ్యాలతో సంపదను సృష్టించాలి ఉద్యోగితను సృష్టించాలి అంటూ అనేక ఉదాహరణలు దివ్యాంగుల ముందు ఉంచారు. సక్షమ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సంఘటనా మంత్రి కృష్ణమోహన్ మాట్లాడుతూ దివ్యాంగులు అందరూ ఐకమత్యంగా ఉంటూ ఒకరికొకరు సహాయంగా ఉంటూ అద్భుతమైన ప్రగతిని సాధించవచ్చు అని సూచించారు. ముఖ్య అతిథి రాఘవేంద్ర మాట్లాడుతూ దివ్యాంగులు అసాధ్యమైన కార్యాలను సుసాధ్యం చేసిన చరిత్రను కలిగి ఉన్నారు. అంటూ అనేక ఉదాహరణలను చెబుతూ మీరు కూడా ఎటువంటి అసాధ్యమైన కార్యాలను అయినా సాధించగలుగుతారు అంటూ దివ్యాంగులందరినీ ప్రోత్సహించి ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో సక్షమ అనంతపురం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మహిళా ప్రముఖ్ సువర్ణ, భాగ్యలక్ష్మి, జిల్లా కార్యకారిణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సంఘం సంస్కారిణి, మహిళా అభ్యుదయ వాది,మహిళల చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మహిళల విద్యాభివృద్ధి కొరకు భారత దేశంలో తొలి మహిళా పాఠశాలలను స్థాపించి చదువు చెప్పి తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయునిగా చరిత్రలో నిలచిన సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని హిందూపురం పట్టణంలోని ఓరియంటల్ మున్సిపల్ హైస్కూల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా బాల్య వివాహాలపై, వితంతు పునర్వివాహలు, సతీసహగమనంపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటాన్ని కొనియాడారు. నేటి మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారని ఆమెకు నివాళులర్పించారు. ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయునులకు పుష్పగుచ్చాలికి దుశాలువాతో సన్మానించారు. బాలికలందరూ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం, సీనియర్ ఉపాధ్యాయులు సిద్ధగిరి శ్రీనివాస్, రామాంజనేయులు, రమేష్ రెడ్డి, నాగప్ప, క్రిష్టప్ప, నరేష్, బాలకృష్ణ, సతీష్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.పి.ఆర్.లో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



ప్రజాభూమి,హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారక విభాగం ఆధ్వర్యంలో శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సభకు హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఎన్నో ఆటంకాలు ఉన్న రోజుల్లోనే మహిళా సాధికారత కోసం, మహిళలకు విద్యాభివృద్ధిని వ్యాపింప చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం ఈనాటి మహిళలకి ఆదర్శనీయమన్నారు. కేవలం విద్య ద్వారా మాత్రమే, సమాజంలో ఎన్నో సాంఘిక దురాచారాలను పారద్రోలి, గౌరవమైన స్థితిలో మహిళా శక్తిని నిలబెట్టవచ్చని నమ్మిన అలనాటి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతినే ప్రతి సంవత్సరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారన్నారు. స్వాతంత్రం సిద్ధించిన 75 సంవత్సరాల తర్వాత కూడా సమాజంలో మహిళలు ఎన్నో అవమానకరమైన ఘటనలు ఎదుర్కొంటుండడం బాధాకరమన్నారు. అయితే అన్ని సమస్యలకు పరిష్కారం కేవలం విద్య మాత్రమేనని పలువురు మహిళా అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. శ్రీ లక్ష్మి, అధ్యాపకులు డా. సరస్వతి, డా. హేమా మారుతి, సుమంగళి, డా. రవినాయక్, కళావతి, నసీమా భాను, హసీనా బాను,నుషరత్ భాను, నందిని, అప్సాన, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న పూజిత తండ్రి శంకరప్ప ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న యాక్సిడెంట్లో చనిపోయారు. దీనిని తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలావతి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, గాయత్రి ,అశ్విని కౌన్సిలర్ గిరీష్ కుమార్ కమిటీ చైర్మన్ అమృత, పలువురు విద్యార్థులు శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా విద్యార్థిని తల్లి గంగమ్మకు రూం.6500/- ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ గంగప్ప కూడా తన వంతు సహాయంగా రూ. 1000 అందించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ, మహిళల బలహీన వర్గాల విద్య కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే నిజమైన వారసు మీరేనని ఉపాధ్యాయులను.. పొగడ్తలతో ముంచేశారు. మండలంలోని ఇతర ఉపాధ్యాయులు సేవాతత్పరత కలిగిన వ్యక్తులు తగిన సహాయం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

సంఘసంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం పిడిఎస్ యూ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలో శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిఈ సందర్భంగా పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరం జనవరి మూడవ తేదీన మహారాష్ట్రలో జన్మించారని తెలిపారు. ఈమెకు 9 సంవత్సరాల వయసులోనే జ్యోతిరావు పూలేతో వివాహం కాగా పూలే సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి దేశంలోనే మొట్టమొదట చదువు నేర్చుకున్న మహిళగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. భర్తతో కలిసి సావిత్రిబాయి పూలే మొట్టమొదటిగా 1848లో పూణే లో బాలికల పాఠశాలను ప్రారంభించారని, దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు ఎదిగి అనేక మంది క్ష్మలకు చదువు నేర్పింది దానితో పాటు సామాజిక సమస్యల గురించి చైతన్య పరచడానికి కృషి చేశారని తెలిపారు. 1852 లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని, దానితోపాటు క్ష్మలకు సమాన హక్కులపై చైతన్యపరిచారని చెప్పారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని దేశంలో ప్రతి ఒక్కరి చదువు కోసం పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అనుదీప్, గోపీచంద్, నరేష్, విష్ణు ,అరవింద్, సురేష్, ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రికి అభ్యర్థన ఉత్తరం వ్రాసిన భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ శ్రీనివాసల్ రెడ్డి



నిప్రజాభూమి, పుట్లూరు

మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి నియోజకవర్గ అసెంబ్లీ ఎక్స్ కో కన్వీనర్ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఒక అభ్యర్థన ఉత్తరం రాయడం జరిగింది.నినిఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో సుమారు 20 కోట్ల కార్యకర్తలను కలిగిన ఏకైక పార్టీగా గుర్తింపు పొందింది. కార్యకర్తలకు స్వచ్ఛందంగా దాతల నుండి విరాళాలు సేకరించి,ప్రజా దానం వృథా కాకుండా,ప్రతి కార్యకర్తకు పార్టీ పరంగా సాధారణ మరణ సందర్భంలో 3 లక్షల రూపాయల బీమా మరియు ప్రమాదవశాత్తు మరణం జరిగినప్పుడు 5 లక్షల రూపాయల బీమా మరియు ప్రమాదంలో గాయపడిన వారికి 1 లక్ష రూపాయల బీమా ఏర్పాటు చేయాలని , ఇది పార్టీలో సభ్యత్వాన్ని గౌరవప్రదంగా మార్చేందుకు సహాయపడుతుంది.నేను భారతీయ జనతా పార్టీ కార్యకర్తను అని గర్వంగా చెప్పుకునేలా చేయాలని అభ్యర్థన. ఆంధ్రప్రదేశ్ వంటి రా(ష్ట్రాలలో పార్టీ కూటమిలో భాగంగా ఉన్నప్పుడు, ఏ అన్యాయం జరిగినా దానిని పార్టీ అధ్యక్షులు గమనించి, రాష్ట్ర ముఖ్యమంత్రులకు వినతి పత్రాలు సమర్పించాలి. జిల్లా అధ్యక్షులు మరియు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు, ప్రతి జిల్లాలోని ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ, జిల్లా పంచాయతీ అధికారి, సీఈవో, ఆర్డిఓ, ఆర్టీవో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలి. అదేవిధంగా మండల స్థాయిలో మండల అధ్యక్షులు ఎమ్మార్వో, ఎంపీడీవో, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఎస్సై, సీఐ, పి హెచ్ సి డాక్టరు యిలాంటి అధికారులను కలసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి మరియు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే సర్పంచ్ నిధులు మరియు విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా అని పర్యవేక్షించాలని అభ్యర్థన ఉత్తరము.నిఈ అభ్యర్థనలు మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లడానికి ఉద్దేశించబడ్డాయి. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రధానమంత్రి కార్యాలయానికి ఈ ఉత్తరం రాయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ్మోహన్, శ్రీనాథ్ యాదవ్, కే రామచంద్ర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
ఆదివారం 04 జనవరి 2025

# ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే

## ఎస్టీయు ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



ప్రజా భూమి పోరుమామిళ్ల : స్త్రీల విద్యాభివృద్ధి కోసం, నిమ్నజాతుల అభ్యున్నతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,హెచ్ఎం ఎస్.రుద్రమూర్తి యాదవ్ లు పేర్కొన్నారు. ఎస్టియు మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.సత్య నారాయణ,ఎం.బాలరాజు నాయక్ ఆధ్వర్యంలో శనివారం కలసపాడులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల యందు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి,రుద్రమూర్తి యాదవ్ మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైనప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమని నమ్మి, అనేక కష్టనష్టాలు భరించి దేశంలోనే మహిళల కోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి, మొదటి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రిబాయిపూలే చరిత్రలో నిలిచిపోయారన్నారు. అదేవిధంగా ఆనాటి సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు,బాల్య వివాహాలు,వితంతు వివాహాల నిషేధం, సతీసహగమనం, అంటరానితనం తదితర సాంఘిక దురాచారాలను రూపుమాపడంలో ఆమె చేసిన కృషి మరువలేనిది అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శేఖర్ బాబు,ఎన్.శివారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే కుటుంబం, తద్వారా దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. భారతదేశంలో మహిళలకు ఉన్న ప్రత్యేక స్థానం గౌరవం మరే దేశంలో ఉండబోదన్నారు. కానీ నేటికీ మహిళలు రాజకీయాలలో అణచివేతకు,వెనుకబాటుతనానికి గురికావడం సరికాదన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళల కోసం రూపొందించిన చట్టాలు పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన తదనంతరం, పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినులు శ్రీదేవి, మహబూబ్ చాంద్,అమరావతి, కరీమున్నీసా, గురులక్ష్మి,షబానా,కవిత,గీతావాణి,విజయమ్మ లను శాలువా మరియు బహుమతులతో ఘనంగా సత్కరించి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగుడికి నిత్యావసర సరుకుల పంపిణీ



ప్రజాభూమి పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీ ఎస్టీ కాలనీకి చెందిన పొదిలి మహేష్ అనే వికలాంగుడి కుటుంబానికి మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మదర్ థెరెసా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మరియు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. పొదిలి మహేష్ గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదం కారణంగా ఒక కాలును కోల్పోయి మంచానికి పరిమితమై ఎటువంటి ఉపాధి చేసుకునే పరిస్థితిలో లేరని, దీంతో ఆయన భార్య భర్తను చూసుకోవడం మరియు ముగ్గురు పిల్లల సంరక్షణ భారం మోయాల్సి వస్తుందని నిర్వాహకులు తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండటంతో రంగసముద్రం వార్డు మెంబర్ మోపూరి వెంకటసుబ్బయ్య ఫౌండేషన్ దృష్టికి తీసుకురాగా మానవతా దృక్పథంతో స్పందించిన మదర్ థెరెసా ఫౌండేషన్, వారి కుటుంబాన్ని ప్రతినెలా నిత్యవసర సరుకులు అందించే కార్యక్రమంలో చేర్చుతున్నట్లు ప్రకటించింది. ఈ నెల నుంచి ప్రతి నెల నిరంతరంగా నిత్యావసర సరుకులు అందజేస్తామని హామీ ఇస్తూ, తొలి విడతగా రేషన్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ, "సమాజంలో అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వివిధ రకాలైన సేవ కార్యక్రమాలతో అండగా నిలవడమే మా లక్ష్యం. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, పంచాయతీ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు తులసి సురేష్, పొదిలి నరసింహులు, గంగాధర్, మోహన్, భాష, మురళి, సలీం, నవీన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం

### - మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు





ప్రజాభూమి, వేంపల్లె

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని వేంపల్లె మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్టీయూఏపీ రాష్ట్ర అకాడమిక్ ఫోరం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు విధ్యార్ధినిలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులు ఎలాంటి భయాందోళన లేని వాతావరణంలో పరిక్షలు రాసేందుకు స్టడీ మెటీరియల్ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా ఎస్టీయూఏపీ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ కుల వివక్షపై 150 ఏళ్ల క్రితమే అవిశ్రాంత పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శణీయమని, ప్రతి ఉపాధ్యాయుడు స్ఫూర్తిని పొందాలన్నారు. ఎస్టీయూఏపీ రాష్ట్ర అకాడమిక్ ఫోరం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ని రాష్ట్ర వ్యాప్తంగా విధ్యార్థులకు, ఉపాధ్యాయులకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగాంజనేయులు,ఎస్టీయూఏపీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, ధర్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట్, ఫక్రుద్దీన్, జనార్దన్ రెడ్డి, మహబూబ్ బాషా, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

కూటమి ప్రభుత్వంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జరుగుతుందని లక్కిరెడ్డి పల్లి మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ పేర్కొన్నారు శనివారంలక్కిరె డ్డిపల్లి మండలం అనంతపురం గ్రామసభలో రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మండల తహసీల్దార్ క్రాంతి కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో శాశ్వత భూ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలకు తావలేకుండా కూటమి ప్రభుత్వంలో అత్యాధునిక సాంకేతికత ఉపయోగించి భూ వివాదాలకు పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా రెవెన్యూ సిబ్బంది పనిచేస్తున్నారని రీ సర్వే పూర్తయిన ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నూతన పట్టాదారు పాసు పుస్తకాలలో ఏవైనా తప్పిదాలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి మండల తహసీల్దార్ క్రాంతి కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్,రెవెన్యూ సిబ్బంది క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం,మండల ఉపాధ్యక్షులు చెల్లు శ్రీనివాస్ యాదవ్,మద్ది రేవుల సింగిల్ విండో అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి,గురుస్వామి వెంకటేశ్వర్లు యాదవ్, పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి రమ్య రాయల్, సిద్దక వెంకట్రామిరెడ్డి, సుధీర్ కుమార్, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్,ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, జనార్ధన,తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య,మోడల్ స్కూల్ చైర్మన్ విశ్వనాథ,కావలి ఆంజనేయులు, తెలుగు యువత ధర్మారెడ్డి,ఆదిమూలం గంగయ్య, మురికినాటి వెంకటరమణ, మర్రిపాటి వెంకటేష్, కోనేటి శ్రీను, తుమ్మల హరి, భాస్కర్, సుబ్బరామయ్య,కిరణ్, సహదేవ, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, శ్రీధర్, రెడ్డి శేఖర్, ప్రసాద్,వివేకానంద రెడ్డి, చలపతి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ రఘు, నాగమల్లయ్య నాయుడు,వేణు, టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తేనేటి విందులో పాల్గొన్న మండల అధ్యక్షుడు యనుముల మదన్ మోహన్



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ఆహ్వానం మేరకు చౌటపల్లి స్వగృహంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనుమల మాదనమోహన్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా భారీగా బాణసంచా పేలుస్తూ గజమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఇరువురు స్వగృహంలో మండలంలోని పలు ప్రజా సమస్యలపై చర్చించి, రానున్న రోజుల్లో లక్కిరెడ్డిపల్లి మండలాన్ని రాష్ట్ర రవాణా, యువజన & క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల కన్వీనర్ శంకరపు జయరాం, సిద్ధక వెంకట్రాంరెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ దేవానంద రెడ్డి, చేల్లు శ్రీనివాస్ యాదవ్, సుదీర్, రమ్య రాయల్, సహదేవ, కావలి ఆంజనేయులు, ధర్మరాజు,గురుస్వామి సోడి వెంకటేశ్వర యాదవ్, గంగయ్య, వివేకానంద రెడ్డి, ధర్మారెడ్డి, కొలిమి పకీరయ్య,రవి శంకర్ రాయల్,శంకర్, బాలే పెద్ద రెడ్డెయ్య యాదవ్, హేమంత్,రెడ్డిశేఖర్, బోస్ బాబు, బోనాల ధన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు

### - సీఐ టి.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు అని సీఐ టి. నరసింహులు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం కడప రోడ్డు నందు గల హనుమాన్ జంక్షన్ సమీపంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సీఐ.నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, చదువు వంటి నిర్మాణాత్మక



కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను కేవలం వినోదంగా కాకుండా ఐక్యత, సోదరభావం పెంపొందించే సందర్భంగా మలచుకోవాలని, క్రీడా పోటీలు స్నేహపూర్వక వాతావరణంలో, క్రీడాస్ఫూర్తితో జరగాలని కోరారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడల్లో పాల్గొనడమే ముఖ్యమని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో వివిధ గ్రామాలు, కాలనీలకు చెందిన జట్లు పాల్గొంటుండగా, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై. తిరుపాల్ నాయక్, పిఈటీ రాజశేఖర్, టోర్నమెంట్ కార్యనిర్వాహకులు జయరాములు, నారాయణ పసుపులేటి బాబు, అంజి, గంగయ్య, గణేష్, గంగిశెట్టి, గోసుల బాబు, వెంకటేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నది ప్రాంతాన్ని కలుషితం చేస్తే కఠిన చర్యలు

### - ఈఓ నాగభూషణం రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

నది ప్రాంతాన్ని కలుషితం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డి హెచ్చరించారు. శనివారం డంపింగ్ యార్డులో వేయాల్సిన చెత్తను పాపాగ్ని నదిలో వేస్తున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో ఆయన స్పందిస్తూ మాట్లాడారు. పంచాయతీ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయరాదని విజ్ఞప్తి చేశారు. అలాగే పంచాయతీ సిబ్బంది కూడా తమకు సూచించిన డంపింగ్ యార్డులో మాత్రమే చెత్తను వేయాలని ఆదేశించారు. వేంపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్లీన్, గ్రీన్ పంచాయతీకీ దోహద పడలన్నారు.

## పోరుమామిళ్లలో ఘనంగా బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి జన్మదిన వేడుకలు





ప్రజాభూమి పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రంగసముద్రం ఎంపీటీసీ కల్వకురి రమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టిన కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న టిడిపి నాయకులు భైరవ ప్రసాద్, పూర్ణామిళ మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెన్న రాయుడు, నడిపి వెంకటసుబ్బయ్య, సీతా వెంకటసుబ్బయ్య, కార్యకర్తలు. బద్వేల్ నియోజకవర్గపు టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పోరుమామిళ్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బెడ్లు, పండ్లు పంపిణీ చేసినారు. భారీ కేకు కట్ చేసిన తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు. పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్న పోరుమామిళ్ల, కాశి నాయన, కలసపాడు, బి. కోడూరు మండలాల తెలుగుదేశం నాయకులు శ్రీకాంత్, పాపయ్య, కరిముల్లా, నాయబ్, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాగి సాగులో మెళకువలు, తెగుళ్ల నివారణపై అవగాహన

### - పంట పెరుగుదల, మెరుగు పరిచేందుకు చర్యలు

### - కడప ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎన్.కృష?ప్రియ



ప్రజాభూమి, వేంపల్లె

రాగి పంట సాగులో మెళకువలు, తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని ముతుకూరు గ్రామంలో రాగి చిరుసంచులు ప్రయోగ క్షేత్రాన్ని కడప ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎన్. కృష్ణప్రియ సందర్శించారు. అనంతరం రాగి రకాల్లోని పిపిఆర్-1216, పిపిఆర్-1096 వాటిపై బయోమెట్రిక్ పారామితులను నమోదు చేశారు. అలాగే రాగి పంటలో అగ్గి తెగుళ్లనీ, ఆకు ముడత పురుగు ప్రభావాన్ని గుర్తించి, దీని నివారణకు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా పంట పెరుగుదలకు, మెరుగు పరిచేందుకు శాఖీయదశలో 19:19:19 నీటిలో కరిగే ఎరువును బూస్టర్ డోస్ గా పిచికారి చేయాలని, చిరుపొట్ట దశలో 13:0:45 పిచికారి చేయాలని రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శివ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చదువు, వృత్తి మార్గదర్శకంపై అవగాహన

### - ప్రిన్సిపాల్ నాగేంద్ర




ప్రజాభూమి, వేంపల్లె

చదువు, వృత్తి మార్గదర్శకంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర అన్నారు. శనివారం ఆ కళాశాలలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివిధ అంశా లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సౌత్ ఇండియా ప్రెసిడెంట్ జయవర్మ మాట్లాడుతూ చదువు పట్ల ప్రాధాన్యత, విలువ, మెళకువలను వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ పెరుగుదలలో ఏఐ కోర్సులకు ఎటువంటి ప్రాధాన్యత కల్పించాలో చక్కటి ఉదాహరణలతో అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాల పట్ల, వ్యక్తిగత బద్రతపై పలు జాగ్రత్తలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

### - ప్రిన్సిపాల్ నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించినట్లు స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర అన్నారు. శనివారం ఆ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త, కవి, రచయిత్రి అని కొనియాడారు. ఆమె మహిళా విద్య కోసం నిరంతరం కృషి చేశారన్నారు. అనంతరం డా.నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ కుల మత బేధాలు లేకుండా అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యకు పోరాటం చేశారన్నారు. 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి పాఠశాలని ఆమె ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాధవరావు, షఫివుద్దీన్, పిడి తేజేంద్ర, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### బాధితులకుసీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి,
తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్‌లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో చంద్రగిరి, పాకాల మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 41 లక్షల 26 వేల 711 రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్లారు.... తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున కోట శ్యామసుందర పురంలో మృతి చెందిన పసుపులేటి డిల్లమ్మ కుటుంబ సభ్యుడికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ.. 2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి మద్దాలి సర్వోత్తమ రెడ్డి ద్వారా తామంతా సభ్యులుగా ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే అంత్యక్రియల ఖర్చు కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తీగల.సురేష్ బాబు తూపిలి.రాధాక్రిష్ణారెడ్డి, మర్రి అనీల్, బండారు.క్రిష్ణయ్య, నందం మోహన్, ఆకురాతి.శ్రీనివాసులు ఉంటా నీలిమ తదితరులు పాల్గొన్నారు...

## కాట్రపల్లి ఎస్టీ కాలనీలో ఘటనపై బిజెపి నేతలు కోలా ఆనంద్, పీఎం శేఖర్ యాదవ్ ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



కేవీబీపురం మండలంలోని కాట్రపల్లి ఎస్టీ కాలనీలో సుమారు వందకు పైగా ఆవులు, ఎద్దులను అక్రమంగా వధించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారన్న సమాచారం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బిజెపి నాయకుడు పీఎం శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ గోవధ యత్నాలను తక్షణమే అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గోవులను అక్రమంగా తరలించి వధించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న సమాచారం వెలుగులోకి వచ్చిన వెంటనే, మండలంలోని బిజెపి నాయకులు, గోసంరక్షణకు కట్టుబడి ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలు అప్రమత్తమయ్యారని తెలిపారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకోవాలని కోరారు. గోవధకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలు చట్టవిరుద్ధమని, గోవులను రక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని శేఖర్ యాదవ్ అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావ ృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, దోషులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## హెల్మెట్ అవగాహన ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి
– తిరుపతి కలెక్టరేట్:



జాతీయ రహదారి భద్రత 37 వ మహోత్సవాల్లో భాగంగా శనివారం రవాణా శాఖ, పోలీస్ శాఖ వారి సమన్వయంతో తిరుపతి నగరంలో స్థానిక ఎస్వి ఆర్ట్స్ కాలేజీ నుండి మంగళం రోడ్డులో జిల్లా రవాణా శాఖా ధికారి కార్యాలయం వరకు శిరస్త్రాణాలను ధరించి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది. స్థానిక గరుడ బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు150 మంది కార్యాలయం వరకు హెల్మెట్ ధరించి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలతో అనేక రకాల ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా గరుడ బైక్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. స్థానిక తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ని ఒక మంచి



అవగాహన కార్యక్రమంలో అందరూ పాల్గొనటం శుభ పరిణామమని, వారందరూ కూడా నిత్యం హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. వాహనం నడపాలనితుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడాని శిరస్రాణాల వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నానని తెలియజేశారు. ట్రాఫిక్ సిఐ సంజీవ్ కుమార్ మాట్లాడుతూని వాహనాలను నడిపేటప్పుడుని లేన్ క్రమశిక్షణ పాటించాలనిని తద్వారా ట్రాఫిక్ అంతరాయం ఉండదని తెలిపారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులుని శ్రీనివాసరావు, మోహన్ కుమార్, అతికానాజ్, ఆంజనేయ ప్రసాద్, ప్రసాద్ వర్మ , గరుడ బైక్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయికిరణ్, సెక్రెటరీ ఢిల్లీ బాబు పాల్గొన్నారు.

# పేదల భూములు పేదలకే చెందాలి

## గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి – కోట




నెల్లూరు జిల్లా కోట మండల తహశీల్దార్ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం రైతులకు భూహక్కులు పాసు పుస్తకాలు పంపిణీ చేసేందుకు గూడూరు శాసనసభ్యులు పాశిం.సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..గత వైసీపీ ప్రభుత్వం వికృత చేష్టలు వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతులకు వారి భూములకు సంబంధించిన హక్కు దారు పాసు పుస్తకాలు జగన్ మోహన్ రెడ్డి ఫోటోలతో ముద్రించి ఇవ్వడం సబబు కాదని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల ఇబ్బందులు గుర్తించిన కూటమి పెద్దలు రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ రాజ ముద్రతో కూడిన పొలం పాసు పుస్తకాలు ముద్రించి ఇవ్వడం ఎంతో గర్వకారణం అని అన్నారు. వైసీపీ నాయకుల ఒత్తిళ్ల కారణంగా గత ప్రభుత్వంలో రెవెన్యూ అధికారుల చేతివాటంతో కోట మండలంలోని వేల ఎకరాలు భూముల రికార్డులు తారుమారు చేసి భూస్వాముల కబంధ హస్తాల్లో ఉన్నట్టు గుర్తించామని అలాంటి పేదల భూములు గుర్తించి నిజమైన అర్హులకు చెందేవిధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను కోరారు. చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడిన అధికారులను గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదల భూములను భూస్వాముల కబంధ హస్తాల్లో నుండి విడిపించి పేద వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రీ సర్వే జరిగిన నెల్లూరుపల్లి రెవెన్యూ లోని రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పలగాటి. భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్, తిరుపతి పార్లమెంట్ రైతు విభాగ కార్యనిర్వహక కార్యదర్శి నెల్లూరు.మోహన్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, బిల్లు.చెంచు రామయ్య, కోట ఎంపీటీసీలు షంషుద్దీన్, దారా.సురేష్, కొత్తపాలెం ఎంపీటీసీ నారాయణ, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణపట్నం. చంద్రశేఖర్, మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి, పల్లెమల్లు.వెంకటకృష్ణారెడ్డి, తహశీల్దార్ జె.జె.రావు, ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## శీతాకాల పార్లమెంటు సమావేశాలకు 94 శాతం హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

- ఏడు డిబేట్స్‌లో పాల్గొని,122 ప్రశ్నలకు, సమాధానాలను రాబట్టిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసిన చిత్తూరు ఎంపీ
- ప్రసాదరావు కృషిని కొనియాడుతున్న చిత్తూరు పార్లమెంటు ప్రజలు



ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు బ్యూరో న్యూఢిల్లీలో మొన్న జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాలకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు 94 శాతం హాజరైయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసారు.ఏడు డిబేట్స్లో పాల్గొని,122 ప్రశ్నలకు, సమాధానాలను రాబట్టారు. ముఖ్యంగా హెల్త్ సెక్యూరిటీ, సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025, రైల్వే శాఖ కింద గ్రాంట్ నెంబర్ 80కి డిమాండ్, కేంద్ర బడ్జెట్ 2025- 26, బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు 2024 పై లోక్ సభలో జరిగిన చర్చలో పాల్గొని ,ఆయా శాఖలకు సంబంధించిన మంత్రుల నుంచి సమాధానాలతో పాటు ఫలితాలను రాబట్టారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.అలాగే ఎన్ హెచ్ ఎం కింద మెటర్ని టీ యూనిట్స్ అప్ డేట్స్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్. పథకం అమలు, జిల్లా సెషన్స్ కోర్టులు ఏర్పాటు, పిఎంఎస్‌వై కింద మెగా ఫుడ్ పార్క్స్, హొటల్ వయో అభ్యుదయ యోజన కింద వచ్చిన నిధులు ఆంధ్రప్రదేశ్ కు ఏ మేరకు మంజూరయ్యాయో అన్న అంశాలకు సంబంధించిన ప్రశ్నలు వేసిన చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ. కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందనతో పాటు ప్రతి అంశానికి లిఖితపూర్వకంగా సమాధానాలు కూడా రాబట్టారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ హక్కులు. ప్రజా ప్రయోజనాల సాధన కోసం లోక్సభలో తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృషిని, చిత్తూరు పార్లమెంటు ప్రజలు కొనియాడుతున్నారు.

## స్త్రీ విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా

### ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే



ప్రజాభూమి ప్రతినిధి – కోట



స్త్రీ విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయులు డి.కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కోట మండలం కోటలోని ఏవికేఆర్ ఉన్నత పాఠశాల నందు హెచ్ఎం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో ఇంగ్లీష్ సీనియర్ ఉపాధ్యాయిని రమాదేవికి శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణమని కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అని భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు మూఢనమ్మకాలను నిర్మూలన రూపుమాపటం, వితంతు పునర్వివాహం కోసం శ్రమించారని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు...

## శెట్టిపల్లి భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి

ప్రజాభూమి – తిరుపతి ప్రత్యేక ప్రతినిధి



తిరుపతి జిల్లా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి శెట్టిపల్లి పరిధిలోని భూములను మరియు అభివృద్ధి పనులకు ప్రతిపాదించిన ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా తిరుపతి పరిసర ప్రాంతాలను మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. శెట్టిపల్లి ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ, విశాలమైన రహదారులు మరియు పచ్చదనానికి పెద్దపీట వేస్తాం అని తెలిపారు. ఇక్కడ నివసించే ప్రజలకు మెరుగైన ప్రమాణాలు కల్పించేందుకు తుడా నిరంతరం కృషి చేస్తుంది. శెట్టిపల్లి ప్రాంతం అభివృద్ధి అత్యంత కీలకమని ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పన కు ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రోడ్ల నిర్మాణం, నీటి సరఫరా, సుందరీకరణ, విద్యుత్ సరఫరా, పార్కులు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి తుడా ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. ప్రభుత్వ మరియు తుడా భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అనధికారిక లేఅవుట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతకముందు అక్కడికి చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డిని శెట్టిపల్లి రైతులు, నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి తుడా అధికారులు, సర్వేయర్లు, ఇంజనీర్లు మరియు రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు...



## ఫ్లెమింగో ఫెస్టివల్ దృష్ట్యా ముస్సోరి శిక్షణ కార్యక్రమం


ప్రజాభూమి ప్రతినిధి
– తిరుపతి కలెక్టరేట్:



జిల్లా లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ దృష్ట్యా ఈ నెల 5 నుండి 30 తేది వరకు ముస్సోరి లో జరగనున్న ఎం సి టి పి శిక్షణా తరగతులను రద్దుపరచుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐ ఏ ఎస్ అధికారులకు జనవరి 05 నుండి 30 తేది వరకు ముస్సోరి నందు జరగనున్న శిక్షణా తరగతుల కు హాజరుకావలసి ఉన్నదని, జిల్లాలో జనవరి 10, 11 తేదీలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లు, నిర్వహణ మరియు గౌ, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల పర్యటన కారణంగా శిక్షణా తరగతులను రద్దు పరచుకున్నానని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ ఆగస్తీశ్వర స్వామి ఆలయంలో వేడుకగా ఆరుద్ర నక్షత్ర పూజలు

నిప్రజాభూమి ప్రతినిధి
నారాయణవనం




తిరుపతి జిల్లా, నారాయణవనం మండలం, సముదాయం గ్రామంలో వెలసిన శైవక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ మరకతవల్లి సమేత ఆగస్తీశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని అర్చకులు శివగామి సమేత నటరాజ స్వామి వారికి ఆరుద్రాభిషేకం నిర్వహించి భక్తులకు ఆరుద్ర దర్శనం కల్పించారు.రాత్రి రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు శివగామి సమేత నటరాజ స్వామి వారికి పాలు, పెరుగు, నెయ్యి, కొబ్బరినీళ్లు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు.అనంతరం వివిధ పుష్పాలతో సూమనో హారంగా అలంకరించి ఉదయం5 గంటల నుండి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రం ఒకేరోజు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు,అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్,ఆలయ అర్చకులు రమేష్ గురుకుల్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీలో యోగా చికిత్స అనేది అత్యుత్తమమైన కలయికనిస్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్

## స్విమ్స్ కాలేజీ అఫ్ ఫిజియోథెరపి ఆధ్వర్యంలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి




శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ కాలేజీ అఫ్ ఫిజియోథెరపి ఆధ్వర్యంలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం సీఎం. ఈ శనివారం స్విమ్స్ ఓ.పి.డి. బ్లాక్ లోని పద్మావతి ఆడిటోరియం నందు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్, స్పీకర్ అమృతదర్శనం, ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ స్పిర్చువల్ స్టడీస్ ఐ.సి.ఎస్.ఎస్ కోయంబత్తూర్, తమిళనాడు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అమరావతి, కాలేజి ఆఫ్ ఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డా.కె. మాధవి, బయోఇన్ఫర్మాటిక్స్ విభాగాధిపతి డా.ఉమమాహేశ్వరి, ఫిజియోథెరపి కాలేజి అసోసియేట్ ప్రొ.డా.శ్రీకుమారి, అసిస్టెంట్ ప్రొ. డా.శాంతి, అసిస్టెంట్ ప్రొ.డా.సెంథిల్ కుమార్, ట్యూటర్స్ డా.సురేష్ కుమార్, డా.కవిత, డా. కామేశ్వరి, డా.రాఘవరెడ్డి సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ..శ్వాస నియంత్రణ ద్వారా శరీరాన్ని సమతుల్యం చేసకోవచ్చునని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం అంటే యోగా



ధ్యానం, ప్రాణాయామం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గించవచ్చునని మరియు మైండ్ ఫుల్ నెస్ పెరుగుతుందని తెలియజేశారు. ఫిజియోథెరపీలో యోగా చికిత్స అనేది అత్యుత్తమైన కలయికగా అభివర్ణించారు. స్పీకర్ అమృతదర్శనం, ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ స్పిర్చువల్ స్టడీస్ ఐ.సి.ఎస్.ఎస్ కోయంబత్తూర్, తమిళనాడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమరావతి మాట్లాడుతూ.. శారీరక ఆరోగ్యం కోసం ఫిజియోథెరపీ శాక్ష్మయ పద్ధతుల్లో కండరాల బలాన్ని కీళ్ల కదలికను మెరుగుపరుస్తుందని యోగా శరీర సంతులనం, ఫిజియోథెరపీతో కలిపి ఇది పేషెంట్ మోటివేషన్ మరియు పాజిటివ్ రికవరీకి దోహదం చేస్తుందని తెలియజేశారు. ఫిజియోథెరపీ వ్యాయామాలు నొప్పి తగ్గించడంలో సహాయపడతాయని, యోగా శరీర అవగాహన పెంచి నొప్పి సహనాన్ని మెరుగుపరుస్తుందని తెలియజేశారు. ఫిజియోథెరపీ గాయాల తర్వాత కదలికలను తిరిగి సాధారణం చేస్తుందనే అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కాలేజి ఆఫ్ ఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డా.కె.మాధవి మాట్లాడుతూ..విద్యార్థులందరూ మానసిక, శారీరక దృఢత్వం పొందాలంటే యోగా, మెడిటేషన్ వంటివి అలవరుచుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులందరీ చేత యోగాను చేయించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ అతిధిగా విచ్చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమరావతి ని శాలువతో సన్మానించి మెమెంటోను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ సభ్యులుగా డా.యం.సురేష్ కుమార్, డా.యన్.కవిత వ్యవహరించారు...

# ఆలయాల భద్రత పై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు ఎంపీ.గురుమూర్తి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన అధికారులను వేధించడం, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తుల పై బురద జల్లడం పరమావధిగా మారిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి విమర్శించారు. టీటీడీ పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని పేర్కొంటూ..దీనికి అనేక ప్రత్యక్ష నిదర్శనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. గత వైకుంఠ ఏకాదశి సందర్భంగా జరిగిన దురదృష్టకర ఘటనలో కొంత మంది భక్తులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఎంక్వయిరీ కమిషన్ ఏర్పాటు చేసినప్పటికీ ఏడాది గడిచినా ఇప్పటి వరకు ఆ నివేదిక వెలువడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. తిరుమల, తిరుపతిలో వరుసగా భద్రతా లోపాలు చోటు చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తమ పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వానికి ఈ భద్రతా లోపాల పై లేఖలు రాశారని దానికి ప్రతిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ..మా లేఖకు వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని తెలిపారు.నిఆలయాల భద్రత పై ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శనమని ఎంపీ గురుమూర్తి అన్నారు. ఆలయాల పరిపాలనను పూర్తిగా గాలికి వదిలేయడం వల్లనే నిన్న అర్ధరాత్రి సమయంలో మద్యం మత్తులో ఉన్న వ్యక్తి గోవిందరాజ స్వామి ఆలయంలోని నడిమి గోపురం ఎక్కి, పవిత్రమైన కలశాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడం, నకిలీ మద్యం విక్రయాలు జరగడం వల్ల ప్రజలు తాగి ఏం చేస్తున్నారో వారికే అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు కారణమైన వారందరి పై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే పటిష్ట చర్యలు చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తిరుపతి ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు...

# తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖని సంధర్శించిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ కే పద్మావతి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డాక్టర్ కే పద్మావతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయను తిరుపతిని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లో జిల్లా ప్రగతిని గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ ని నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎఫ్ ఆర్ ఎస్ ప్రగతిని నేరుగా పోర్టల్ నందు కంప్యూటర్లో చూసి సంతృప్తిని వ్యక్తపరిచినారు. ఐ వి ఆర్ ఎస్ నందు సేవల ఫీడ్బ్యాక్ నమోదు కార్యక్రమం పూర్తిస్థాయిలో లక్ష్యం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించినారు.ని తదుపరి ఐ హెచ్ ఐ పి పోర్టల్ నందు నమోదవుతున్న వివరములను ప్రతిరోజు ఉదయము, సాయంత్రము తప్పనిసరిగా చూడవలసిందని ఏవైనా జ్వరం కు సంబంధించిన కేసులు నమోదైనప్పుడు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా తెలియజేసినారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులందరూ తమ పరిధిలోని అన్ని హాస్టల్స్ ను నెలకు రెండుసార్లు సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, పరిసరాల శుభ్రత మరియు రక్షిత త్రాగునీటి సరఫరా, క్లోరినేషన్ విధానాన్ని పరిశీలించవలసిందిగా తెలియజేసినారు. అదేవిధంగా మాతృ మరణాలు మరియు శిశు మరణాలపై ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నమోదైన గర్భవతులలో తక్కువ హిమోగ్లోబిన్ శాతం ఉన్న గర్భవతులకు వెంటనే చికిత్స అందించే విధంగా ప్రణాళిక చేపట్టాలని రక్తహీనతను తగ్గించాలంటే ఆడపిల్లలకు కిశోర బాలికల దశ నుంచి తగిన మోతాదులో ఐరన్ మాత్రలు ఇవ్వవలెనని తెలియజేసినారు.ని తదుపరి ఎల్సిడిసి, కార్యక్రమము అమలు అవుతున్న విధానాన్ని డాక్టర్ శైలజ అడిగి తెలుసుకున్నారు.ని తదుపరి జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్లు అందరికీ నోపెన్ – నో పేపర్ (ఈ ఆఫీస్ ) విధానాన్ని పూర్తిగా అమలు చేయాలని ప్రతి ప్రోగ్రాం ఆఫీసర్ తన పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించినప్పుడు ఈ ఆఫీస్ ద్వారా అన్ని కార్యక్రమాలు పర్యవేక్షించవలసినదిగా తెలియజేసినారు. జిల్లా ప్రగతిని పూర్తిగా పర్యవేక్షించిన తర్వాత ఆమె సంతృప్తిని వ్యక్తపరిచినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు .

# ఘనంగా వన్ని రెడ్డి నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్



2026 నూతన సంవత్సర పురస్కరించుకుని వన్నె రెడ్డి సేవా సంక్షేమం ఆధ్వర్యంలో శనివారం పొన్నాలమ్మ గుడి ఆవరణలో వన్నె రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రష్ హాస్పిటల్ అధినేత శాసన మండలి సభ్యులు డాక్టర్.సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు. ముందుగా గ్రామ దేవత అయిన పొన్నాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పాటి పంటలు సమృద్ధిగా పండి రైతుల కు మంచి లాభాలు రావాలని తెలిపారు బీసీలు ఆర్థికంగా బలపడాలంటే రాజకీయాల్లోనూ చదువుల్లోనూ ముందుండాలని అన్నిటికంటే ముఖ్యంగా ఐక్యమత్యంగా ఉండాలని పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ అధ్యక్షులు వడ్లతంగల్.బాలాజీ ప్రసాద్ రెడ్డి వన్ని రెడ్డి పెద్దలు రత్నం రెడ్డి, బుజ్జి రెడ్డి, కిట్టు, మేస్త్ర పెరుమాళ్ రెడ్డి, టౌన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ పూదురు.శరత్ బాబు రెడ్డి, తలపా.దామోదర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, మధు రెడ్డి, భరత్ రెడ్డి, ముని కృష్ణారెడ్డి, జీవీకే రెడ్డి, సుధాకర్ రెడ్డి, ముని రెడ్డి, దొరబాబు, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవశీర నందు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి మాట్లాడుతూ..175 ఏళ్ల క్రితం సమాజానికి ఎదురు నిలిచి వారు వేసిన పునాది మీదే నేటి మన క్ష్మ విద్య, మహిళాభ్యుదయం వేళ్ళూనుకున్నాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బంది సుహాసిని ని దృశ్యాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. మహిళా ఉపాధ్యాయురాలు సుహాసిని మాట్లాడుతూ..నాడు మా కుటుంబ సభ్యులు నా విద్యకు ప్రోత్సాహం అందించక పోయిన మా నాన్న స్ఫూర్తి మరియు సావిత్రిబాయి పూలే ఆదర్శవంతమైన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేను ఈనాడు ఉపాధ్యాయురాలుగా మీకు సేవలు అందిస్తున్నానని గర్వపడుతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారావు, సుబ్రహ్మణ్యం, ఆయా వీరమ్మ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# ఆరూరు పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

## హిందీ టీచర్ చలపతి ఆధ్వర్యంలో మహిళా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



మహిళా విద్యకు మార్గదర్శకురాలైన జ్యోతి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఆరూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఇంచార్జ్ హెడ్మాస్టర్ జడ చలపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు మైదిలి, అన్నపూర్ణ, అనురాధలను ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో వీరి అంకితభావం, కృషి, సేవలను గుర్తిస్తూ పూలమాలలు వేసి, అభినందనలు అందజేశారు.ఉపాధ్యాయులు చలపతి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను విద్యార్థులకు వివరిస్తూ, ఆమె మహిళా విద్యకు చేసిన పోరాటం, సమాజంలో మార్పు తీసుకువచ్చిన కృషి గురించి వివరించారు. విద్యార్థులు కూడా సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, విద్య ద్వారా సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

# స్విమ్స్కు రూ.1,07,000/- లక్ష ఏడువేల రూపాయల విలువ చేసే 10 వీల్ చైర్స్ విరాళం




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆసుపత్రికి శనివారం ఫౌండర్ సృజన్ సాఫ్ టెక్ తిరుపతి వారు పి.లక్షినారాయణ, యం. శిరీష 10 వీల్ చైర్స్ ను స్విమ్స్ పాత డైరెక్టర్ కార్యాలయ ఆవరణలో స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ కి అందజేశారని మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. అనంతరం విరాళం అందించిన ఫౌండర్ సృజన్ సాఫ్ టెక్ తిరుపతి వారు పి.లక్షీనారాయణ మాట్లాడుతూ..మా తల్లిదండ్రులు పాదిలేటి.రామక్రిష్ణ రెడ్డి, పాదిలేటి లీలావతి జ్ఞాపకారం స్విమ్స్ హాస్పిటల్ కు పేషెంట్ల సహాయార్థం కొరకు రూ.1,07,000/-లక్ష ఏడు వేల రూపాయల విలువ గల 10 వీల్ చైర్స్ విరాళంగా ఇచ్చానని తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ..పి.లక్ష్మీనారాయణ, యం.శిరీష మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ వీల్చైర్స్ ను పేషెంట్ల సౌకర్యార్థం వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. రామ్, ఆర్.యం.ఒ డా. కె.వి.కోటిరెడ్డి, డాక్టర్. భార్గవ్, ఆర్.యం.ఓ.డాక్టర్ సతీష్, అసిస్టెంట్ డైరెక్టర్ పి.ఆర్ వి. రాజశేఖర్, నర్సింగ్ సూపరింటెండెంట్ సునీత, యం. ఎస్.డబ్ల్యూ.ప్రసాద్, తదితర సిబ్బంది పాల్గొన్నారు...

# శ్రీ సొరకాయలతాత స్వామి ఆలయంలో వేడుకగా పౌర్ణమి పూజలు

ప్రజాభూమి ప్రతినిధినిారాయణవనం



మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ఆవదూత శ్రీ సొరకాయలతాత స్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి పూజలు వేడుక నిర్వహించారు. ఉదయం నిత్య పూజా కార్యక్రమాల అనంతరం శ్రీ సొరకాయలతాత స్వామివారికి పాలు పెరుగు నెయ్యి సుగంధద్రవ్యాలతో అభిషేకం అభిషేకం చేశారు. అనంతరం వివిధ పుష్పాలతో సుమనహారంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.భక్తులు తమిళనాడు, ఆంధ్ర వివిధ ప్రాంతాల నుండి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు, అర్చకులు శరవణ, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళు లార్పించిన కిషోర్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు




ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ సోదరుడు సత్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం కన్నుమూశారు.సమాచారం తెలుసుకున్న చిట్టమూరు టీ డి పి మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, పి ఏ సి ఏ చైర్మన్ గుండుబోయిన కస్తూరయ్య పార్టీ నాయకులు కొండేపాటి సత్యనారాయణ చౌదరి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కొండేపాటి గంగా ప్రసాద్ తోపాటు సత్యనారాయణ చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# పుత్తూరు సిద్ధార్థలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధినిారాయణవనం



పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యాసంస్థల చైర్మన్ కొండూరు అశోక్ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం విద్యార్థులు అధ్యాపకులు కలిసి సాంప్రదాయ వస్త్రధారణతో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు అధ్యాపకులు ఉదయం 9 గంటలకు భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. అనంతరం పొంగళ్ళు పెట్టి దేవునికి నైవేద్యం సమర్పించారు. తర్వాత కళాశాల ఆవరణలో ముగ్గులు పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ, తృతీయ, పోటీలలో గెలుపొందిన వారికి షీల్డు లు బహుకరించారు. గాలిపటాలు



ఎగురవేసి బెలూన్లకు అశోక రాజు పేర్లతో ఉన్న వాటిని ఎగురవేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం కళాశాల ఆడిటోరియంలో పాటల పోటీలు, డైలాగ్ డెలివరీ డ్యాన్స్ ప్రోగ్రామ్ లతో శ్రోతులను ఆలరించారు. విద్యార్థులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ మెసేజ్ ను తెలియజేస్తూ చైర్మన్ అశోక్ రాజు కి వివిధ భాషలలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ జనార్ధన్ రాజు, రమేష్, హెచ్ ఓడి లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో మీ భూమి - మీ హక్కు కార్యక్రమం

**- ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ : ఇంచార్జి జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ ఎన్. మౌర్య**

**- రైతుకి తన ఆస్తిపై తనకు హక్కు కలిగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీ భూమి మీ హక్కు రాజముద్రత తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు జారీ: చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని**

**- రాజ ముద్రతతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు: డిఆర్ఓ నరసింహులు**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కులకు సంపూర్ణ భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకములను పంపిణీ చేయడం జరిగిందని ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య తెలిపారు. చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామంలో వున్న రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ కార్యక్రమంను స్థానిక చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్ తో కలసి ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ కమీషనర్ ఎన్. మౌర్య "మీ భూమి – మీ హక్కు" పట్టాదారు పాసు పుస్తకముల కార్యక్రమంను శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిశీరలో నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 23 మండలాలలో 217 గ్రామాలలో 26 212 మంది రైతులకు మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా.. రాజముద్రత తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా నేడు చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామానికి చెందిన రైతులకు మొత్తం 113 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకములు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు వారి భూమిపై చట్టబద్ధమైన, స్పష్టమైన హక్కులు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. కొత్త పాసు పుస్తకముల ద్వారా భూమి సర్వే నంబర్లు, విస్తీర్ణం, యజమాని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయడం జరిగిందని, దీంతో భూ వివాదాలకు ఎటువంటి ఆటంకాలు ఉండవని తెలిపారు. పాసు పుస్తకంలో తప్పులు ఉన్నచో రైతులు తిరిగి దరఖాస్తు లేదా రీ సర్వేకి పెట్టుకోవచ్చని తెలియజేశారు. రైతులు అందుబాటులో లేకుండా వారి సమీప బంధువుల ద్వారా కూడా పాసు పుస్తకములు పంపిణీ చేసేలా చూస్తామని తెలిపారు. భూ రికార్డుల డిజిటలైజేషన్ ద్వారా రైతులకు బ్యాంకు రుణాలు, పంట బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందుతాయని తెలిపారు. ఏవైనా పొరపాట్లు ఉంటే సంబంధిత రెవెన్యూ కార్యాలయాల్లో సవరణ చేయించుకోవాలని రైతులకు సూచించారు.



చంద్రగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో భూ సంబంధిత సమస్యల వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారంగా "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. చంద్రగిరి మండలంలోని నరసింగాపురం గ్రామంలో రీ సర్వే పూర్తి చేసిన 113 మందికి రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రీ సర్వే ద్వారా భూ వివాదాలు తొలగిపోతాయని రైతులకు తమ భూమిపై పూర్తి హక్కులు లభిస్తాయి అని అన్నారు. రీ సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగినదని రైతులు తమ భూముల వివరాలు క్షేత్రస్థాయిలో సరి చూసుకోవాలని తెలిపారు. డిఆర్ఓ మాట్లాడుతూ గత ప్రభుత్వము జారీ చేసిన పాత పుస్తకం స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ఈరోజు చంద్రగిరి నియోజకవర్గం నరసింగాపురం గ్రామ రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు యొక్క పాసు పుస్తకంలో వారి యొక్క సర్వే నెంబర్లు పేర్లు అన్ని కూడా క్షుణ్ణంగా ప్రింట్ చేసి ముద్రించడం జరిగిందని తెలిపారు. రీ సర్వే, పాసు పుస్తకంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఎమ్మార్వో , విఆర్వో దృష్టికి రైతులు తీసుకు వెళ్ళొచ్చని తెలిపారు. పై స్థాయి నుంచి క్రింది స్థాయి వరకు సులభతర స్థాయిలో రెవెన్యూ సేవలు రైతులకు అందుబాటులో ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ , ఎమ్మెల్యే, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ రైతులకు పట్టాదారు పాసు పుస్తకములు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ. రామ్మోహన్, చంద్రగిరి తహసీల్దార్ శివరాం సుబ్బయ్య, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహబూబ్ బాషా సతీమణి షేక్ షమీనీ పరామర్శించిన - మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు షేక్.మహబూబ్ బాషా సతీమణి షేక్.షమీ ఇటీవల అనారోగ్యం నుండి కోల్కొని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కావున నేడు వారిని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, గోర, ఫజల్, గఫూర్, షబ్బీర్, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ బుల్లెట్ జైశ్యామ్ రాయల్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ మున్నా రాయల్, లక్కమ్మనేని కృష్ణ, అబ్బు, సమీర్, సల్మాన్, ఆబిద్, సద్దాం, రఫీ, అక్బర్, మస్తాన్, బషీర్, షాజహాన్, బావాజీ తదితరులు పాల్గొన్నారు...

## ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలో ప్రతిభ చాటుకున్న బాలచంద్ర మెమోరియల్ ట్రస్ట్ హై స్కూల్



నేటి పిల్లలే రేపటి భవిష్యత్తు పుస్తకాలు చదవడం వలన పెద్దల పట్ల గౌరవం దేశం పట్ల దేశభక్తి నిని ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నేర విభాగం బాలచంద్ర మెమోరియల్ ట్రస్ట్ హై స్కూల్ లో నిర్వహించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనను ఘనంగా నిర్వహించిన స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణమూర్తి నాయుడు. తిరుపతి రూరల్ మంగళం పరిధిలోని బాలచంద్ర మెమోరియల్ ట్రస్ట్ హై స్కూల్లో నిర్వహించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలో పెద్ద ఎత్తున స్కూల్ పిల్లలు పాల్గొని వాళ్ల ప్రతిభను కాటన్ క్రాఫ్ట్ రూపంలో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ కరస్పాండెంట్ ప్రియా మేడం పిల్లలను ఉద్దేశిస్తూ నేటి పిల్లలు రేపటి భవిష్యత్తుకు పునాది లాంటి వాళ్ళు, చిన్నతనం నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవడంతో పిల్లలకు ఆత్మ విశ్వాసం, పెద్దల పట్ల గౌరవం దేశం పట్ల భక్తి భావం వంటి వంటి మంచి అలవాట్లు వస్తాయని తెలిపారు. స్కూల్ టీచర్ చంద్రకళ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పిల్లలలో ఆత్మస్థైర్యాన్ని నింపవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, పిల్లల తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## టీడీపీ నాయకునికి అండగా ఎమ్మెల్యే భాను ప్రకాష్

ప్రజా భూమి ప్రతినిధి – నగరి



అనారోగ్యం తో ఉన్న టీడీపీ నాయకునికి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆర్థిక సాయం అందించారు. శనివారంనినగరి రూరల్ తెరణి లో టిడిపి సీనియర్ నాయకులు నటరాజ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకుని ఎమ్మెల్యే వారి స్వగృహానికి వెళ్లి ఆయనను నిపరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్నిఆర్థిక సాయం అందించారు.

## రేపు మహాధర్నా

ప్రజాభూమిప్రతినిధి – నగరి

కలుషిత రసాయన రంగునీటికి వ్యతిరేకంగా నగరి పర్యావరణ పరిరక్షణ సేవాసమితి, లయన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, ఏఐఎంజెఎఫ్ జస్టిస్ ఫోరం ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటనలో వారు పేర్కొన్నారు. విషపూరిత రసాన రంగునీరు కాల్వలలోకి రాకూడదు డైయింగ్ యూనిట్లన్నీ త్వరగా ఊరిబయటకు తరలించాలి అనే అంశంపై పోరాడనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

## మహాత్మ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల.సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నియోజకవర్గ బి.సి. విభాగం అధ్యక్షులు మేకల.దొరై రాజు, నియోజకవర్గ బి.సి. విభాగం ప్రధాన కార్యదర్శి మద్దు. మునిరాజ యాదవ్, మరియు పట్టణ బి.సి. విభాగం అధ్యక్షులు పి.శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా బి.సి. విభాగం నేతలు మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే ఒక వ్యక్తి కాదని ఒక విప్లవం అని ఆనాడు బి.సి.లు ఆర్థికంగా.. రాజకీయంగా..సామాజికంగా..అనగద్రొక్కబడి ఉండేవారని వారిని చైతన్య పరిచి ముందుకు తీసుకురావాలని ఆ దంపతులు మహాత్మా జ్యోతిరావు పూలే – సావిత్రి బాయి పూలే గ్రామ గ్రామాన తిరిగి బి.సి.లకు విద్యాను అందించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది సమాజంలో వారిని ముందుకు నడిపే క్రమంలో సావిత్రిబాయి ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్నారు. సావిత్రి బాయి పూలే మీద నిప్పులు పోసేవారని రాళ్ళతో కొట్టేవారని అనేక రకాలుగా అవమానించే వారని అయినా కూడా బి.సి.ల అభ్యున్నతి కోసం కృషి చేసినారని కొనియాడారు. స్వర్గీయ నందమూరి.తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి బి.సి.లను రాజకీయంగా.. సామాజికంగా ముందుకు నడిపారు. స్థానిక సంస్థలలో బి.సి.లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి బి.సి.లను రాజకీయంగా.. ప్రోత్సహించారు. ఆ తర్వాత వచ్చిన నారా చంద్రబాబు నాయుడు పాలనలో బి.సి.లను అక్కున చేర్చుకొని బి.సి.లను అభివృద్ధి చేశారు. బి.సిలకు కార్పొరేషన్ లోన్లు ఏర్పాటు చేసి వారికి ఫైనాన్స్‌లు ద్వారా లోన్లు ఏర్పాటు చేసి వారిని రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా కూడా అభివృద్ధి చేశారు. ప్రస్తుతం బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో కూడా బి.సి.లకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి బి.సి.లను ముందుండి నడిపారు. వారసులైన ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కూడా బి.సి.లను అక్కున చేర్చుకొని వారికి రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించి ఆర్థికంగా.. కూడా ముందుకు నడిపిస్తున్నారు. మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతి..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామేష్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు, జి.విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి పేట.బాలాజీ రెడ్డ, రాష్ట్ర తెలుగు యువత మీడియా కో – ఆర్డినేటర్ నికే.వి. ప్రతాప్ రెడ్డి, టౌన్ మైనారిటీ సెల్ షేక్.షరీఫ్ భాష, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్. సుబ్రమణ్యం, బుజ్జి, పార్లమెంట్ బి.సి. విభాగం కార్యదర్శి ఎం.ఎస్. రెడ్డి, రూరల్ బి.సి. విభాగం అధ్యక్షులు, ఈశ్వర్ రెడ్డి, టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఏ.మురళి, రాంబాబు, ఆర్ముగం, 9వ వార్డు ఇంచార్జి ఆర్.టి.సి రామచంద్రయ్య, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ గంగి రెడ్డి, డైరెక్టర్ షఫీ, యూనిట్ ఇంచార్జ వై. బతయ్య యాదవ్, యూ.రజినీ కాంత్, సుజిత్ రెడ్డి, సాయి నాయుడు, మునిమోహన్, లోకేష్, శంకర్ రెడ్డి, జయచిత్రం, ప్రతాప్, దామోదరం, జి. రమేష్, బషీర్, మిరాజ్, ముజీబ్, లోకేష్, కే. సుబ్రమణ్యం, బాలయ్య, బాలు, ఖాదర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు...

# అభ్యుదయానికి పర్యాయ పదాలుగా పూలే దంపతులు : మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు

### -బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

సామాజికంగా వ్యతిరేకత ఎదురైనా.. ఉపాధ్యాయ వృత్తిని సమాజ మార్పునకు శక్తివంతమైన సాధనంగా మలచుకొని ఎన్నో అవమానాలు ఎదుర్కొని బాలికల విద్య కోసం ధైర్యంగా ముందుకు సాగిన పూలే దంపతులు అభ్యుదయానికి నిజమైన పర్యాయ పదాలుగా చరిత్రలో చిరస్మరణీయమైన స్థానాన్ని పొందారని వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మరియు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక పూసల వీధి కూడలిలో ఆమె చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. సావిత్రీ బాయి పూలే మన దేశ మొట్టమొదటి మహిళా టీచర్ అని క్ష్మ విద్య మరియు వారి హక్కుల సాధన కోసం జీవితాంతం కృషిచేసిన గొప్ప మహిళా భ్యుదయవాది అని కొనియాడారు.నిసావిత్రిబాయి తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో విద్యాభ్యాసం ప్రారంభించారన్నారు. ఆమె స్వయంగా చదువుకొని తర్వాత ఇతర బాలికలకు విద్య అందించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. 1848వ సంవత్సరం పూణేలో తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ఆమె జీవితంలో ఒక గొప్ప మైలురాయిగా నిలిచిందని ఇది భారత దేశంలో మహిళా విద్యకు బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. మహిళా విద్యతో పాటు కుల వివక్ష, బాల్య వివాహాలు, సతీ సహగమనం వంటి సామాజిక దురాచారాల పై పోరాడి, వితంతువులకు పునర్వివాహం కోసం ఉద్యమించి గర్భవతి వితంతువులకు ఆశ్రయం కల్పించేందుకు ఆశ్రమాలు స్థాపించారని తెలిపారు. దళితులు, అణగారిన వర్గాల పిల్లలకు విద్యను అందించడంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపించారని కొనియాడారు. 1897లో ప్లేగు వ్యాధి వ్యాప్తి సమయంలో బాధితులకు సేవ చేస్తూ ఆమె ప్రాణాలు కోల్పోయి, సేవే జీవితం అనే ఆమె ఆదర్శం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని గుర్తు చేశారు.




సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు, సామాజిక సమానత్వానికి అంకితమైన మహానుభావురాలు అని శ్లాఘించారు. నేటి మహిళా ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శి అని సావిత్రి బాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్లు షేక్ మహబూబ్ బాషా, డా.నివేదిత జాదవ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం, మణి, జనార్ధన్ రెడ్డి, సంజాకుల.మురళీకృష్ణ, గంగనపల్లి.రమేష్, భూపాల్, చందు, కృష్ణమూర్తి, భాస్కర్, మహ్మద్ రఫీ, ఆనంద్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## నో బ్యాగ్ డే

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



తిరుపతి జిల్లా తొట్టంబేడు శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో విద్యార్థులు వర్ణమాల అక్షరాలతో కూడిన కడవ ఆంగ్ల అక్షరరాతో చేప, రాబోవు సంక్రాంతి కి గ్రీటింగ్ కార్డులు అట్టముక్కతో తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కయ్యూరు.బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..ప్రతి శనివారం బ్యాగులు లేకుండా సృజనాత్మక కృత్యాలు చేయించడం వలన వారు సమగ్రాభివృద్ధి చెందుతారని అన్నారు. ఆట, పాటలతోనిఅభినయ గేయాలతో విద్యార్థులు ఆనందంగా గడిపారు...

## అక్కుర్తిలో వీధిలైట్లు ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి పంచాయతీ పరిధిలో శనివారం సర్పంచ్ కృష్ణయ్య ఆధ్వర్యంలో వీధి లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు కొన్ని చోట్ల వీధి లైట్లు మరమ్మత్తులకు గురి కావడంతో కొత్త లైట్లు ఏర్పాటు చేశామన్నారు. సంక్రాంతి పండుగ దృష్టిలో ఉంచుకొని నూతనంగా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసినామని వివరించారు. తాగు నీటి బోరు మరమ్మతులు కావడంతో దానిని కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాగమణి, గ్రామస్తులు పాల్గొన్నారు...

## గాదంకి టోల్ ప్లాజాలో భద్రతా అవగాహన కార్యక్రమం..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:




జాతీయ భద్రత మాసంలో సేఫ్టీ నైట్ డ్రైవ్ మరియు ఫాగ్ డ్రైవ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా, రాత్రి సమయంలో మరియు తక్కువ దృశ్యమానత (పొగమంచు) పరిస్థితులలో రోడ్డు వినియోగదారులకు సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించడానికి గాదంకి టోల్ ప్లాజాలో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, డ్రైవర్లకు సురక్షితమైన వేగాన్ని నిర్వహించడం, హెడ్‌లైట్లు మరియు ఫాగ్ ల్యాంప్‌లను సరిగ్గా ఉపయోగించడం, వాహనాల మధ్య తగినంత దూరం



ఉంచడం మరియు ప్రమా దాలను నివారించడానికి, ర్యాష్ డ్రైవింగ్‌ను నివారించడం గురించి అవగాహన కల్పిం చారు. ఈ చొరవలో భాగంగా, రాత్రి ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండటానికి మరియు నిద్ర మత్తును నివారించడానికి డ్రైవర్లకు టీ పంపిణీ చేశారు.నిరహదారి భద్రతను పెంపొందించడం మరియు హైవే వినియో గదారుల శ్రేయస్సును నిర్ధారించడం అనే లక్ష్యంతో చిత్తూరు–మల్లవరం ప్రాజెక్ట్ కింద నేషనల్ హైవే ఇన్ ఫ్రా ట్రస్ట్ – నేషనల్ స్య రిన్ ప్రాజెక్ట్ పర్ని ప్రోస్థటిక్ లిమ్స్నిఈకార్యక్రమాన్ని నిర్వహించింది. జాతీయ రహదారులపై సురక్షితమైన, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహించడంలో నిరంతర నిబద్ధతను ఇటువంటి అవగాహన కార్యకలాపాలు ప్రతిబింబిస్తాయి.

# నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణనికి భూమి పూజ

### భూమిపూజ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కూరపాటి.శంకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిలమత్తూరు పంచాయతీలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి విచ్చేసిన కూరపాటి శంకర్ రెడ్డికి ఎం.కృష్ణ మూర్తి రెడ్డి, చిలమత్తూరు సర్పంచ్ ఎల్లా.ప్రవీణా కిషోర్, నిరంజన్ రెడ్డి, మరియు టీడీపీ మండల నాయకులు అందరూ పూల మాలలు వేసి శాలువాతో సత్కారించి బాణాసంచా కాలుస్తూ పూలవర్షాల నడుమ ఆయనకు గణ స్వాగతం పలికారు. ఈ నూతన భవన నిర్మాణకార్యక్రమం 02.01.2026 అనగా శుక్రవారం నా వరదయ్యపాలెం మండల అధ్యక్షులు పి.యుగంధర్ రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హుమాన్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ మరియు టీడీపీ సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిధిగా విచ్చేసిన సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రామ్ కో – ఆర్డినేటర్ శంకర్ రెడ్డి, చిలమత్తూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎల్లా.ప్రవీణా కిషోర్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమనికి శంకుస్థాపన చేశారు.నిఈ సందర్భంగా చిలమత్తూరు సర్పంచ్ ఎల్లా.ప్రవీణా కిషోర్ మాట్లాడుతూ..చిలమత్తూరు గ్రామలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ కార్యక్రమం సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రామ్ కో – ఆర్డినేటర్ కూరపాటి.శంకర్ రెడ్డి విచ్చేసి అయన చేతుల మీదగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పంచాయతీలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయం శిదిలావస్తకు చేరడంతో ఈ నూతన భవనాన్ని నిర్మించేదుకు ఈ కార్యక్రమన్ని ఈ రోజు ప్రారంబించి భూమి పూజ నిర్వహించామని తెలిపారు. త్వరలో పంచాయతీ భవన కార్యాలయం పనులను ప్రారంభిస్తామని పంచాయతీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విదాలా వసతులు ఏర్పాటు చెయ్యడమే లక్ష్యంగా తనవంతు కృషి చేస్తానని తెలియజేసారు...

# నాడు జనం ఆస్తులపై జగన్ బొమ్మలు

## నేడు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ - నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



ప్రజాభూమి ప్రతినిధి - నగరి

నాడు జనం ఆస్తులపై జగన్ బొమ్మలు - నేడు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తోందని నినగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. శనివారంనినగరి రూరల్ మండలం తెరణి గ్రామం లో రైతులకు రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలునినగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పంపిణీ చేశారు.నిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనితమ సొంత భూముల పట్టాదారు పాస్ పుస్తకాల పై జగన్ ఫోటో వద్దన్న రైతుల కోరిక మేరకు, ప్రభుత్వ రాజముద్ర తో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నినినినగరి నియోజకవర్గంలో నిదందాలు- అరాచకాలు- భూ కబ్జాలకి అడ్డుకట్టు వేసాంనినిఅక్రమ ఇసుక గ్రావెల్ మట్టి అడ్డుకుంటు -కేసులు పెట్టిస్తున్నాంనినిమాజీ మంత్రి రోజాకు మతి భ్రమించినట్లుంది నినిఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ని నినగరి నియోజకవర్గంలో అక్రమ ఇసుక,గ్రావెల్,మట్టి, అక్రమ బియ్యం మాఫియాను అడ్డుకుంటూ కేసులు పెట్టిస్తుంటే.మాజీ మంత్రి ఆర్కే రోజా నిపట్టుకున్నట్లు డ్రామా చేస్తావుందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఎద్దే వా చేశారు. వైసీపీ మాజీ మంత్రి ఆర్కే రోజా ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, బియ్యం, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నామని, అయితే మాజీ మంత్రి రోజా దానినే చూపిస్తూ తాను ఏదో సాధించినట్లు సంబరపడిపోతున్నదని ఎమ్మెల్యే ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎక్కడ లేని విధంగా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు జరిగాయని, నేడు ఆ పరిస్థితి లేకుండా పాలన సాగిస్తున్నట్లు గుర్తు చేశారు. మాజీ మంత్రి రోజాకు మతి భ్రమించి ఏదోదో మాట్లాడుతున్నారని, ఆమె మాటలకు ఒక హద్దు అంటూ లేకుండా పోయిందని ఆరోపించారు.నినినిప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మీదే నినినగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నినినగరిసుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన 22 మంది టిడిపి కార్యకర్తలకు అవార్డుల ప్రధానోత్సవంను నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ అంద చేశారు.నినగరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో




22 మందికి ఉత్తమ కార్యకర్తల అవార్డులను నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనిప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమైనదన్నారు. నేడు అవార్డులు పొందిన వారే కాదు,ప్రతి కార్యకర్త ఈ విషయంలో ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు, అక్రమ కేసులకు ఎదురొడ్డి టీడీపీ కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డారన్నారు. నిగత 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వ పాలన విజయవంతంగా జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ సహకారంతో అభివృద్ధి, సంక్షేమంలో సరికొత్త చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనుపమ. తాసిల్దార్ రవికుమార్.పిఏసీఎస్ అధ్యక్షులు బాలాజీ. ఎంపీపీ భాస్కర్ రెడ్డి. అధికారులు శైలజ .వెంకటపతి.నినగరి టిడిపి పట్టణ అధ్యక్షులు జి. గుణశేఖర్ . కార్యదర్శి శ్రీనివాసన్.టిడిపి రూరల్ అధ్యక్షులు జోహార్ రెడ్డి.నివిజయపురం మండలం పార్టీ అధ్యక్షులు రమేష్ రాజు.నిమొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరుణ.నగరి టౌన్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిసుజాత.దేశమ్మ ఆలయ పాలకమండలి సభ్యులు మదన్ కుమార్.నిటిడిపి నాయకులు. సురేష్ నాయుడు.కన్నయ్య. నగరి రూరల్ యూత్ అధ్యక్షులు గుణశేఖర్. పెరియార్ స్వామి. విజయ సరస్వతి. కేశవ. జనార్ధన్. పయని .నారాయణ. కనక రాజ్. కణం.ఎంబి సలీం. వడివేలు. ఆకుల అశోక్. కార్యకర్తలు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం -ఎమ్మెల్యే పులివర్తి నాని

## చంద్రగిరి నియోజకవర్గం టీడీపీ పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తురక.అమరనాథ్ - తిరుపతి



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని చంద్రగిరి, పాకాల మండలాలకు సంబంధించిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 41 క్షల 26 వేల 711 రూపాయలను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న ఎమ్మెల్యేకి కూటమి ప్రభుత్వ అధి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బాధితులు.తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి, పాకాల మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహయ నిధి ద్వారా సుమారు 41 లక్షల 26 వేల 711 రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది. అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# తీరా చూస్తే..అన్నదమ్ములా.. ఉన్న కోట, వాకాడు, చిట్టమూరు మండలాలు విడిపోయాయి..

**• గూడూరును జిల్లా కేంద్రం చేయాలన్న ప్రతిపాదన గల్లంతు • కోట, గూడూరు, చిల్లకూరు మండలాలు నెల్లూరు జిల్లాలోకి • గూడూరు నియోజకవర్గంలోకి ఏ..మండలాలు వస్తాయో తెలియని పరిస్థితి • జేఏసీ ఉద్యమం..చేసిన ఏమి లాభం**





కలువాయి, రాపూరు సేఫ్

నిగూడూరు నియోజకవర్గంకు తీరని నష్టం నినితిరుపతి జిల్లాలోనే గూడూరు కొనసాగిన బాగుండేది అంటూన్న ప్రజానీకం గూడూరు నియోజకవర్గం మొత్తాన్ని నెల్లూరు జిల్లాలో కలిపి ఉండిన బాగుండేది నినిగూడూరు నియోజకవర్గం పరిస్థితి కుక్కలు చింపిన విస్తరి అయ్యింది నినినాడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ఇది కాదు కదా స్వామి.. నినిగూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లాలో కలుపుతాం లేదా జిల్లా చేస్తామని హామీ నినిఇప్పుడు చరిత్ర కలిగిన గూడూరు నియోజకవర్గం పరిస్థితి ఇలా అవుతుందని ఊహకు అందని దుస్థితి నినిజేఏసీ ఏమైంది అంటున్న ప్రజలు నినిసియం, మంత్రి లోకేష్ బాబు గూడూరు నియోజకవర్గంకు న్యాయం చేయండి నినిగూడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలు నెల్లూరు జిల్లా లో కలపండి నినిలేదా యధావిధిగా తిరుపతి జిల్లాలోనే గూడూరును కొనసాగించండి నినిగూడూరు నియోజకవర్గం ప్రజలు ఆకాంక్ష.. నినిప్రజాభూమి ప్రతినిధి - కోనిని రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన గూడూరు నియోజకవర్గం ప్రజలకు శాపంగా మారింది. గూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లా లో కలపాలని లేదా గూడూరును జిల్లా చేయాలనీ గూడూరు నియోజకవర్గంలో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమం చిరవరకు గూడూరు నియోజకవర్గంను ముక్కలు చేసిందని గూడూరు నియోజకవర్గం ప్రజలు గుస గుసలు ఆడుతున్నారు. ఎవ్వరు ఊహించని విధంగా గూడూరు నియోజకవర్గం ముక్కలు అయ్యింది. అన్నదమ్ములా ఉన్న కోట, వాకాడు, చిట్టమూరు మండలాలు విడిపోయాయి. కోట, గూడూరు, చిల్లకూరు నెల్లూరు జిల్లా లోకి, వాకాడు, చిట్టమూరు తిరుపతి జిల్లాలోకి వెళ్లి పోయాయి. గూడూరు నియోజకవర్గం ప్రజలు కోరుకుంది ఇది కాదు కదా..గత ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబులు యువగళం, గూడూరు సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లా లో కలుపుతామని హామీ ఇచ్చారు. అ హామీలో గూడూరు నియోజకవర్గంలోకి కోట, చిల్లకూరు, గూడూరును మాత్రమే కలుపుతామని వాకాడు, చిట్టమూరును తిరుపతి జిల్లాలో కొనసాగిస్తామని చెప్పలేదు కదా.. మరి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత గూడూరు నియోజకవర్గంను కుక్కలు చింపిన విస్తరిలా చేశారని నియోజకవర్గం ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిజేఏసీ చేసిన ఉద్యమం వల్ల చివరికి గూడూరు నియోజకవర్గం రూపు రేఖలు లేకుండా పోయాయి అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గూడూరు నియోజకవర్గంను ముక్కలు ముక్కలుగా చేసే బదులు గూడూరు నియోజకవర్గంను తిరుపతి జిల్లాలోనే కొనసాగించిన బాగుండేదని ప్రజలు ఇప్పుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం గూడూరు నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేస్తుందని గూడూరు నియోజకవర్గంను నెల్లూరు జిల్లాలో కలుపుతుందని లేదా గూడూరును జిల్లా చేస్తుందని ఆశించిన చివరకు జేఏసీ రూపంలో ఎవ్వరూ ఉహించిన రీతిలో నియోజకవర్గం ప్రజలకు దెబ్బ తగిలింది. గూడూరు నియోజకవర్గంలో ఏ మండలాలు కలుస్తాయో తెలియదు, అసలు నియోజకవర్గం ఉంటుందా? గూడూరు రెవిన్యూ డివిజన్ గా ఉంటుందా? ఇంక గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందా? గూడూరు పరిస్థితి ఏమిటి? అంటూ అనేక అనుమానాలకు కేంద్ర బిందువుగా గూడూరు మారింది. ఇంకనైనా ముఖ్యమంత్రి స్పందించి గూడూరు నియోజకవర్గం కొని అన్ని మండలాలతో నెల్లూరు జిల్లాలో కలపడమా లేదా యధావిధిగా తిరుపతి జిల్లాలో గూడూరును కొనసాగలే చర్యలు చేపట్టి గూడూరు నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయాలనీ ప్రజలు వేడుకుంటున్నారు...

# శిల్పా రామంలో అలరించిన భరత నాట్య ప్రదర్శనలు

## గురువులు గురువు కౌసల్య శిష్యుల నృత్యంతో మంత్ర ముగ్ధులైన ప్రేక్షకులు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు




తిరుపతిలోని శిల్పా రామంలో వారాం తపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం జనవరి 3/2026 నిర్వహించిన భరత నాట్య నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని యుగాస్ మ్యూజికల్ డ్యాన్స్ అకాడమీ, అరకోణం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువులు గురువుగా పేరొందిన కౌసల్య శిష్యులు ప్రదర్శించిన భరతనాట్య నృత్యాలు సంప్ర దాయం, శాక్మయత, భక్తి భావాల సమ్మేళనంగా సాగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రార్థన పాట, మహా గణపతి, పుష్పాంజలి, ఆండాళ్ కౌతువం, శ్రీరామ చంద్రుడు, విష్ణు సుబ్రభా రతం, శ్యామల మీనాక్షి, శ్యామల వానన్ వంటి నృత్య అంశాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ నృత్య ప్రదర్శనల్లో చిన్నారులు కేశిక.ఆర్, దాసం.సాయి, సుధా ప్రణవి, దక్షిణ.హెచ్, జి.జై.కీర్తిని, వైష్ణవి, డి.కవిన్, ముత్తమిజ్, లిఖిత, డి.సాయి, దీప్తి, ఎం.రితిక, ప్రకళత, ఎం.జనని, నధియ, సంయుక్త,



కీర్తన, వర్షిత, మృతిక, ప్రసన్న, యామిని, అక్షర, ఇందుజ, లక్షిత, లోకేశ్వరి, ధీశ, శిత, లితిక, కవియా, రశ్మిత తమ ప్రతిభతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రదర్శనలలో పాల్గొన్న చిన్నారులను శిల్పారామం ఏ.ఓ. బి.సుధాకర్, ఇంచార్జ్ సాంస్కృతిక అధికారి కె.ఖాదర్ వల్లి, ఏఈ రాధాకృష్ణ అభినందిస్తూ సర్టిఫికేట్లు అందజేశారు. శిల్పా రామంలో ఇటువంటి సాంస్క ృతిక కార్యక్రమాలు కళాకారులకు వేదికగా నిలుస్తున్నాయని వారు తెలిపారు...

# రెడ్డి కల్యాణ మండపంలో సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజాభూమి ప్రతినిధి - కోట



ఉమ్మడి నెల్లూరు జిల్లా కోటలోని రెడ్డి కల్యాణ మండపంలో భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో..సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపారు. ఈ కార్యక్రమానికి భారతి ట్రస్ట్ చైర్మన్ కె.కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా..ఉత్తమ ఉపాధ్యాయులను రాజ్య సభ సభ్యులు, బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్, బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు పాకా.వెంకట సత్య నారాయణ మరియు గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ లుకు శాలువాలు కప్పి మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కే.కోటేశ్వరరావుతో పాటు ఆర్టీసీ నెల్లూరు రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, బీసీ చైతన్య వేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులు వంక.రమణయ్య బిజెపి, తెలుగుదేశం ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు చెందిన ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# పుల్లయ్యకు కందారపు పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



సతీ వియోగంతో పుట్టెడు శోకంలో ఉన్న సీపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్యను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి శనివారం పరామర్శించారు. మునెమ్మ చిత్ర పటానికి జోహార్లు అర్పించారు. ప్రజాతంత్ర ఉద్యమానికి, సిఐటియు పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచిన మునెమ్మను కోల్పోవడం పుల్లయ్యకే కాకుండా పార్టీకి కూడా తీరని లోటని మురళీ అన్నారు. అర్జున్, లహరి, గంధం మణి తదితరులు పాల్గొన్నారు...

# తెలుగుదేశం పార్టీ కష్టపడ్డ కార్యకర్తను ఎప్పుడూ మర్చిపోదు


## పార్టీ సిద్ధాంతాలు, మన అధినాయకుడు ఆశయాలు నెరవేర్చడంలో

### కార్యకర్తల కృషి ఎనలేనిది : ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



మన అధినాయకుడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో పలువురి నాయకులు, కార్య కర్తలకు ఉత్తమ ప్రశంస పత్రాలు



పంపిణీ కార్యక్రమం . నిపార్టీ బలోపేతానికి .... పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు అన్నిరకాలుగా చేరువ చేస్తున్న నాయకులను కార్యకర్తలను గుర్తించి గౌరవిస్తుంది. నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని నిఅనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న సుమారు 22 మంది తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మన టీడీపీ యాప్ లో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం రాత్రింబవళ్లు కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు నివ్వడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. టీడీపీ యాప్ లో తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్క పోస్ట్ ను సోషల్ మీడియా ద్వారా నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రూప్ లలో పోస్ట్ చేస్తూ .... ప్రజలకు కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్థమయ్యేలా చేస్తున్నారు. ఇప్పుడు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, కాకుండా ఇతరులు కూడా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, వైసీపీ పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజలకు చెరువు అయ్యేవిధంగా ముందుకు వెళ్ళాలని నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సై భక్తవత్సలం కు ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



రామచంద్రాపురం మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ భక్తవత్సలంలో కమ్మ కంద్రిగ గ్రామానికి చెందిన కొదవ టికంటి భక్తవత్సలం గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. శనివారం ఆర్ సి పురం పోలీస్ స్టేషన్లో ఎస్సై భక్తవత్సలంను కలసి శాలువలతో సన్మానించి, పుష్పగుచ్చాని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొ డవటికంటి భక్తవత్సలం మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సై భక్తువత్సలం తో పాటు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంత రామానాయుడు, రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్, ఆధ్వర్యంలో..

## ప్రభుత్వ బిసి వసతి గృహం బాలికలకు ఫ్లడ్ లైట్లు వితరణ

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు




యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ బిసి వసతి గృహం బాలికలు తొట్టంబేడు నందు విద్యార్థులు రాత్రి వేళల్లో స్టడీ అవర్స్ నిర్వహించడం కోసం విద్యార్థుల భద్రత కోసం మరియు సావిత్రి బాయి పూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని హాస్టల్ నందు ఫ్లడ్ లైట్స్ వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు సంస్థ అధ్యక్షులు హేమ్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులు అందరూ చక్కగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నారాయణ, సాయి కిరణ్, శ్రీనివాసులు, ప్రదీప్ కుమార్, మునుస్వామి, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ లలిత హాస్టల్ వార్డెన్ విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు...

# చిన్నారి పై కోతుల దాడి

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట రూరల్



తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం బెదవాడ గ్రామంలో గత కొద్ది రోజులుగా కోతులు బెడద చాలా ఎక్కువగా ఉంది. దీని వలన గ్రామంలోని పిల్లలు, ముసలివారు, చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో అన్వితశ్రీ అనే చిన్నారి పైన శనివారం సాయంత్రం కోతులు దాడి చేసి గాయపరిచాయి, గత కొన్ని నెలలుగా కోతులు గ్రామంలో సంచరిస్తూ ఇబ్బందులు పెడుతూ ఉన్నాయి. ఇప్పటి వరకు 20 మందికి పైగా గాయపడినట్లు గ్రామస్తులు చెపుతున్నారు. అధికారులకు అర్జీలు ఇచ్చిన వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు...

# ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి.గంగా ప్రసాద్కు సోదర వియోగం

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట రూరల్



ప్రముఖ పారిశ్రామిక కొండేపాటి గంగా ప్రసాద్ సోదరుడు సత్యనారాయణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ..శనివారం కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్.నెలవల.విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యం, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి సత్య నారాయణ చౌదరి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొండేపాటి.గంగా ప్రసాద్ తో పాటు సత్యనారాయణ చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మరియు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు...

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, జనవరి 04, 2026 **12**





## సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శ మహిళ

**అవకాశం ఇస్తే అవనిని ఏలగలదు మహిళ**

**విద్య జ్ఞానంతో నవశకాన్ని సృష్టించగలదు**

ప్రజాభూమి, పులివెందుల

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎన్ఎస్ఎస్ యూని ట్ వన్ అండ్ టూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘసంస్కర్త,ఉపాధ్యాయిని, రచయి త్రి,నిమ్నవర్గాల అభ్యున్నతికి మహిళ అని వివరిం చారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ మాట్లాడుతూ మహిళల సకల హక్కుల కోసం పోరాడటం తమ సామాజిక బాధ్యత అని పోరాడి నిరూపించిన మహిళ అని తెలియజేశారు. ఎన్ఎస్ ఎస్ యూనిట్ వన్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపి ణి, ఆధునిక విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యమని తెలియజేశారు,బాలికల పాఠశా లను ప్రారంభించి ప్రాణాల్ని సైతం పణంగా పెట్టిన వ్యక్తి అని వర్ణించా రు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్ శ్రీనివాసులు రెడ్డి డాక్టర్ కె. విజయలక్ష్మి, రాధిక, లిఖిత, హేమావతి, వెంకటసుబ్బయ్య, సువర్ణ, ప్రశాంతి, ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తూచా తప్పకుండా పాటించాలి:ఎంవిఐ ప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల




ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియ మాలు తూచా తప్పకుండా పాటిం చాలని ఎంవిఐ ప్రసాద్ అన్నా రు. శనివారం స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద ఎంబీఏ ప్రసాదు ట్రాఫిక్ ఎస్ఐ విష్ణు నారాయణతో కలిసి వాహనదారులకు రోడ్డు భద్రత వా రోత్స వాల్లో భాగంగా రోడ్డు ప్రమా దాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరా దని సూచిం చారు. అలాగే ప్రతి ఒక్కరూ లైసెన్స్ వాహనదారులు లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వాహనాలను వేగంగా నడిపి ప్రమాదాలకు గురి కావద్దని వారికి తెలియజేశారు.అనం తరం స్థానిక శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంఘం క్యాలెండర్ ను, డైరీని ఆవిష్కరించిన తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో భవన నిర్మాణ కార్మి కుల సంఘం క్యాలెండర్ ను, డైరీని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ క్యాలెండరు డైరీ ప్రస్తుత కాలంలో ప్రతి మనిషికి నిత్యవసరాలు అయ్యాయని అన్నారు. కడప జిల్లా భవన కార్మికుల సంఘం క్యాలెండర్ ను డైరీ ని అవసరమైన సమాచారంతో జిల్లా ప్రజలకు అందించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం కడప జిల్లా అధ్యక్షులు బల్లాలపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు మల్లికార్జున, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు దస్తగిరి, షేక్ బాబు, ఫక్రుద్దీన్, బాలాజీ, అంజి పాల్గొన్నారు.

## తక్షణమే ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పోలీసులుకి బహిరంగ క్షమాపణ చెప్పాలి : వెన్నపూస రవీంద్రారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



అనంతపురం జడ్పీ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమ యంలో జడ్పీలో ప్రజా ప్రతినిధులు ఉన్నారని వారికి రక్షణగా వచ్చిన టువంటి పోలీసు ల మీద దౌర్జ న్యంగా వ్యవహరించినటువంటి టిడిపి నాయకుల మీద కేసులు నమోదు చేయాలని రాష్ట్రంలో పోలీసులకే గౌరవం, రక్షణ లేని వ్యవస్థ నడుస్తున్నదని వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పట్ట పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి ఎదుట ఆయన వర్గీయులు దుర్భాష లాడితే ఆయన వారికి వత్తాసు పలుకుతూ పోలీసులని ఆగండి అంటూ మాట్లాడటం ఏమిటని పోలీసుల మీద రౌడీయిజంగా మాట్లాడడం దేనికి సంకేతమని అన్నారు. పట్టభద్రుల పట్ల చట్టసభల్లో ఉంటూ క్రమశిక్షణగా ఉండాల్సినటువంటి ఎమ్మెల్సీ ఇలాంటి వారికి అండగా ఉండడం రౌడీల, బ్లాక్ మెయిల్ ఎమ్మెల్సీగా బయట భూమిరెడ్డి పేరు పొందుతున్నారని వైఎస్ఆర్సిపి పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రరెడ్డి తెలియజేసారు . కూటమి ప్రభుత్వం తీరుని మార్చుకోని పోలీసుల మీద దౌర్జన్యంగా దుర్భాష లాడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలనీ అలాగే పోలీసులకి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.

## డా.ఎస్ఎఫ్ బాషా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి, వేంపల్లె




ప్రముఖ వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సిబ్బంది వెల్లడించారు. నేడు ఆదివారం (04.01.2026) ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక బాషా హాస్పిటల్ నందు ఈ ఉచిత శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు డా.సుఫియా వివిధ కంటి సమస్యలపై వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలతో పాటు చుట్టు ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆటోలో రూ. 4 లక్షల విలువైన బంగారు, వెండి నగలతో కూడిన బ్యాగ్ మరచిపోయిన మహిళ

**సి.సి కెమెరాల సాయంతో కొద్ది గంటల్లోనే ఆటోను గుర్తించి బ్యాగ్ అప్పగించిన చిన్నచౌకు పోలీసులు**

**పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ**



ప్రజాభూమి ప్రతినిధి,క్రైం,కడప:

రూ.4 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో కూడిన హ్యాండ్ బ్యాగ్ ను ఆటో నుండి దిగే సమయంలో మరచిపోయి దిగిపోయింది. దీంతో, ఇంటికి వెళ్ళాక హ్యాండ్ బ్యాగ్ లేనట్లు గుర్తించి చిన్నచౌకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. చిన్నచౌకు సి.ఐ ఓ.ఓబులేసు తక్షణమే స్పందించి సి.సి కెమెరాల సాయంతో ఆటోను గుర్తించి అందులో సీట్ వెనక వైపు భాగంలో ఉన్న హ్యాండ్ బ్యాగ్ ను తీసుకుని బాధితురాలికి అందచేశారు. హ్యాండ్ బ్యాగ్ అందుకున్న మహిళ చిన్న చౌకు సి.ఐ ఓ.ఓబులేసు కి, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియచేశారు. వివరాలు....కడప సిటీ, ప్రకాష్ నగర్ కు చెందిన కొమ్మునూరి మానస అనే మహిళ బద్వేలు కు వెళ్లి 2వ తేదీ వ తేదీన రాత్రి సుమారు రాత్రి 07.30 గంటలకు కడపకు వచ్చి కడప బస్టాండ్ వద్ద నుండి ఆటో తీసుకొని తన లగేజ్ బ్యాగులు మరియు పిల్లలతో పాటుగా ఇంటికి వెళ్లారు. తర్వాత తన హ్యాండ్ బ్యాగ్ చూసుకోగా కనపడలేదని, చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వెంటనే చిన్నచౌక్ పోలీసు వారు స్పందించి సీసీ కెమెరాలు చెక్ చేసి ఆటోను గుర్తించి ఆటో డ్రైవర్ అయిన కడప సిటీ, BKM స్ట్రీట్ కు చెందిన షేక్ ఖాజామొహిద్దీన్ ను పిలిపించి, ఇప్పటికీ ఆటోలో వెనుక వైపు చూడకుండా అలాగే ఉండిన హ్యాండ్ బ్యాగ్ ను స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న 50 గ్రాముల బరువు గల బంగారు వస్తువులు, సుమారు 100 గ్రాము ల బరువు గల వెండి వస్తువులను, వాటి విలువ సుమారు Rs:4,00,000/- రూపాయలు ను చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఓ.ఓబులేసు, సబ్ ఇన్స్పెక్టర్లు. రాజారాజేశ్వర రెడ్డి, రవికుమార్ లు భాధితురాలు అయిన కొమ్మునూరి మానస కు అప్పగించారు. ఆటోడ్రైవర్ ఖాజా మొయిద్దీన్ ప్రశంసించి, ఆటోడ్రైవర్ నిజాయితీ గుర్తించి ఆటోడ్రైవర్ కు 500/- రూపాయలు ప్రోత్సాహం అందించేశారు.

## అనాథవృద్ధులకు అల్పాహారం ఏర్పాటు

- వార్డు సభ్యుడు షేక్ ఉమర్



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. శనివారం వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్పీ. సతీష్ రెడ్డి తనయుడు తుషార్ నాగిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వార్డు సభ్యుడు షేక్ ఉమర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. అనంతరం ఉమర్ మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు ఎస్పీ సతీష్ రెడ్డి తనయుడైన తుషార్ నాగిరెడ్డి జన్మదిన వేడుకలను అనాథ వృద్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. మరిన్ని ఇలాంటి వేడుకలను చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఫీ, షేక్ ఖాసీం, అహ్మద్, బాబీ, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే పల్లె ప్రగతి సాధ్యం

**-మారెడ్డి జోగిరెడ్డి, అజ్జుగుట్టు రఘునాథరెడ్డి**





ప్రజాభూమి,పులివెందుల (సింహాద్రిపురం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా ఈరోజు సింహాద్రిపురం మండలంలోని బి.చెర్లోపల్లె గ్రామం లో నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమాని కి తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్, సింహా ద్రిపురం టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి , వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునా థరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ నిర్వ హించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగు ణంగా గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు నేతలు పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి గారి దిశానిర్దేశంలో నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథం లో నడిపిస్తామని వారు స్పష్టం చేశారు. పల్లె పండుగ ద్వారా ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయా లను మెరుగుపరచి, ప్రజల వద్దకే పాలనను తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో MPDO శ్రీనివాసులు రెడ్డి,ఉపాధి హామీ APO జయ భారతి, పంచాయతీరాజ్ అధికారులు, చెర్లోపల్లె కూటమి నాయకులు కృష్ణారెడ్డి,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాముడు వస్తున్నాడు... అంటే నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లలో వెన్నులో వణుకు

**దారి తప్పిన హాస్టల్ వ్యవస్థలను గాడిలో పెట్టిన ఎమ్మెల్సీ**

**విద్యార్థులు కడుపునిండా తింటున్నారంటే ఎమ్మెల్సీ భూమిరెడ్డి చొరవే**

ప్రజాభూమి,పులివెందుల

దారి తప్పిన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గాడిలో పెట్టారు అని చెప్పవచ్చు. ఎప్పటికప్పుడు హాస్టళ్లను తనిఖీ చేసి హాస్టల్ విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటూ, వారి బాధలను అర్థం చేసుకొని నాణ్యమైన భోజనం అందించని వార్డెన్లపై రాంగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తుండ టంతో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న హాస్టల్ వార్డెన్ల వెన్నులో వణుకు పట్టుకుంది .తల్లిదండ్రుల కు విద్యార్థుల చదువులు భారం కాకూడదు అని, ప్రభుత్వాలు సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందించాలనే మహా సంకల్పంతో ఏర్పాటు చేసినప్పటికీ కొందరు హాస్టల్ వార్డెన్ల కక్కుర్తి తో నాణ్యమైన భోజనం, పాలు, గుడ్లు, మినరల్ వాటర్ ప్రభుత్వం అందించే ఇతర సౌకర్యాలు వసతి గృహంలోని విద్యార్థులకు దూరమయ్యా యి.ముఖ్యంగా అంతకుముందు బాలికల వసతి గృహంలో కొందరు మహిళా వార్డెన్లు విద్యార్థినులపట్ల చూపిన విధానం చూస్తే సమాజం సమాజం తలదించుకునేలా వ్యవహరించారు. బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ హాస్టల్ వార్డెన్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఒక వసతి గృహంలో ఇద్దరు వార్డెన్లు విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది ఉండగా ఒకరు విధులు నిర్వహిస్తూ మరొక ఇంటి దగ్గరే ఉంటూ జీతాలు తీసుకుంటున్నారు. ఇలా హాస్టల్ వార్డెన్ల చేతివాటం ప్రదర్శిస్తున్న తీరు, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాల విద్యార్థుల బాధలు తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లపై కొరడా ఝుళిపించారు. హాస్టల్స్ తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో వార్డెన్ ల కక్కుర్తి కో క్కొల్లలుగా కోకొల్లలుగా బయటపడ్డాయి. ఒక వసతి గృహంలో 110 మంది విద్యార్థులకు కేవలం రెండు లీటర్ల పాలతో మమ అనిపించే వార్డెన్ పై రామగోపాల్ రెడ్డి ఆగ్రహం చేశారు. అలాగే విద్యార్థులకు గుడ్లు పెట్టకుండా గుడ్లు మాయం చేసే వార్డెన్ల చేతివాటం తెలిసొచ్చింది. దీంతో హాస్టల్స్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో వార్డెన్ వార్డెన్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పద్ధతి మార్చుకో వాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో హాస్టళ్లలో విద్యార్థులకు కడుపు నిండా నాణ్యమైన భోజనాన్ని అందించి రాంగోపాల్ రెడ్డి విద్యార్థుల పట్ల రాయుడయ్యారు అని హాస్టల్ సిబ్బంది చెబుతున్నారు. అలాగే ఎమ్మెల్సీ రామ గోపాల్ రెడ్డి అంగన్వాడీ పాఠశాలలను తనిఖీ చేశారు. చిన్నారులకుగుడ్లు,బాలామృతం, పౌష్టికాహారం అందిస్తున్నారాలేదా అని తెలుసుకొని నిర్లక్ష్యం వహిస్తున్న అంగనవాడి ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు . దీంతో అంగన్వాడీ పాఠశాలలో కూడా చిన్నారులకు గర్భవతులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందిస్తూ వస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వం అందించే ఫలాలు హాస్టల్ విద్యార్థులకు ఎమ్మెల్సీ చొరవతో దక్కుతున్నాయని చెప్పవచ్చు.

## టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డికీ ఘన సన్మానం

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి ని ఘనంగా సన్మానిం చారు. శనివారం కడపలోని ఆయన నివాస గృహంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు యాసిన్, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, నాయకుడు మాబు షరీఫ్ లు మర్యాద పూర్వ కంగా కలిశారు. అనంతరం శాలువ, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపి సీఎం చంద్రబాబు నాయుడు నైతృత్వంలో కూటమి ప్రభుత్వ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధి బాటలో రాష్ట్రం ముందుకెళ్తుందన్నారు.



## సుప్రీంకోర్టు న్యాయమూర్తికి భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకం అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహకు హిందూపురం కు చెందిన ముస్లిం నగర చైర్మన్ ఉమర్ ఫారూఖ్ ఖాన్ భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకాన్ని పరిచయం చేశారు. మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ తో కలిసి అందచేశారు. భారత దేశ నిర్మాణం లో ముస్లిం దేశభక్తులు పాత్ర పై పుస్తకం చూసిన న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహ సామాజిక సేవకుడు కవి రచయిత కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ను భుజం తట్టి ప్రశంసించారు.

## కాశిరెడ్డి నాయన ఆశ్రమ అభివృద్ధికి దాతల ఉదార హస్తం

**ఆలయ నిర్మాణం, నిత్య అన్నదానానికి ముందుకొచ్చిన భక్తులు**


ప్రజాభూమి, ముదిగుబ్బ



శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలో గల కాశిరెడ్డి నాయ న ఆశ్రమం అభివృద్ధి కార్యక్రమాలకు భక్తులు, దాతలు విశేషంగా స్పందిస్తు న్నారు. శనివారం ఆశ్రమ అభివృద్ధి కోసం పలువురు దాతలు విరాళాలను కమిటీ అధ్యక్షులు ముత్తులూరు వెంకటే ష్కు అందజేసినట్లు వేలూరు బాలనారా యణ తెలిపారు.ఈ సందర్భంగా ఆశ్రమ పరిధిలో ఆలయ నిర్మాణం, భక్తులకు సౌకర్యాలు, నిత్య అన్నదానం నిర్వహణ వంటి పవిత్ర కార్యక్రమాలకు విరాళాలు ఎంతో దోహదపడతాయని పేర్కొ న్నారు. ఆధ్యాత్మిక సేవా భావంతో ముందుకు వచ్చిన దాతల సేవలు ప్రశంసనీయమని అన్నారు.విరా ళాలు అందజేసిన వారిలో ఎన్ఎస్పి కొట్టాలకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు చిన్నగాని శివ రూ.10 వేలు, దామానుపల్లి బాలనారాయణ రూ.70 వేలు, పాతఊరికి చెందిన ముత్తులూరు వెంకటేష్ రూ.50 వేలు విరాళంగా అందజేశారు. అలాగే విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటరమణప్ప జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు రూ.20 వేలు, పెల్ల నారాయణస్వామి రూ.5 వేలు విరాళం సమర్పించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చల్లారంగయ్య, శివయ్య మాట్లాడుతూ... కాశిరెడ్డి నాయన ఆలయ నిర్మాణం పూర్తిచేయడంతో పాటు ఆశ్రమంలో నిత్య అన్నదానం నిర్వహించడమే లక్ష్యంగా కమిటీ పనిచేస్తోందని తెలిపారు. భక్తులు, దాతలు మరింతగా ముందుకు వచ్చి ఆశ్రమ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. కాశిరెడ్డి నాయన ఆశ్రమం భక్తుల ఆధ్యాత్మిక శ్రేయస్సుతో పాటు సేవా కార్యక్రమాలకు కేంద్రంగా మారాలని, దాతల సహకారంతో ఈ పవిత్ర కార్యాలు నిరంతరం కొనసాగాలని మండల వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మాలధారుల అన్నదానానికి దాతల సహకారం అభినందనీయం

**-పరిసమప్తమైన అన్నదానం**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తుల అన్నదానం కోసం దాతల సహకారం అభినంద నీయమని అన్నదాన కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి సన్నిధానంలో గత 48 రోజులుగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా దేవాలయంలో మూలవిరాట్ ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప మాలధారుల అన్నదానం కోసం దాతల సహాయ సహకారాలు, సేవకుల సేవా స్ఫూర్తి అభినందనీయమన్నారు. మాలధారులు అంకుఠిత దీక్ష తో భగవత్ కార్యక్రమంలో భాగస్వామ్యం 48 రోజుల అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా పరిసమాప్తం చేశారన్నారు. గత 15 సంవత్సరాలుగా దాతల సహకా రంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 48 రోజులు క్రితం ప్రారంభమైన మధ్యా హ్న అన్నదానం ముగిసిందన్నారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో అయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంగేష్, భాస్కర్, అమర్నాథ్, చంద్ర మోహన యాదవ్, సురేష్ నాయక్, నిమ్మకాయల రాము, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ చంద్రా ఆంజనేయులుకు ఉత్తమ పురస్కారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం అప్ గ్రేడ్ సీఐ చంద్రా ఆంజనేయులు ఉత్తమ అవార్డు దక్కింది. ఈ మేరకు శనివారం ఆయన అవార్డును ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. హిందూ పురం మండలం తూముకుంట పారిశ్రామిక వాడ లో సంచలనం రేపిన స్టేట్ బ్యాంక్ దోపిడీ కేసును ఛేదించడంలో సీఐ చంద్రాంజనే యులు కీలక పాత్ర పోషించారు. హర్యానకు చెందిన కరుడుగట్టిన దోపిడీ దొంగల ముఠా ను అరెస్టు చేయడంతో పాటు దోపిడీకి గురైన ఖాతాదారుల బంగారం నగలను ధైర్య సాహసాలతో రికవరీ చేశారు. దీంతో ఆయన పనితీరును గుర్తించిన ఉన్నతా ధికారులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సీఐగా అవార్డులు అందజేశారు.

## ధర్మవరంలో కొత్తగా క్రికెట్ అకాడమీ ప్రారంభించిన హరీష్ బాబు

**గ్రామీణ ప్రతిభను వెలికి తీయడంలో అకాడమీలు కీలకం**

**ధర్మవరం నుంచి జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగాలి : హరీష్ బాబు**

ప్రజా భూమి, ధర్మవరం





ధర్మవరం పట్టణంలో క్రీడా రంగ అభివృద్ధికి మరో ముందడుగుగా ఏర్పాటు చేసిన ధర్మవరం క్రికెట్ అకాడమీని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు శనివారం ఘనంగా ప్రారంభించారు. ధర్మవరం క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు నరేష్ మరియు దినేష్ ఆహ్వానం మేరకు మార్కెట్ యార్డ్ వెనుక వైపు ఏర్పాటు చేసిన ఈ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు క్రీడా ప్రముఖులు, కోచ్‌లు, యువ క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయడంలో ఇలాంటి అకాడమీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగం కూడా క్రీడా రంగంలో ముందుకు రావడం యువతకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు. అలాగే ధర్మవరం క్రికెట్ అకాడమీ ద్వారా స్థానిక యువతకు నాణ్యమైన శిక్షణ, ఆధునిక సౌకర్యాలు అందించడం ద్వారా రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ అకాడమీ స్థాపనకు కృషి చేసిన నరేష్, దినేష్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సయ్యద్ షబ్బుద్దీన్, భీమలింగ రెడ్డి, బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, పలువురు క్రీడా ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677

ప్రజాభూమి
జనరల్ 13
ఆదివారం 04, జనవరి 2026

## నాలుగేళ్ల చిన్నారిని చితకబాదిన టీచర్.

**టీచర్ ,యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.**
**పునరావృతం కాకుండా చర్యలు.**
**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**




అభం శుభం తెలియని ఎల్ కేజీ చదువుతున్న నాలుగేళ్ల చిన్నారిపై క్లాస్ టీచర్ దారుణంగా చితకబాదిన ఘటన రామచంద్రపురం పట్టణంలో శ్రీ వివేకానంద స్కూల్లో చోటుచేసుకుంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం చెల్లూరు గ్రామానికి చెందిన పి. నిహారిక (ఎల్ కేజీ) చదువుతున్న చిన్న పాపని రామచంద్రపురం శ్రీ స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ చేర్పించారు.



దీంతో శుక్రవారం కాస్ టీచర్ అతి దారుణంగా చిన్నారిని కొట్టడంతో ఒంటి మీద పలుచోట్లతోపాటు తలపై కూడా గాయాల పాలయ్యింది . దీంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యాన్ని నిలదీయడంతో టీచర్ సంఘటనపై స్పందన పట్ల తృప్తి చెందని తల్లిదండ్రులు చిన్నారికి వైద్యం చేయించి శనివారం స్కూలు ఎదుట టిచర్ పై చర్చ తీసుకోవాలని ఆందోళన చేపట్టారు . దీంతో వెంటనే ఆ టీచర్ పై స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్య తీసుకోవాలని పోలీసులను సైతంఆశ్రయించారు. పిల్లల్ని స్కూల్ కి పంపేది చదువు చెప్పమనేకాని ఇంత దారుణంగా కొట్టమని కాదని చిన్నారి తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తంచేసారు శనివారం చిన్నారి తల్లిదండ్రులతో పాటు పలువురు స్కూలు ఎదుట ఆందోళన దిగారు.స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించి యాజమాన్యంపై బాధ్యురాలైన టీచర్ పై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన చేపట్టారు.దీంతో అదే సమయంలో అటుగా వెళు తున్న రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ కారు దిగి ఆందోళన కారులతో మాట్లాడి జరిగిన విషయం తెలుసుకున్నారు.అనంతరం స్కూల్ యాజమాన్యం, టీచర్, పేరెంట్స్ తో మంత్రి సుభాష్ స్వయంగా మాట్లాడి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని స్కూల్ యాజమాన్యంకి సూచించారు. సంఘటనపై చిన్నారి తల్లి తండ్రులు స్కూలు యాజమాన్యం ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం . ఇదిలాఉండగా చిన్నారిని టీచర్ కొట్టడం వాస్తవమేనని సంఘటన దురదృష్టకరమైనదని సంఘటనపై సరైన సమయంలో స్పందించకపోవడంతో ఇక్కడ ఈ పరిస్థితి నెలకొందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు.

## గంజాయి జోలికి వెళ్ళకండి. జీవితాలను పాడు చేసుకోకండి.

**ఏ ఎస్ పి.బొడ్డు హేమంత్**

**ప్రజాభూమి ప్రతినిధి చింతూరు.**



గంజాయి జోలికి వెళ్ళవద్దని, వెళ్లి జీవితాలను పాడు చేసుకోవద్దని, రాష్ట్రవ్యాప్తంగా గంజాయి కి వ్యతిరేకంగా జరిగే కార్యక్రమంలో భాగంగా చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్, సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో అభ్యుదయ సైకిల్ ర్యాలీ, వేగంగా నడక చింతూరులో శనివారం కల్లేరు అడ్డరోడ్డు నుండి ఎర్రంపేట, చింతూరు పోలీస్ స్టేషన్ మీదుగా రాజీవ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో గంజాయి వద్దు, దాని వెళ్లొద్దు, జీవితాలను నాశనం చేసుకోవద్దు అనే నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎ.ఎస్.పి హేమంత్ మాట్లాడుతూ ఈ ర్యాలీ కార్యక్రమాలు 2025 నవంబర్ 11వ తేదీ నుంచి ఉన్నతాధికారులైన ఆంధ్రప్రదేశ్ డిఐజి, ఐజి, ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం వరకు నిర్వహిస్తున్నామని, ఈరోజు శ్రీకాకుళం జిల్లాలో జరిగే కార్యక్రమం తో ముగుస్తుందని తెలిపారు. గంజాయి సేవించడం, సాగు చేయటం, రవాణా చేయడం, రవాణా చేసే వారికి సహకరించటం నేరమని పేర్కొన్నారు. గత రెండేళ్లగా అల్లూరు జిల్లాలో 40 వేల కేజీల గంజాయి పట్టుబడిందని తెలిపారు.చట్ట ప్రకారం గంజాయి రవాణా అరికట్టడానికి ప్రజల, పౌరుల, రాజకీయ నాయకుల, మీడియా మిత్రుల సహకారం ఎంతో కావాలని కోరారు. గంజాయి నిర్మూలనపై వ్యాసరచన స్థానిక ఏపీ ఆర్, డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ హై స్కూల్, భాస్కర విద్యానికేతన్ హై స్కూల్ తదితర పాఠశాలలో పోటీలో నిర్వహించామని పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్నమాణిక్యం, భాస్కర విద్యానికేతన్ ప్రిన్సిపాల్, వేణుగోపాల్ పాఠశాలల కళాశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండి జహంగీర్ పాల్గొన్నారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

**– రాజ ముద్ర తోనే విలువ**


**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



ప్రభుత్వం జారీ చేసే పాస్ బుక్ లపై రాజముద్ర వుంటేనే విలువైనదని, గతం లో మాదిరిగా జగన్ ఫొటోస్ లేకుండా ప్రభుత్వ రాజ ముద్ర తో పాస్ బుక్ లు పంపిణీ కి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం పోచవరం గ్రామంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరుగుందని తెలిపారు. సి.ఎం చంద్ర బాబు హామీ మేరకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ప్రసాద్, చలపాటి ప్రకాష్, నామన పరమేశ్వరరావు, నీరుకొండ రమేష్, కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి రమణ, కొప్పాక జవహర్, తిగిరిపల్లి కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ 2.0 లో సి.సి. రోడ్ శంకుస్థాపన


**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



తాళ్లపూడి మండలం పోచవరం గ్రామంలో ఎం.ఆర్.జి.ఎస్ ద్వారా పల్లె పండుగ 2.0 లో పథకంలో భాగంగా రూ. 6 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే సి.సి.రోడ్ కు ఎమ్మెల్యే ముప్పిడి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న గోకులం షెడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనపర్తి ప్రసాద్, చలపాటి ప్రకాష్, నామన పరమేశ్వరరావు, నీరుకొండ రమేష్, కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి రమణ, కొప్పాక జవహర్, తిగిరిపల్లి కనకరత్నం, డ్వామా పి.డి నాగ మహేశ్వరరావు, తాళ్లపూడి తహసీల్ధార్ లక్ష్మీ లావణ్య, ఆ.పి.ఓ రమాదేవి వి.ఆర్వో లు, మండల బిజెపి నాయకులు ఇందుగుల రామకృష్ణ పాల్గొన్నారు

## ట్రై కార్ లోన్స్ 90 శాతం సబ్సిడీతో కొండరెడ్లకు ఇవ్వాలి

**ప్రజాభూమి, ప్రతినిధి, వీ.ఆర్.పురం.**



ట్రై కార్ లోన్స్ 90 శాతం సబ్సిడీతో కొండారెడ్డి లకు ఇవ్వాలని ఆదివాసి కొండరెడ్ల సంఘం చింతూరు డివిజన్ అధ్యక్షుడు ముళ్ల కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని రేకపల్లిలో జీడిగుప్ప సచివాలయ ఆఫీస్ పరిధిలో ఆదివాసి కొండరెడ్ల సంఘం చింతూరు డివిజన్ అధ్యక్షులు ముర్ల కనకా రెడ్డి సచివాలయం సిబ్బందితో ట్రై కరు లోన్స్ యొక్క వివరాలు అడిగి తెలుసున్నారు. గవర్నమెంట్ వారు గొర్రెలు మేకలు జిరాక్స్ మిషన్ ఇటుక తయారీ పరికరాలు ఎంపికలో ఉన్నాయని సిబ్బంది చెప్పగా, తర్వాత యూనిట్స్ ఇవ్వడం స్వాగతిస్తున్నాం, కాని కొండరెడ్లు యూనిట్స్ సభ్యులు ఎంపిక చేసుకున్న అనేక రకాల యూనిట్స్ మంజూరు చేసినట్లయితే అందుకు వ్యక్తిగతంగా ఎంపిక చేసుకున్న ట్రైకార్ లోన్స్ 90 శాతం సబ్సిడీతో మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముర్ల జగపతి రెడ్డి, మండల నాయకులు కనుగుల రవీంద్రారెడ్డి, కథల గణేష్ రెడ్డి, అందాల రామిరెడ్డి, కనుగుల స్వాతి, కెచ్చల దుర్గ, ముర్ల శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో జాతీయ స్థాయి సింపోజియం

**మహిళా సాధికారతకు సావిత్రిబాయి పూలే ఆదర్శం**

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



సమాజ నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని, వృత్తి–వ్యక్తిగత జీవితాల మధ్య సమతుల్యత సాధించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. శనివారం స్థానిక రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాల (అటానమస్) లోని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకునిమహిళా విద్యావేత్తల సాధికారత –వృత్తిపరమైన, వ్యక్తిగత సమతుల్యత అంశంపై హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన జాతీయ స్థాయి సింపోజియంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా రావిపాటి శైలజా మాట్లాడుతూ, మహిళలు తమ రాజ్యాంగ హక్కులు, ఆర్థిక అక్షరాస్యతతో పాటు పి వో ఎస్ హెచ్ యాక్ట్ –2013పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అధ్యక్ష ప్రసంగంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె. మాట్లాడుతూ, దేశంలోని పురాతన రెసిడెన్సీ కళాశాలల్లో ఒకటైన ఈ సంస్థ మహిళా అధ్యాపకుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం కళాశాలలో క్రెచ్ (బేబీ కేర్ సెంటర్) ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి టి. శ్రీదేవి మాట్లాడుతూ, రాజమండ్రి గడ్డ నుంచి దుర్గాభాయి దేశ్‌ముఖ్ వంటి మహనీయులు మహిళా చైతన్యానికి దారితీశారని గుర్తుచేశారు. సి సి ఈ –ఏపీ అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. తులసి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తి వల్లే నేడు మహిళలు విద్యారంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. మహిళా అధ్యాపకులు మెంటర్లుగా, పరిపాలకులుగా బహుముఖ పాత్రలు పోషిస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి. విజయ నిర్మల అక్షరాస్యత ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని, సామాజిక–ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డంకి కాకూడదన్నారు.2012 డీఎస్సీ ద్వారా తెలుగు పండితులుగా నియమితులైన ఝాన్సీ శిరీష ని డాక్టర్ రాయపాటి శైలజ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె. తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ పి. సురేఖ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. దుర్గలక్ష్మి, నిడదవోలు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రుద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సుకు జీఆర్‌టీ జువెలర్స్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సహకారం అందించాయి.

## హిందూ బంధువులు–ఐక్యం కండి.

**జైశ్రీరామ్ నామస్మరణతో మారుమోగిన చింతూరు.**
**ఆర్ ఎస్ ఎస్ వంద వసంతాలు పూర్తి కార్యక్రమం.**
**ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వజానంద సరస్వతిచిన్మయ.**
**ప్రజా భూమి ప్రతినిధి చింతూరు.**



హిందుత్వం.హిందువులందరూ ఏకంకండి సనాతన ధర్మాన్ని కాపాడండి.సనాతన హిందు ధర్మం, హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం. అటువంటిహిందూ సమసమాజాన్ని చైతన్యవంతం చేసి, సమైఖ్యపరచి, మన సంఘటన ద్వారా విశ్వగురువుగా నిర్మాణంచేయాలనే లక్ష్యంతో.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. ఆర్.ఎస్.ఎస్. 1925 సంవత్సరం లొ ప్రారంభించబడినది. సంఘ ప్రయాణంలో 100 సంవత్సరాల నిరంతర కృషి, మన సఫల కార్యాన్ని గుర్తు చేసుకుంటూ భవిష్యత్సాధానా మార్గాన్ని కోరుకుంటూ, హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది. ఈ హిందూ సమ్మేళనానికిహిందూ బంధువులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని హిందూ సంఘటనం ద్వారా మన ఐక్యతను, సమరసతను కాపాడుకోవడం ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త మాట్లాడుతూ శ్రీ పూజ్య స్వామిని పూర్వజానంద సరస్వతిచిన్మయ మిషన్, ఏలూరు–హైందన చైతన్య మే భారత సంక్షేమం–భారత సంక్షేమమే లోక కళ్యాణంగడప లోపలే మన కులం – గడప దాటితే మనమంతా హిందూవులం హిందువుగా జీవించుదాం – హిందువునని గర్వించుదాం,మన కులాలు, ప్రాంతాలు, వృత్తులు, పార్టీలు వేరైపా మనమంతా హిందువులం అనే భావనతో కలిసిజీవించినప్పుడే మన దేశాన్ని, సంస్కృతిని, ఆలయాలను, అడబిడ్డలను మనం కాపాడుకోగలం.అనంతరం ఈ కార్యక్రమంలో చింతూరు పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే కార్యక్రమ కమిటీని విచ్చేసినటువంటి వక్తల్ని సన్మానించారు. చింతూరు లో ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఈ కార్యక్రమ సారథి అయిన డాక్టర్. గంగాధర్ హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ అధికార కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శించే ఫోటో ఫ్లెక్సీ లలో



**ప్రోటో కాల్ ఖచ్చితంగా పాటించండి..**
**జిల్లా రెవెన్యూ అధికారి జే. వెంకట్రావు**
**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సందర్భంగా ప్రదర్శించే ఫోటో ఫ్లెక్సీలలో ప్రొటోకాల్ నిబంధలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో ఆయన పిఠాపురం నియోజకవర్గంలోని తహసీల్దార్ లు, యంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, విఆర్ఓలలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శుక్రవారం పిఠాపురం అంబేడ్కర్ భవన్ లో జరిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఫ్లెక్సీ ల ఏర్పాటు అంశంలో ప్రోటోకాల్ సక్రమంగా అమలు కాలేదన్న అభ్యంతారాలు వ్యక్తమైన నేపధ్యంలో ఈ సమావేశం నిర్వహించి అధికారులకు ప్రోటోకాల్ నిబంధనల అమలు స్పష్టమైన ఆదేశాలు జారీసారు. ఈసందర్భంగా ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు నిర్వహించే సందర్భాలలో ప్రజాప్రతినిధులకు పాటించవలసిన ప్రొటోకాల్ మర్యాదలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అధికారులు తూచ తప్పకుండా ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రొటోకాల్ అమలు పర్యవేక్షణకు కలెక్టరేట్ లో ప్రత్యేక సెక్షన్స్ ఉందని, అధికారులు ఫ్లెక్సీ లు, ఇతర ప్రదర్శన ఐటమ్ లను ఏర్పాటు చేసే ముందు ఈ సెక్షన్స్ పరిశీలన, క్లియరెన్స్ పొందాలని ఆదేశించారు. అధికారులు ఎవరైనా ప్రొటొకాల్ నిబంధనలను ఉల్లంఘించి, అవాంఛిత వివాదాలు, ఉద్రికతలకు దారితీసినందుకు బాద్యులైతే తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు చేపడతామని హెచ్చరిక జారీ చేశారు.

## 104 వాహనాలలో పనిచేసే వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి.

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



104 వాహనాలలో పనిచేసే వైద్య సిబ్బంది పలురకాల సమస్యలతో తమామవుతున్నారని, 104 వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలనీ జిల్లా అధ్యక్షులు కోట్ల.పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం రాష్ట్ర కార్యాచరణలో భాగంగా నూతన జిల్లా పోలవరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారిణి డాక్టర్ పి. సరిత కు 104 వాహనాలలో పనిచేసే వైద్య సిబ్బందికి ఉన్నటువంటి సమస్యలు మీద, చింతూరు 104 సిబ్బంది చింతూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఆఫీసు నందు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భవ్య యాజమాన్యం తగ్గించిన వేతనాలు సవరించి పూర్తి వేతనాలు చెల్లించాలనీ, దానితో పాటుగా ప్రభుత్వం కూడా జీతాలు పెంచే ఆలోచన చెయ్యాలనీ, తొలగించిన క్యాజువల్ లీవ్ లు పునారిద్ధరించాలనీ, ప్రభుత్వ సెలవు 104 కి కూడా వర్తింప చెయ్యాలనీ, తొలగించిన బఫర్ సిబ్బందిని తిరిగి నియమించి ఉద్యోగుల మీద పని ఒత్తిడి తగ్గించాలనీ, కావున పునరాలోచన చెయ్యాలనీ,104 లొ పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు స్లాబ్ అమలు కి చర్యలు తీసుకోవాలనీ, 104 డేటా ఎంట్రీ ఆపరేటర్ కి ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ జీవో నెంబర్ 7. ప్రకారం 18,500 వేతనాలు ప్రభుత్వం సవరించాలనీ, భవ్య యాజమాన్యం 104 మీద చేస్తున్న చర్యలు మీద ప్రశ్నించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీద అక్రమ సస్పెన్షన్ రద్దు చెయ్యాలనీ, ఉద్యోగులు కి జీత భత్యాలు వివరాలు తెలిపే పే స్లిప్ లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలనీ, ప్రజలకు మందులు 104 వాహనము లొ తగినన్ని సరఫరా చెయ్యాలనీ తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పేర్కొన్నారు.

## అరకు పార్లమెంట్ సభ్యురాలని కలిసిన మండల టిడిపి శ్రేణులు

**ప్రజాభూమిప్రతినిధి,కూనవరం..**



మండలంలోని తెలుగుదేశం నాయకులు రంపచోడవరం లో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తెలుగుదేశం పార్టీ జిల్లా అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు మోజోరు.తేజోవతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, మండలంలోని అభివృద్ధి పనులు పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి ఇంటి స్థలాలు పార్టీలో కొంతమంది నాయకులు కార్యకర్తలు నడవడి గురించి అలాగే ప్రతి కార్యాలయంలో ఇంకా వైసీపీ పాలనా నడుస్తుందని వారికి వివరించడం జరిగింది టీడీపీ మండల ప్రసిడెంట్ యడవల్లి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమా, మండల కార్యనిర్వహణ కార్యదర్శి మడకం వెంకటేశ్వర్లు (చిన్ని ),సోడే మధు స్టేట్ ఎస్టి సెల్ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## ప్రాణ ప్రాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సిహెచ్ లో ఎమర్జెన్సీ ఆపరేషన్

**డా. ఎన్టీఆర్ వైద్య సేవా వర్తింపు**
**జనరల్ సర్జన్ డా. కె మహేష్ బాబు..**
**ప్రజాభూమి ప్రతినిధి,కూనవరం.**



మండలంలోని ప్రాణ ప్రాయస్థితిలో ఉన్న వ్యక్తికి సిహెచ్ సీ లోఎమర్జెన్సీ గా ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రం లో నివాసం ఉంటున్న కూనారాపు రంగారావు అనే వ్యక్తి కి ఆకస్మికంగా మూత్ర ద్వారం మూసుకు పోవడంతో ఇబ్బంది తో అది గమనించిన అతని కుటుంబ సభ్యులు రాత్రి మండలంలోని కోతుల గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారు.వెంటనే సీ. హెచ్. సీ. సూపరింటెండెంట్ జనరల్ సర్జన్ డా. కె. మహేష్ బాబు పేషెంట్ పరిస్థితి చూసి వెంటనే ఆపరేషన్ చేయాలని లేకపోతే ప్రాణానికే ప్రమాదమని తెలిపారు. వెంటనే ఆసుపత్రి లో రంగారావు కు ఆపరేషన్ చేసిప్రాణ ప్రాయస్థితి నుంచి బయటవేశారు. ఇలాంటి కేసులు అరుదుగా జరుగుతాయని ఎమర్జెన్సీ సర్క్యూమసిషన్ కేసుగా అంటారని జనరల్ సర్జన్ డా. కె. మహేష్ బాబు ప్రస్తుతం రోగి పరిస్థితి బాగానే ఉందని తెలిపారు. ఈ వ్యక్తికి డా. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆపరేషన్ చేసినట్లు ఆయన తెలిపారు.

## యువతకు సముచిత స్థానం టిడిపి తోనే సాధ్యం

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



యువతను ప్రోత్సహించడం ద్వారా ఉత్తమ సమాజం నిర్మించడానికి దోహదపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనని యువగలం ప్రతినిధి కాకర్ల సత్యాంధ్ర కుమార్ తెలిపారు. శనివారం తాడేపల్లిలోని ఎస్ ఆర్ కన్వెన్షన్లో కమ్మ కార్పొరేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవములో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదేళ్ల బ్రహ్మయ్య చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం టీడీపీ యువ నాయకులు దోసకాయపల్లి సొసైటీ చైర్మన్ సూదిన గంగాధర్, కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ యువనాయకులు కాకర్ల సత్యేంద్ర తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## ఇండో టిబెటెన్ బోర్డర్ పోలీస్ ఉద్యోగం సాధించిన పెట్టా అరుణ్

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి,**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విలసవిల్లి గ్రామం భీమ్ నగర్ లో పెట్టా బాలాజి కుమారుడు పెట్టా అరుణ్ ఇండో టిబెటెన్ బోర్డర్ పోలీసు ఉద్యోగం సాధించడంతో స్థానిక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్తులు అరుణ్ ని గణంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్ సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సలాది సతీష్.నల్లా చంద్ర' నందుల సత్య ' చీకురుమెల్లి సువర్ణరాజు ' వస్కా మల్లేశ్వరావు ' వజ్రపు విజయ్ ' పెదపూడి నాగభూషణం' పెట్టా వర్ధన్. బీర వెంకట్రావు 'సిహెచ్ నాగరాజు 'వి. బల్లా తదితరులు పాల్గొన్నారు. (పెట్టా అరుణ్ తండ్రి వి.ఆర్ ఓ తల్లి అంగన్ వాడి టీచర్ సోదరుడు సచివాలయం ఉద్యోగి ) ఈ ఉద్యోగం సాధించడం వల్ల అటు సమాజం ఇటుస్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రేఖపల్లి లో ఘనంగా ఆర్ఎస్ఎస్ నూరు వసంతాల వేడుక

**ప్రజాభూమి, ప్రతినిధి,వి.ఆర్.పురం.**



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ( ఆర్ ఎస్ ఎస్) నూరు వసంతాల వేడుకల్లో భాగంగ శనివారం మండల కేంద్రం రేఖపల్లి కోట మైసమ్మ ఆలయం ప్రాంగణంలో హిందూ సమ్మేళనం శతజయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా విఆర్ పురం రామాలయం నుండి రేకపల్లి మైసమ్మ ఆలయం వరకు ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమ్మేళన సభలో మహిళా వక్త వనవాసీ ధర్మా రక్షా సమితి వనవాసీ కళ్యాణ ఆశ్రమము పెద్దలు పద్మావతి, సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి జిల్లాల ధర్మ ప్రచారక్ టిపీవీ జగన్నాద్ పాల్గొని ప్రసంగించారు. హిందూ ధర్మ ధార్మిక పరిరక్షణ కోసం హిందూ ధార్మిక సంప్రదాయాలు విలువలు పాటిస్తూ మన తరువాత తరం వారికి సంప్రదాయం విలువలు తెలియ చేయాలని పద్మావతి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి జిల్లాల ధర్మ ప్రచారక్ టి పీ వి జగన్నాద్, హిందూ బంధువులు పెద్దలు ఆర్ ఎస్ ఎస్ విశ్వ హిందు పరిషత్ సమరసత ఫౌండేషన్ స్తానిక పెద్దలు బొర్రా కామేశ్వరి, శివరామ కృష్ణయ్య, సాయి రామ్, టిడిపి నాయకులు బొర్రా నరసింహరావు, ఎస్ రాజేంద్రప్రసాద్, ముత్యాల వెంకటేశ్వర్లు, బిజెపి అధ్యక్షులు రాంబాబు, ఇందారావు ప్రసాద్ శంకర్రావు, పేడపెట్లా రాములు, సుహాసిని, బొర్రా వాసు, స్వాతి, బొడ్డు వరలక్ష్మి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వాదశ జ్యోతిర్లింగ రుద్రయాగంలో లక్ష రుద్రాక్ష పూజ

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



తాళ్ళపూడి మండల కేంద్రం శ్రీ ఉమామహేశ్వ స్వామి వారు ఆలయంలో బ్రాహ్మశ్రీ జంధ్యాల గంగాధర్ శర్మ ఆధ్వర్యంలో మహా వైభవంగా జరుగుచున్న ధ్వాదశ జ్యోతిర్లింగ రుద్రయాగంలో శనివారం లక్ష రుద్రాక్షలు తో మహా శివునికి ప్రత్యేక పూజా నిర్వహించారు. శుక్రవారం నుండి తాళ్ళపూడి గ్రామం పండితుల వేద మంత్రోచ్ఛరణతో మారుమ్రోగుతుంది. భక్తులు దంపతులు గా ఉదయం నుండి సాయంత్రం వరకు ధ్వాదశ జ్యోతిర్లింగ రుద్రయాగంలోను, సాయంత్రం మహా రుద్రహోమం లో పాల్గొన్నారు. ఆదివారం ఈ యాగంలో భాగంగా లక్షపుష్పాలతో పుష్పఅర్చన జరుగుతోందని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని అర్చకులు అశ్వని కుమార్ తెలిపారు.

## సమిష్టిగా ముందుకు సాగుదాం..

**కార్యకర్తలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటా...**

**పార్టీశ్రేణులు అందరూ ఐక్యంగా ఉండాలి..**

**అరకు పార్లమెంట్ తెదేపా అధ్యక్షురాలు ఎమ్.తేజోవతి**

**ఎమ్మెల్యే, రాష్ట్రఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి**



**ప్రజాభూమి ప్రతినిధి,రంపచోడవరం**

తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని నమ్ముకున్న వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెదేపా అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎమ్. తేజోవతి అన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో శనివారం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్ సౌజన్యంలో తెదేపా నియోజకవర్గ స్థాయి నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధ్యక్షురాలుగా పోలవరం జిల్లాలో అడుగు పెట్టిన ఎమ్.తేజోవతిని ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి నామినేటెడ్ సభ్యులు ,మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులను పరిచయం చేశారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తానని తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకు పని చేస్తానని పేర్కొన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకువెళ్లటంలో పార్టీ శ్రేణులు సంయుక్తంగా పని చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో అభివృద్ధి సంక్షేమ రంగాల్లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలు అన్నీ అమలు చేశామన్నారు.పరిపాలన సౌలభ్యం రీత్యా పోలవరం జిల్లా చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే అన్నారు. ప్రతీ నెలా రెండో శనివారం, ఆదివారం మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎలాంటి సమస్య లు ఉన్నా స్థానికంగా పరిస్కారం కాకపోతే తన దృష్టిలో పెట్టాలని సూచించారు. తన వంతుగా పరిస్కార చర్యలు చేపడతా నని పేర్కొన్నారు. మరికొందరు వక్తలు మాట్లాడుతూ పార్టీ విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబురమేష్, ఏ పి ఐ ఐ సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, ఎ ఎం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, జె. వెంకటరమణ, పల్లాల వెంకటరెడ్డి, పొత్తూరు కాంతారెడ్డి, గురుకు శేషు. కుమార్, గోళ్ళ చంటిబాబు, జమాల్ ఖాన్, బొర్రా నరేష్, బొల్లా పుల్లయ్య, యడవల్లి భాస్కర్, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, కుంజం బాపన్నదొర, కె. పోశమ్మ, రత్నకుమారి, లోవమ్మ, రాంబాబు, మల్లేశ్వరరావు, సొసైటీ చైర్మన్లు పాము అర్జున్, మాగపు బాబురావు, సీనియర్ నాయకులు దంతులూరి శివాజీ రాజు, గణజాల తాతారావు, రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, మువ్వా శ్రీను, మధు, బాపిరాజు, మాజీ ఎంపీపీ తీగలప్రభ, బుల్లియమ్మ, నిరంజనీ దేవి, చోటు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ విషయంలో ప్రజల బాధ్యతగా ఉండాలి

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



పరిసరాలు పరిశుభ్రత పై ప్రజలు కూడా భాద్యత వహించాలని, రోడ్ల పై తుక్కు వేయకుండా పంచాయతీ ట్రాక్టర్లకు అందించాలని తాళ్లపూడి పంచాయతీ కార్యదర్శి సుభద్ర కోరారు. తాళ్లపూడి ఎంపీడీఓ వేణు గోపాలరెడ్డి ఆదేశాల ప్రకారం తాళ్లపూడి పరిధి లోని యేటి గట్టు రహదారి లో పేరుకు పోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టామని కార్యదర్శి సుభద్ర తెలిపారు.

## దెందులూరులో అంబరాన్నంటిన సంబరాలు
## చింతమనేనికి శుభాకాంక్షలు వెల్లువ

**ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**



దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జన్మదిన పురస్కరించుకొని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, దెందులూరు నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ , రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఏలూరు జనసేన ఇంచార్జ రెడ్డి అప్పలనాయుడు, రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ దెందులూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిల్లపల్లి పార్థసారథి, ఏలూరు టౌన్ టిడిపి ప్రెసిడెంట్ చౌదరి వెంకటరత్నం నాయుడ, మాజీ ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్, అమరావతి ప్రసాద్ , ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, ఏలూరు బిషప్ సెక్రటరీ ఫాదర్ థామస్ స్టీవెన్, ఫాదర్ రాజు, వికార్ జనరల్ ఫాదర్ బాల, జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావ, నూజివీడు డిఎస్పి కే వి వి ఎన్ వి ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా విద్యుత్ శాఖ సూపర్ఇంటెండింగ్ ఇంజనీర్ సాల్మన్ రాజు, డి ఈ అంబేద్కర్, దెందులూరు నియోజకవర్గ మండల పార్టీల అధ్యక్షులు, పలు సొసైటీల చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు సహా పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు అభిమానులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఎంతో అభిమానంతో తరలివచ్చిన దివ్యాంగుల వద్దకు సభా వేదిక వద్ద నుంచి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా వారి వద్దకే తరలి వెళ్లి కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి వారికి అభినందనలు తెలిపారు.

## విద్య ప్రాముఖ్యతపై విద్యార్థులలో ప్రేరణ కలిగించాలి

**నూరుశాతం ఉత్తీర్ణత దిశగా ఫలితాలు సాదించాలి**

**వట్లూరు జెడ్పి స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**

**ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు**



విద్య ప్రాముఖ్యతపై విద్యార్థులలో ప్రేరణ కలిగించి నూరుశాతం ఉత్తీర్ణత దిశగా ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉపాధ్యాయులను ఆదేశించారు. పెదపాడు మండలం వట్లూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేసి, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కష్టంతో కాదు.. ఇష్టంతో చదివితే విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి ఏ రకంగా చేరుకోవచ్చో విద్యార్థులలో విద్య ప్రాముఖ్యత పై అవగాహన కలిగించాలన్నారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రేరణతో విద్యార్థులు శ్రద్ధతో చదువుతారని, దాంతో ఫలితాలు వాటంతట అవే వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో '100 రోజుల ప్రణాళిక' అమలుపై అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. తరగతిలో విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారు ఏ సబ్జెక్టు లలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని, ఆయా సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు భోధన చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధన దిశగా చేపట్టిన '100 రోజుల ప్రణాళిక' విజయవంతంగా అమలు చేసి విద్యాభివృద్ధిలో ఏలూరు జిల్లాను ముందు వరస లో నిలిపి ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేసిన వారిని సన్మానించి గౌరవిస్తామని కలెక్టర్ చెప్పారు..సమావేశంలో డిఈఓ వెంకటలక్ష్మమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో సంక్రాంతి సంబరాలు,గణతంత్ర దినోత్సవ వేడుకలపై వివిధ శాఖలతో సమీక్ష సమావేశం.

**జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



పిఠాపురంలో ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకూ సంక్రాంతి సంబరాలు, 9వ తేదీన ఉపముఖ్యమంత్రి పర్యటన, 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలకు వివిధ శాఖలు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అధికారులను కోరారు.శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో ఆయన జిల్లా అధికారులతో కో ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి సంక్రాంతి సంబరాలు, ఉపముఖ్యమంత్రి పర్యటన, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల నిర్వహణకు వివిధ శాఖలు చేపట్టవలసిన ఏర్పాట్లను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం వేదికగా ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకూ సంక్రాంతి సంబరాలను సాంస్కృతిక, పర్యాటక శోభ ఉట్టిపడేలా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో 27 కళారూపాలకు చెందిన సుమారు 300 కళాకారులు పాల్గొంటారన్నారు. జడ్పి సిఈఓ, పాడా ప్రోజెక్ట్ డైరక్టర్లు సమన్వయ అధికారులుగా నిర్వహించే వేడుకలకు వివిధ శాఖలు కేటాయించిన ఏర్పాట్లను చేపట్టాలని ఆయన తెలిపారు. కార్యక్రమాలు జరిగే మూడు రోజులు శాంతిభద్రతలు, సమూహాలు, వాహనాల నియంత్రణ, వాహన పార్కింగ్ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలని, అత్యవసర వెద్య సేవలతో మెడికల్ క్యాంపులు, ఆంబులెన్స్ లను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికలు, త్రాగునీరు, పారిశుద్యం అంశాలను పిఠాపురం మున్సిపల్ కమీషనర్, ఎంపిడిఓలు ఏర్పాటు చేయాలని, కల్చరల్ ఈవెంట్స్ నిర్వహణ కాకినాడ ఆర్డిఓ పర్యవేక్షించాలని కోరారు. కళాకారుల రవాణాకు అవసరమైన వాహనాలను డిటిసి, అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా ఏస్ఈ ట్రాన్స్కో సమకూర్చాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, మీడియా కవరేజి ఏర్పాట్లను డిఐపిఆర్ఓ చేపట్టాలని కోరారు. సంబరాల్లో వ్యవసాయ, పట్టు, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక, ఐసిడిఏస్ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, డిఆర్డిఏ పిడి ఈ స్టాళ్ల ఏర్పాట్లు చూడాలన్నారు. వేడకలలో గోపూజ, పిల్లలకు భోగిపళ్లు, ఫ్యాన్సీ డ్రస్ పోటీలు, పిండివంటలు, ఎడ్ల బండ్లు, పతంగులు, సంగిడీలు, రంగోలీలు వంటి అంశాలను ఎండోమెంట్స్, ఐసిడిఏస్, పంచాయితీ, మెప్మా, క్రీడలు, వ్యవసాయశాఖల అదికారులు ఏర్పాటు చేయాలన్నారు. భోజన, అల్పాహార ఏర్పాట్లను పౌరసరఫరాల అధికారులు చేపట్టాలని తెలిపారు. టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక స్టాళ్ల ఏర్పాటు ఉంటుందన్నారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 9వ తేదీన జిల్లాలో పర్యటించి సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారని, ఉదయం పిఠాపురంలో సభావేదిక వద్ద, మధ్యాహ్నం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలోను వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహిస్తారని డిఆర్ఓ తెలియజేశారు. ఉపముఖ్యమంత్రి పర్యటనకు హెలిపాడ్లు, భద్రత ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. అలాగే ఈ నెల 26వ తేదీన కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడులను జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు వివిధ శాఖల ద్వారా ఏర్పాట్లు చేపట్టాలని డిఆర్ఓ వెంకట్రావు అధికారులను కోరారు. సాంప్రదాయ పోలీస్ కవాతు, జెండా వందనం, ముఖ్య అతిధి ప్రసంగం, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన, ఉత్తమ సేవలకు అభినందన, స్టాళ్ల ప్రదర్శన తదితర అంశాలను ఆయా శాఖలు పటిష్టంగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి ఎస్.శ్రీనివాస్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, కాకినాడ ఆర్ డి ఓ ఎస్.మల్లిబాబు, ఎస్బి డిఎస్పి కె.వి.సత్యన్నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**ప్రజా భూమి ప్రతినిధి చింతూరు .**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం మరియు మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రత్న మాణిక్యం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలే కాకుండా ఆమె గొప్ప సంఘసంస్కర్త మరియు కవయిత్రి అని, 1848లో పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి మహిళల, అట్టడుగు వర్గాల విద్య, సామాజిక హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం శేఖర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, పితృస్వామ్యం, బాల్యవివాహాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్ అప్పనమ్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి కులాంతర వివాహాలను ప్రోత్సహించారని, మహిళల కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలుగు విభాగాధిపతి కె లక్ష్మీ ప్రసన్నకుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల కోసం, అనాధల కోసం శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేశారని మహిళా సేవా మండల్ స్థాపించి లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో, జి హారతి, నాగమోహన్ రావు, కె శైలజ, జి సాయికుమార్, బి శ్రీనివాసరావు, ఎన్ ఆనంద్, కె కీర్తి, ఆర్ కిరణ్మయి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం డిపోలో కండక్టర్లకు పవర్ బ్యాంక్లు పంపిణి

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



ఏపీఎస్ఆర్టీసీ రామచంద్రపురం డిపో పరిధిలో అమలులో ఆర్టీసీ కండక్టర్లకు పవర్ బ్యాంకులో అందజేశారు. ఈ మేరకు శనివారం శ్రీ శక్తి పథకంలో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం ,అధిక రద్దీని తట్టుకోవడానికి డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్ రావు ఆర్టీసీ కండక్టర్లకు 2000 ఎం ఎం హెచ్ పవర్ బ్యాంక్లు అందజేశారు . ఈ సదుపాయం అన్ని పల్లె వెలుగు బస్సులకు కలుగజేయడం జరుగిందని మేనేజర్ పేర్కొన్నారు .దీనివల్ల ప్రయాణికులకు ఏపీఎస్ ఆర్టీసీ ట్రాక్ ద్వారా బస్సు ఎక్కడ ఉన్నది అనేది తెలుసుకోవడం తోపాటు యూపీఐ పేమెంట్ కూడా త్వరితగతిని చేసుకోవడానికి వీలుంటుంది దీన్ని ఉపయోగించి కండక్టర్ల తగినంత చార్జింగ్ చేసుకోవాలని అలాగే వీటిని డ్యూటీలో జాగ్రత్తపరుచుకోవాలని ఆయన సూచించారు.

## పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై జడ్పీ చైర్పర్సన్ సమీక్ష సమావేశం

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**



జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆత్మీయ స్వాగతం పలికారు. పోలవరం నియోజకవర్గంలో జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ప్రస్తుతం అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన కార్యక్రమాలు, అలాగే కొనసాగుతున్న పనుల పురోగతిపై పోలవరం ఎమ్మెల్యే తో జడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ విస్తృతంగా సమీక్షించారు.నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన తెలియజేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లా పరిషత్ ద్వారా చేపట్టే కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలని ఈ సమావేశంలో చర్చించారు. అభివృద్ధి విషయంలో జిల్లా పరిషత్, శాసనసభ్యులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

## రాష్ట్ర పండుగగా సురసేన యానం ఆంధ్ర గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలు బ్రోచర్ ఆవిష్కరణ

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**



ఎస్.యానం బీచ్ లో 2026 సంక్రాంతి సంబరాలను కన్నుల పండుగగా నిర్వ హించడం జరుగు తుందని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనంద రావు తెలిపారు ,ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగు తుందని ఆయన తెలియజేశారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయం నందు సూరసేన యానం ఆంధ్ర గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలకు సంబంధించిన బ్రోచర్ ను అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ తో కలిసి ఆయన ఆవిష్కరిం చారు. సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ పండుగగా ప్రకటించి నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. పండుగకి వచ్చే అతిధులు అందరికీ కూడా ఏ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పండుగ మూడు రోజులు ఆహ్లాదకర వాతావర ణంలో సంక్రాంతి సంబరాలు నిర్వ హిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. పార్లమెంటు సభ్యులు హరీష్ మాధుర్ మాట్లాడుతూ ఎస్ యానం సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ పండుగ ప్రకటించి నందుకు ముఖ్యమంత్రి కి మరియు ఉప ముఖ్య మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్ర మౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి , ఆర్డీఎస్ ప్రసాద్, కంకటల రామం, గంధం పల్లంరాజు, కడలి వెంకటేశ్వర్రావు, పెచ్చెట్టి విజయలక్ష్మి, చిక్కాల గణేష్, బొర్రా వెంక టేశ్వర రావు,దేశంశెట్టి లక్ష్మీనారాయణ, చింతా శంకరమూర్తి, బొర్రా వెంకటేశ్వరరావు, యాళ్ళ సతీష్, గండి దేవి హారిక స్వామి, గొల్ల కోటి విజయలక్ష్మి, నాగమానస, కంచిపల్లి అబ్బులు, కంకిపాటి గోపి, యెదిడ శ్రీను, కర్రి రామస్వామి, గుత్తుల నాగేశ్వరరావు, నల్లా చిట్టి, నల్లా స్వామి, ఈతకోట నాగేశ్వర రావు, మాడ మాధవి, బొర్రా ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు,

## మహిళలకు సురక్షిత, ఒత్తిడి లేని పని వాతావరణం అవసరం

**లింగ భేదం లేని సమాన పని విభజనపై దృష్టి పెట్టాలి**

**విద్యతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు అవసరం**

**– రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ**

**రాజమహేంద్రవరం ప్రజా భూమి ప్రతినిధి**



మహిళలు పనిచేసే ప్రతి ప్రాంతంలో వారికి సురక్షితమైన, ఒత్తిడి లేని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ డాక్టర్ రాయి పాటి శైలజ స్పష్టం చేశారు.గురువారం స్థానిక ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలోని సెమినార్ హాల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావిపాటి శైలజా మాట్లాడుతూ, నేటి మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరోవైపు ఉద్యోగ బాధ్యతలు సమతుల్యంగా నిర్వహించాల్సిన పరిస్థితి ఉందని, ఇందుకు కుటుంబ సభ్యులు, కార్యాలయాల్లోని తోటి ఉద్యోగులు వారికి పూర్తి సహకారం అందించాలని సూచించారు.మహిళలు తమకు కలిగిన హక్కులు, వాటి ద్వారా లభించే ప్రయోజనాలను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు, విద్యార్థులు నిజ జీవితంలో ఎదుర్కొనే సమస్యలను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో మార్గనిర్దేశం చేయాలని అన్నారు.సమాజంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో లింగ భేదం కనిపిస్తోందని, ఆడ–మగ అనే తేడా లేకుండా సమానంగా పని విభజన ఉండే విధంగా దృక్పథం మారాలని సూచించారు. విద్యార్థులను బాధ్యతగల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, అందుకే వారు విద్యతో పాటు నైతిక విలువలను కూడా బోధించాలన్నారు.అదేవిధంగా మహిళలు ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నతవిద్య మండలి అధికారి కృష్ణవేణి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్. కె. , ఐ సి డి ఎస్ పిడి టి. శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## జానుబాబు కుటుంబానికి ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అండగా ఉంటాం.

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**




ఇటీవల ఆకస్మిక గా మృతి చెందిన ఏలేశ్వరం కి చెందిన న్యాయవాది బాధ జానుబాబు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం అన్నారు . ఏలేశ్వరంలోని జానుబాబు నివాసంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు మాట్లాడుతూ అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా జాను బాబు కుటుంబానికి రావలసిన నిధులను వెంటనే మంజూరు చేయిస్తామని, కుమార్తె చదువుకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య, బుగతా శివ, న్యాయవాదులు అవసరాల దేవి, బి మధుబాబు, పలివేల నాగేంద్ర రాజు, ఏ మల్లేశ్వరరావు, బి అశోక్, జి కిషోర్, ప్రసాద్, న్యాయవాద గుమస్తాలు ఉన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించవలసిన సెస్ బకాయిని చెల్లించండి...

**ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాదంకి...**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



తూర్పుగోదావరిజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలంకి. నాగరాజు శనివారం ఏలేశ్వరం నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ పి సూర్య ప్రకాశ రావు ని కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ కు చెల్లించ వలసిన సె%ష్ట్ర%స్ బకాయిలు చెల్లించ వలసినది గా కోరుట జరిగింది సుమారు 50,00000/– వరకు బకాయిలు ఉన్నాయని వివరించారు. బాకాయలలో కనీసం 2500000/– చెల్లించ వలసినది గా కోరియున్నారు . సిబ్బంది జీతాలకు ఇబ్బంది ఉన్నందున త్వరితగతిన సెస్ బకాయిలు చెల్లించ వలసినది గా కోరారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం నగర్ పంచాయతీ కమీషనర్ పి సూర్య ప్రకాశ రావుసానుకూలంగా స్పందించి సిబ్బందితో చర్చించి సెస్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పోలంకి నాగరాజు తో కలసి ఏలేశ్వరం గ్రంథపాలకుడు కవికొండల సత్యనారాయణ పాల్గొన్నారు.

# కులాలకు అతీతమైన నాయకత్వమే నిజమైన ప్రజాస్వామ్యం





**కులాలకు అతీతమైన నాయకుడు జగనన్న**

**ప్రజల మేలు, రాష్ట్ర అభివృద్ధి కోసం జగనన్న నాయకత్వం అవసరం**

**కువైట్‌లో జరిగిన ప్రవాసాంధ్ర రెడ్డి సంఘు సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి&ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి**

ప్రజాభూమి, పుట్లూరు

కులాలకే పరిమితమైన రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయని, అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే నాయకత్వమే నిజమైన ప్రజాస్వామ్యానికి పునాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు.కువైట్‌లో ప్రవాసాంధ్ర రెడ్డి సంఘం – కువైట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.రెడ్డి సమాజం చరిత్రపరంగా ఒక కులాని కి మాత్రమే పరిమితం కాకుండా, సమాజానికి దిశానిర్దేశం చేసిన నాయకత్వాన్ని అందించిందని ఆయన పేర్కొన్నారు. ఆలోచన, త్యాగం, సిద్ధాంతం, రాజ్యాంగ విలువలు, మానవత్వం వంటి విలువలను తరతరాలుగా దేశానికి అందించిన ఘనత రెడ్డి సమాజానిదని తెలిపారు.చరిత్రలో రెడ్డి నాయకత్వం సమాజానికి దిశానిర్దేశం చేసిన విలువలు, ఆలోచనా శక్తి, ప్రజల పట్ల బాధ్యతతో గుర్తింపు పొందిందని నాయకులు పేర్కొన్నారు. అదే సంప్రదాయం నేటి రోజుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం, సమానత్వం, రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ కొనసాగుతోందని అభిప్రాయం వ్యక్తమైంది.యోగి వేమన సమాజానికి సత్యం, సమానత్వం, ఆలోచనా స్వేచ్ఛను బోధించి ప్రజలను చైతన్యపరిచారని యోగి వేమనను సాంబశివారెడ్డి గుర్తు చేశారు. అదే తరహాలో నేటి రోజుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి నిజాన్ని నిర్భయంగా మాట్లాడే నాయకుడిగా నిలుస్తున్నారని అన్నారు. విలువలు, ధైర్యం, ప్రజల పట్ల నిబద్ధతే ఈ నాయకత్వానికి బలం అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య పోరాట కాలంలో బుడ్డా వెంగల రెడ్డి బ్రిటిష్ పాలనకు ఎదిరించి త్యాగస్ఫూర్తిని చాటారని తెలిపారు. అదే విధంగా నేటి రాజకీయ పోరాటాల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత ఇబ్బందులు, రాజకీయ సవాళ్లు ఎదురైనా ప్రజల విశ్వాసాన్ని వదలకుండా ధైర్యంగా నిలబడుతున్నారని పేర్కొన్నారు.రైతులు, కార్మికులు, పేదల హక్కుల కోసం తరిమెల నాగిరెడ్డి సిద్ధాంతపరంగా పోరాడారని ఆయన గుర్తు చేశారు. నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అదే సిద్ధాంతం ఆచరణలోకి వచ్చి, రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఆర్థిక భద్రత, పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని తెలిపారు. ఇది సిద్ధాంతాన్ని పాలనగా మార్చిన స్పష్టమైన ఉదాహరణగా పేర్కొన్నారు.దేశానికి రాజ్యాంగ గౌరవాన్ని చాటిన నేతగా నీలం సంజీవరెడ్డి పాత్రను గుర్తు చేస్తూ ఆయన వ్యాఖ్యానించారు. అదే విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా వ్యవస్థల పట్ల గౌరవం, ప్రజాస్వామ్య విలువలు, పారదర్శక పాలనకు నిబద్ధుడిగా ఉన్నారని తెలిపారు.ప్రజల కోసం పాలనకు ఆదర్శంగా నిలిచిన డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి సంక్షేమ పాలనను గుర్తు చేస్తూ ఆయన అన్నారు. ఆ సంక్షేమ విధానాలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మరింత విస్తృతంగా, వివక్ష లేకుండా కొనసాగాయన్నారు.

**రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపే నాయకత్వం – జగనన్న**

సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయం చేసిన పాలన ద్వారా పేదల జీవితాల్లో భరోసా కల్పించడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి బలమైన పునాది వేయగల నాయకత్వం అవసరమని తెలిపారు. ఈ దిశగా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం రాష్ట్రానికి మళ్లీ అవసరమని స్పష్టం చేశారు.ప్రజల పక్షాన నిలబడి కూటమి పాలనలో జరుగుతున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికు ఎన్ఆర్ఐలు మద్దతుగా



నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రజల హక్కులు, ప్రజాస్వామ్య విలువలను కాపాడే ఈ పోరాటంలో విదేశాల్లో ఉన్న మన వాళ్ల భాగస్వామ్యం కూడా కీలకమని స్పష్టం చేశారు.

**కులాలకు అతీతమైన నాయకుడు జగనన్న**

కుల రాజకీయాలకు అతీతంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిందన్నారు. పేద–ధనిక, గ్రామీణ–పట్టణం, వెనుకబడిన తేడా లేకుండా పాలన అందించడమే ఆయన నాయకత్వానికి ప్రత్యేకతన్నారు. కుల ప్రాతిపదికన కాదు, ప్రజల అవసరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే దృక్పథం ఆయన పాలనలో స్పష్టంగా కనిపించదన్నారు. అందుకే జగనన్న అన్ని వర్గాల ప్రజల నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు.తాను రాజకీయాల్లో ఎప్పుడూ కుల ప్రాతిపదికన ఆలోచించలేదని, తన వ్యక్తిగత జీవితంలోనే కుల వివక్షను తిరస్కరించినట్టు ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ వర్గానికి చెందిన జొన్నలగడ్డ పద్మావతి తన జీవిత భాగస్వామి అని, ఆమె ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.చరిత్ర అనేక గొప్ప నాయకులను చూపించిందని, అయితే కొద్ది సందర్భాల్లో మాత్రమే మన కళ్లముందే నిలిచే ప్రత్యక్ష ఉదాహరణ కనిపిస్తుందని ఆయన అన్నారు. నేడు రెడ్డి సమాజం అందించిన విలువలు, ధైర్యం, మానవత్వానికి ప్రత్యక్ష ఉదాహరణగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలుస్తున్నారని పేర్కొన్నారు.విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ సామాజిక సేవ, సహాయ కార్యక్రమాలు, సంఘీభావంతో ముందుకు సాగుతున్న ప్రవాసాంధ్ర రెడ్డి సంఘం – కువైట్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సేవాభావంతో పనిచేసే ఇలాంటి సంఘాలే సమాజానికి నిజమైన బలమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు.కువైట్‌లో ప్రవాసాంధ్ర రెడ్డీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అహ్మది ప్రాంతంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆడిటోరియంలో రెడ్డి గారి సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించామని అసోసియేషన్ అధ్యక్షుడు నాయని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ అంబాసిడర్ పరిమిత త్రిపాటి, వైఎస్సార్‌సీపీ ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, అతిథులుగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్., కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, దుబాయ్ రెడ్డి సంఘం అధ్యక్షుడు గాడి రెడ్డయ్య రెడ్డి, దుబాయ్ ప్రముఖ వ్యాపారవేత్త సుధాకర్ రెడ్డి హాజరయ్యారు.



## శ్రీవారి భక్తులకు అన్న ప్రసాద వితరణ..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరి మండల పరిధిలోని చిన్న రామాపురం టిడిపి సీనియర్ నాయకులు ఎస్.ఆర్. మూర్తి , శ్రీనివాసమంగాపురం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజా రాయల్ ఆధ్వర్యంలో శ్రీవారి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆరోగ్యంగా ఉండి మరింత ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షిస్తూ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లువారు తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదిన రోజుల సందర్భంగా చుట్టుపక్కల ప్రాంతాల నుండే కాక తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి శ్రీవారి భక్తులు తిరుమల శ్రీవారి దర్శనానికి శ్రీవారి మెట్టు మార్గం గుండా కాలినడకన తిరుమలకు వెళ్లే వారికి శనివారం అన్న ప్రసాదంకార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబం ఆయురారోగ్యాలతో ఉంటూమరింత ఉన్నత పదవులు పొందాలని, రానున్న మంత్రివర్గ విస్తరణలో పులివర్తి నానికి మంత్రి పదవి వరించాలని ఆకాంక్షిస్తూ, వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వెయ్యి మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహేష్, కమలనాభుడు, వాసు, దామోదర్, గురునాథ్, భానుప్రియ, జయశ్రీ, తేజ,నవీన్,సుమంత్ పాల్గొన్నారు.

## గంజాయి మహమ్మారి నుండి భావితరాలను కాపాడుకోవాలి

### యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



గంజాయి మహమ్మారి నుండి భావితరాలను కాపాడుకోవాలంటూ ఆర్డీవో అనుపమకు యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం వారు విన్నవించుకున్నారు. సామాజిక స్పృహతో ప్రస్తుత సమా జంలో ముఖ్యసమస్య అయినటువంటి గంజాయి, డ్రగ్స్ నుండి విద్యార్థులను చైతన్య పరచ డం కోసం సమాజం, తల్లిదండ్రుల బాధ్యతలను తెలియజేయడం కోసం భావి భారత పౌరులను గంజాయి మహమ్మారి నుండి కాపాడుకుందాం అనే కరపత్రాలను ఆర్డీవో చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత గంజా యి బారిన పడివారి యొక్క భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారన్నారు. యూటీఎఫ్ సామా జిక స్పృహతో ఇటువంటి చైతన్య కార్యక్రమాలను అవలంబించడం అభినందనీయమన్నారు. పోలీసుల సహాయంతో అనేక కార్యక్రమాలు నిర్వహించి తల్లిదండ్రులను విద్యార్థులను చైతన్య పరచడంలో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మణిగండన్, జిల్లా కార్యదర్శి వంశీకష్ణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రవీంద్రబాబు, జయరాజ్, నగరి మండల అధ్యక్షులు, సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, విజయపురం మండల అధ్యక్షులు సురేష్ బాబు, సభ్యులు మునిరత్నం, .కుప్పరాజు, యువరాజు, జి.జనార్ధ న్, శ్రీనివాసులు, జనార్ధనన్, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన శనివారం అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతపురము జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు కేశవరెడ్డి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, పలువురు జడ్పిటిసిలు, ఎంపీపీలు, జడ్పీ సీఈవో శివశంకర్, ఉమ్మడి జిల్లాల ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు. ముందుగా మహిళలను విద్యావంతులను చేయడానికి సమాజ కట్టుబాట్లను కాదని సాహసం చేసి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు పొందిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి సర్వ సభ్య సమావేశ ప్రారంభానికి ముందు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన 15వ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, గత ప్రభుత్వంలో నిర్లిప్తత వలన నిలిచిన పనులు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో వేగవంతంగా ప్రజల సంతృప్తి మేరకు అమలు చేస్తున్నామని అన్నారు. జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు కింద పలు పనులు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రాష్ట్ర వాటాను కేంద్ర మ్యాచింగ్ గ్రాంట్ నకు అనుసంధానంతో విడుదల చేయనందున కేంద్ర నిధులు విడుదల కాకపోవడం జరిగిందని, అందువలన పలు ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారం సమన్వయంతో నిధులు మంజూరుతో పనులు వేగవంతం చేశామని తెలిపారు. అనంతపురం ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వివరిస్తూ జేజేఎం కింద పనులకు 2019- 2024 సం.లో 29 కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో




ఇప్పటికే సుమారు 72 కోట్లు వెచ్చించి మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. సత్యసాయి త్రాగునీటి కొరకు పలువురు సభ్యులు కోరగా, పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 2634 కోట్ల రూపాయల జేజేఎం పనులకు ప్రతిపాదనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని అధికారులు తెలిపారు. జిల్లా పరిషత్ సాధారణ నిధులు 6 కోట్లు మంజూరు అయినా కూడా గౌరవ సభ్యుల గౌరవ వేతనాలు 5 నెలల మాత్రమే చెల్లించడంపై పరిశీలించి మిగిలిన పెండింగ్ వేతనాలు త్వరగా చెల్లించాలని ఎంపీ తెలిపారు. క్లాప్ మిత్ర, పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు సిఎఫ్ఎంఎస్ లో ఉన్న వాటిని త్వరితగతిన చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. రైతులకు మంచి మద్దతు ధరతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని అన్నారు. బొప్పాయికి ఎరువులు అందించాలని కోరిన సభ్యుల కోరిక మేరకు అదనంగా కావాలని రాష్ట్రానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఎంతో నాణ్యమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం మంత్రి లోకేష్ గారి సారథ్యంలో అమలు చేస్తున్నారని, విద్యార్థులకు సకాలంలో యూనిఫాం, బుక్స్ కిట్ అన్ని ఇస్తున్నారని విద్యావ్యవస్థకు ప్రాధాన్యత గా అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నారని, కానీ అనంతపురం జిల్లాలో బడి భోజనంలో కోడి గుడ్డు పంపిణీ అస్తవ్యస్థంగా ఉందని అధికారులు పర్యవేక్షించాలని కోరగా, కలెక్టర్ మాట్లాడుతూ సదరు అంశంపై వేరే శాఖల అధికారులతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించి సక్రమంగా అమలుకు పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, పలువురు జడ్పీటీసీలు పలు అంశాలపై లేవనెత్తిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ జిల్లాలోని ఎన్టీఆర్ వైద్య సేవలు నెట్వర్క్ ఆసుపత్రుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా అన్ని ఆసుపత్రుల్లో, ముఖ్య కార్యాలయాల్లో ప్రదర్శించాలని సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను చాలా తొలగించారని, కొత్త పెన్షన్లు ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నించగా, సంబంధిత అధికారులు, కలెక్టర్ వివరిస్తూ కొత్త పెన్షన్ల కోసం పీజీఆర్ఎస్ లో, కార్యాలయానికి అందినవి అన్ని కలిపి సుమారు 7800 ఉన్నాయని, ప్రభుత్వం నుండి కొత్త వాటిని రిలీజ్ చేసిన వెంటనే పంపిణీ చేస్తామని, ఇప్పటి వరకు నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 7237 పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన వారికి సంబంధించి వారి కుటుంబంలో స్పౌజ్ నకు మరుసటి నెలలోనే పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. తప్పుడు మెడికల్ ధృవ పత్రాలు సమర్పించి పెన్షన్ పొందుతున్న వాటి ఆరోపణలపై వెరిఫై చేసిన వాటిని రీ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందని, అర్హులైన వారి పెన్షన్లు ఎవ్వరివి తొలగించలేదని, ఇప్పటి వరకు ఎవరి పెన్షన్ కూడా తొలగించలేదని తెలిపారు. సంక్షేమ హాస్టళ్ళలో కేజీబీవిలలో మరింత ఎక్కువ మందికి ప్రవేశం కల్పించేలా ప్రతిపాదన పంపి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. కంది పంటకు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర కల్పించాలని కోరగా, అధికారులు వివరిస్తూ ఈ క్రాప్ కింద నమోదుకి రైతులకు అన్ని విధాలుగా డిపార్ట్మెంట్ సహకారం అందించి కంది కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలుపుతూ, రైతు నష్టపోకుండా మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. పిహెచ్సి, సిహెచ్సీ ఆసుపత్రుల్లో కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని, డెంటల్ సేవలు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ వైస్ చైర్ పర్సన్ నాగరత్నమ్మ, పలువురు సభ్యులు కోరారు. పలువురు జడ్పీటీసీలు మాట్లాడుతూ జిల్లాలో 108 అంబులెన్సు సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం పెండింగ్ వేతనాలు, కదిరి ట్రైబల్ పాఠశాలలో సక్రమంగా నిర్వహణ లేకపోవడంపై చర్యలు, పరిగి మండలంలో చెరువులు ఎండిన నేపథ్యంలో నీటి కేటాయింపు చేయాలని, విడపనకల్లు మండలం డోనేకల్లు గ్రామం నందు నెలకొనిఉన్న త్రాగునీటి సమస్య, బ్రహ్మసముద్రం కేజీబీవి పాఠశాల నందు డ్రైనేజీ సమస్య, కక్కలపల్లి కాలనీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, లోవోల్టేజి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరగా అధికారులు వివరిస్తూ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు, జడ్పీటీసీలు, ఉమ్మడి అనంతపురము జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ రంగనాధునిగా లక్ష్మి నారాయణ స్వామి అలంకరణ

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పాలకొల్లు దివ్యనగరం లో వేంచేసియున్న శ్రీఅష్ట భుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసప్రత్యమహోత్సవములలో భాగంగా పంతొమ్మిదివ రోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని శ్రీ రంగనాధునిగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. రంగనాథ స్వామి తిరుప్పావై ప్రవచనం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ట్రస్ట్ బోర్డు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేష కుమార్, మల్లవోలు సురేష్, కాసాని శశి రేఖ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజేటి రాంబాబు, మద్దుల లక్ష్మి, మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా చండీ హోమం

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పాలకొల్లు పట్టణంలో వేంచేసి యున్న శ్రీక్షీరారామలింగేశ్వర స్వామి వారిదేవస్థానం నందు శనివారం పౌర్ణమి సందర్భంగా చండి హోమం లో భక్తులు 19 టికెట్స్ గాను 19 జంటలు భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకొన్నారు. అభిషేక్ పండిట్ వెంకన్న ,సుబ్బయ్య ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ గారు భక్తులచే పూజలు జరిపించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు , సూపరింటెండెంట్ పి . వాసు మరియుఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ గా ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



జిల్లా గౌరవ అధ్యక్షులు తుంగ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.జనగణలో కులగణన పారదర్శకంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వంకి విజ్ఞప్తి కోరారు.చట్ట సభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు 50 % శాతం అమలు చేయాలని. ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణంలో రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా గణేష్ భవాని మాట్లాడుతూ . మన రాష్ట్రంలో 139 బీసీ కులాలుగా ఉంటూ కుల వృత్తులు. చేతి వృత్తులు. సంచార జీవితాలు గడుపుతున్న దారిద్రరేఖకు దిగువన ఉన్న బీసీ కులలకు. చట్ట సభలో 50 % రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని అని జన గణనలో కుల గణన పారదర్శకంగా చెయ్యాలని కూటమి ప్రభుత్వంకి ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున కోరుతున్నాము.అని గణేష్ భవాని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ గా కోడి విజయభాస్కర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు విజయభాస్కర్ మాట్లాడుతూ. బీసీ రక్షణ చట్టం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వము . ముసాయిదా బిల్లు ఈనెల 8 తేదీన క్యాబినెట్ లో చర్చ జరుగుతుందని ఈసందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు. ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ మరియు కూటమి ప్రభుత్వంకి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షులు పొన్నమండ ముత్యాలరావు మాట్లాడుతూ. జన గణనలో కుల గణన పారదర్శకంగా చెయ్యాలని . స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు పెంచి. చట్ట భద్రత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగ జిల్లా అధ్యక్షులు శిడగం రవి. శేఖర్. పెద్దగోపురం చైర్మన్ మీసాల రామచంద్రరావు ( రాము ) పట్టణ మహిళ అధ్యక్షురాలు నాగులకొండ మంగదేవి...నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి పాలవలస నాగ విజయలక్ష్మి.. ఇస్సాకు నాగలక్ష్మి . వింజరపు శంకరం. డివిజన్ అధ్యక్షులు బురాబత్తుల రాంబాబు.తమ్మిరి వెంకటేశ్వరావు.మరియు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నరు.

## ప్రజాభూమి నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన అధికారులు, పలువురు ప్రముఖులు

ప్రజాభూమి, వేంపల్లె



ప్రజాభూమి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను వివిధ శాఖల అధికారులు, నాయకులు, పలువురు ప్రముఖులు ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కరిస్తు ప్రజాదారణ పొందుతున్న ప్రజాభూమి



పత్రిక యజమాన్యానికి అభినందనలు తెలిపారు. ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీఐ.నరసింహులు, ఎస్సై లు రంగారావు, తిరుపాల్ నాయక్, టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పట్టణ అధ్యక్షుడు వేమకుమార్, జనసేన పార్టీ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, శ్రీ చైతన్య స్కూల్ కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి, ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ బిఎస్. రమణా రెడ్డి, టిడిపి యువ నాయకులు శివకృష్ణా రెడ్డి, శ్రీనివాస హైస్కూల్ కరస్పాండ్ కేశవులు, శ్రీలక్ష్మి









వృక్షలాచలేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు హరి ప్రవీణ్, దేవస్థానం చైర్మన్ పీవీ.రమణ తదితరులు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.





## మానసిక ఒత్తిడి తగ్గించి శారీరక ఆరోగ్యం పెంపొందించడంలో క్రీడలు కీలకం



**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**
**ఘనంగా ప్రారంభమైన ప్రభుత్వ ఉద్యోగుల గోదావరి క్రీడా ఉత్సవాలు**
**డిఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడాజ్యోతి వెలిగించి 2 రోజుల పోటీల ప్రారంభం**
**9 క్రీడాంశాల్లో 235 బృందాలు, 56 మంది అథ్లెటిక్స్**

భీమవరం ప్రజా భూమి ప్రతినిధి

మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న గోదావరి క్రీడా ఉత్సవాలను శనివారం డిఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడాజ్యోతి వెలిగించి ఘనంగా ప్రారంభించారు. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మండల, డివిజన్ స్థాయిల్లో విజేతలుగా నిలిచిన బృందాలు పాల్గొంటున్నాయి. క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, టెన్నిస్ కాయిట్, త్రో బాల్, క్యారమ్స్, షాట్ పుట్ తదితర 9 క్రీడాంశాల్లో మొత్తం 235 బృందాలు, 56 మంది అథ్లెటిక్స్ పోటీపడుతున్నారు.ప్రారంభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్రీడాజ్యోతిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డికి అందించగా, ఆయన దాన్ని వివిధ జిల్లా అధికారులకు అందిస్తూ తిరిగి కలెక్టర్‌కు అందించారు. ఇది ఐక్యత, క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించేలా సాగింది. అనంతరం క్రీడాకారులందరితో డిఎస్డివో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక యుగంలో ప్రభుత్వ ఉద్యోగులు నిరంతర పనిభారంతో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో క్రీడలు శారీరక, మానసిక ఉత్సాహాన్ని పెంచుతాయని అన్నారు. శాఖల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడేలా, ఉద్యోగులకు ఆటవిడుపు కల్పించాలనే లక్ష్యంతో జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో గోదావరి క్రీడా ఉత్సవాలను రూపకల్పన చేశామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి క్రీడా ఉత్సవాలను తొలుత మండల, డివిజన్ స్థాయిల్లో నిర్వహించి, ప్రతిభ చూపిన బృందాలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామని చెప్పారు. ప్రతి ఉద్యోగి ఫిట్‌నెస్‌పై దృష్టి సారించి క్రీడలను జీవన విధానంగా మలుచుకోవాలని సూచించారు. క్రీడలకు అధికారికంగా శ్రీకారం చుట్టేందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్రికెట్‌లో పాల్గొనగా, కలెక్టర్ బ్యాటింగ్ చేయగా చదలవాడ భరత్ బౌలింగ్ చేశారు. అనంతరం వాలీబాల్, టెన్నిస్ కాయిట్ పోటీలను కూడా స్వయంగా ఆడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, ఆర్డీఓలు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ బానో, దాసిరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా వాడకం తగ్గించండి సమతుల ఎరువులు వినియోగించండి

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండల వ్యవసాయాధికారి జె. భవాని ఆధ్వర్యంలో యూరియా అధిక వాడకంతో కలిగే దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. “యూరియా వాడకాన్ని తగ్గించండి –సమతుల ఎరువులు వినియోగించండి” అన్న నినాదాలతో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. యూరియా అధిక వాడకం దీర్ఘకాలంలో నేల సారాన్ని దెబ్బతీస్తుందని అధికారులు తెలిపారు. రసాయన ఎరువుల కంటే సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లగాని గంగాధరరావు, పామర్తి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి



భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సమాజ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని ఈదులగూడెం మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆగిరిపల్లి మండల అధ్యక్షుడు అంకం వెంకటేశ్వరరావు, మహిళా ఉపాధ్యాయినులు షేక్ హసీనా బేగం, కొవ్వలి కోటమ్మలను సన్మానించారు. సమావేశానికి ఇన్‌ఛార్జి హెడ్‌మాస్టర్ హసీనా బేగం అధ్యక్షత వహించారు. మహిళా విద్య అభివృద్ధికి సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని, బాలికల చదువుపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజాభూమి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తుంగభద్ర హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

**– టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల టిడిపి కార్యాలయంలో 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన ‘ప్రజాభూమి’ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి లు



క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలంతో పాటు మారుతున్న సాంకేతికత యుగంలోనూ, ప్రతి ఇంట్లోనూ క్యాలెండర్ ఒక భాగమై ఉంటుందని, అక్షరం ప్రజా గొంతుకగా మారాలని, ప్రజల కష్టసుఖాలను ప్రతిబింబించేలా వార్తా పత్రికల కృషి ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా పక్షాన నిలుస్తూ, వాస్తవాలను సమాజానికి చేరవేస్తున్న ‘ప్రజాభూమి’ యాజమాన్యానికి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రజాభూమి రిపోర్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజా భూమి కుకునూరు



కుక్కునూరు మండలంలో ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏఐటియుసి వ్యవసాయ కార్మిక కుకునూరు సంఘం ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలవాకప్పి సన్మానించారు అనంతరం ఏఐటియుసి కుక్కునూరు మండల కన్వీనర్ కొన్నే లక్ష్మయ్య వ్యవసాయ కార్మిక సంఘం కుక్కునూరు కార్యదర్శి కూరాకుల బాబురావు మాట్లాడారు ఎటువంటి కుల వివక్ష లేకుండా స్త్రీ మూర్తికి అక్షరాలు దిద్ది తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా ఘనత దక్కించుకున్న వీరవనిత సావిత్రిబాయి పూలే అని ఉద్ఘాటించారు స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు సావిత్రిబాయి పూలే సేవలకు గుర్తింపుగా ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరమ్మ చంద్రకళ జగదాంబ కనకదుర్గ మంగతాయారు నాగమణి రామలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులు నేరపూరిత వాతావరణానికి దూరంగా ఉండాలి.

**ఎస్సై దుర్గా మహేశ్వరరావు.**
**కళాశాల విద్యార్థులకు శాంతి, భద్రతలపై అవగాహన సదస్సు.**

ప్రజాభూమి బుట్టాయగూడెం.



విద్యార్థులు నేరపూరిత వాతావరణానికి దూరంగా ఉండాలని బుట్టాయగూడెం ఎస్సై డి.దుర్గా మహేశ్వరరావు అన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో శనివారం జీలుగుమిల్లి సి ఐ బి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం ఎస్సై డి. దుర్గా మహేశ్వరరావు, సిబ్బంది, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి లతో కలసి స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, బాల్య వివాహం, సైబర్ క్రైమ్, తదితర నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దుర్గా మహేశ్వర రావు మాట్లాడుతూ సోషల్ మీడియా మాధ్యమాలలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదని అన్నారు. సైబర్ నేరగాళ్లు ఫోన్లో ద్వారా లాటరీ వచ్చిందని మరియు లింకులను పంపిస్తూ ఆశలు చూపించేటటు వంటి వాటికి ఆకర్షితులు కాకూడదని తెలిపారు. పరిసరాలలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు గురించి తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ అప్రమత్తతో ఉండి ఎటువంటి సైబర్ నేరాలకు గురికాకూడదని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే అటువంటివారు వెంటనే 1930 కు ఫోన్ చేసి తెలియజేసిన మీకు సహాయ సహకారాలను అందజేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.కుసుమ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు

## ఆరుద్ర నక్షత్రంలో విశేష పూజలు

ప్రజా భూమి ప్రతినిధి,ఆగిరిపల్లి



పుష్య మాస పౌర్ణమి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆగిరిపల్లి గ్రామ%శీ% స్థానిక శోభనగిరి గట్టుపై గల స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామివారి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలరసాభిషేకం, స్నపన, అలంకరణ, సహస్రనామార్చనతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి చేత నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాదం వినియోగం జరిగిందని ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారని ఆలయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. సాయి తెలిపారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**సిఐటియు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్ల సమస్యలపై చర్చ**

ప్రజా భూమి కుకునూరు



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై రాజారెడ్డి తెలిపారు శనివారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో కుక్కునూరు పోలీస్ స్టేషన్ లో ఆటో డ్రైవర్ల సమస్యలను కుక్కునూరు ఎస్సై రాజారెడ్డికి ఆటో యూనియన్ నాయకులు వివరించారు ఈ సందర్భంగా ఎస్సై రాజారెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ వాహన బీమా పర్మిట్ వంటి పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా వేగ నియంత్రణ పాటించాలి మద్యం సేవించి వాహనం నడపకూడదని హెల్మెట్ మరియు ట్రాఫిక్ సిగ్నల్స్ ను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని చట్టాలను గౌరవిస్తూ వృత్తి నిర్వహించాలని సూచించారు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం పనిచేస్తుందని డ్రైవర్లు పోలీస్ శాఖతో సహకరించాలని కోరారు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్నో ఏళ్లగా ఆటో డ్రైవర్లకు పికపింగ్ డ్రాపింగ్ స్థలం లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రవాణా కార్మికుల మధ్య సమన్వయం ఎల్లప్పుడూ ఉండాలని రోజూ వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సాయికిరణ్ కోరారు ఈ సమావేశంలో ఆటో యూనియన్ అధ్యక్షులు పి వెంకటేశ్వర్లు కార్యదర్శి జి రమేష్ ఉపాధ్యక్షులు దారా కృష్ణ ఆటో డ్రైవర్లు సెనగ రాము దుర్గయ్య మంగరాజు వినోద్ ఆదినారాయణ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి సన్నిధిలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు



దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తన పుట్టినరోజును పురస్కరించుకొని పెదపాడు మండలంలోని అప్పన వీడులో గల అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఉదయం దేవాలయం వద్ద పాలక మండల చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దేవస్థాన సిబ్బంది ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం అర్చకులు పూజాదికాలు నిర్వహించి వేద ఆశీర్వచనాన్ని అందించారు. ఎమ్మెల్యే పుట్టినరోజు కార్యక్రమాన్ని పురస్కరించుకుని వేలాదిమంది అభిమానులతో ఆంజనేయ స్వామి దేవస్థానం పరిసరాలు జనసంద్రంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.